WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, మార్చి 6, 2024 | సంపుటి - 20 | సంచిక 175 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ఉద్యోగాల భర్తీపై రేవంత్ అబద్ధాలు

### బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్



02

సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కొత్త ఉద్యోగాలను భర్తీ చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రావణ్ అన్నారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని అన్నారు. అబద్ధాల పునాదుల మీద రేవంత్ పాలన చేస్తున్నారని ఆరోపించారు.

## హైకోర్టులో శ్రీనివాసగౌడ్‌కు చుక్కెదురు

### సెక్యూరిటీ పెంచాలన్న వినతి తిరస్కరణ



మాజీ మంత్రి అభ్యర్థనను ధర్మాసనం నిరాకరించింది. ప్రతి ఒక్కరికి ఈ విధంగా కేటాయించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. శ్రీనివాస్ గౌడ్‌కు గన్‌మెన్‌లు అవసరమో లేదో తెలపాలని డీజీపీకి హైకోర్టు ఆదేశించింది.

02

## నిరుద్యోగులను నిండా ముంచిన బిఆర్ఎస్

### నిరుద్యోగులకు అన్యాయంపై చర్చకు సిద్ధమా

02

### ఎమ్మెల్సీ కవితకు బల్మూరి వెంకట్ సవాల్

గత కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేస్తామని అని చెప్పి నిరుద్యోగుల పొట్టకొట్టిందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఉసురు పోసుకుంది నిజం కాదా అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఎవరు అన్యాయం చేశారో చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు.

# అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే

### రాష్ట్రాలను లూటీ చేస్తున్న కుటుంబ పార్టీలు

## కాళేశ్వరమే ఇందుకు నిదర్శనం



- దేశ ప్రజలే నా కుటుంబం
- కుటుంబ పాలనకు నేను వ్యతిరేకం
- భారత్‌ను మూడో ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతా
- విపక్షాలను ఏకిపారేసిన మోడీ
- సంగారెడ్డి వేదికగా పలు అభివృద్ధి పనులకు ప్రధాని శ్రీకారం

జమ్ము కశ్మీర్ నుంచి మొదలు తమిళనాడు వరకు కుటుంబ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి.. రాష్ట్రం మాత్రం అధోగతి పాలైంది. కుటుంబ పాలనను మేము వ్యతిరేకిస్తున్నాం. అందుకే మాపై వారు విమర్శలు చేస్తున్నారు. నేను కుటుంబ పాలనపై ప్రశ్నిస్తుంటే.. వారు మాత్రం నాకు కుటుంబం లేదని నాపై విమర్శలు చేస్తున్నారు. కుటుంబ పాలన చేసే వారికి దొంగతనం చేసేందుకు లైసెన్స్ ఇచ్చారా? కబ్జా, అవినీతి చేసేందుకు లైసెన్స్ ఇచ్చారా? ఒక్కో కుటుంబంలో 50 మంది వరకు దోచుకుతింటున్నారు..

సంగారెడ్డి, మార్చి 5 (నినాదం న్యూస్):

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అందులో భాగస్వామి అవుతోందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. అవినీతిలో బిఆర్ఎస్ కాంగ్రెస్ ఒక్కటేనని వరుసగా రెండోరోజూ తెలంగాణ వేదికగా ప్రధాని మోడీ విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం అవినీతిపై విచారణ చేయాల్సి ఉండగా.. తొక్కిపెట్టేందుకు చూస్తోందని కాంగ్రెస్‌పై సంగానరెడ్డి వేదికగా విమర్శలు గుప్పించారు. కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై విచారణలో కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా ఏమీ జరగదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. సోమవారం ఆదిలాబాద్‌లో చేసిన విమర్శలనే సంగారెడ్డిలోనూ చేశారు. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలను నమ్ముకోవద్దని, వాటికి వేర్వేరు

తరువాయి 2లో..

## 10లక్షల కుటుంబాలకు మంచినీటికి కటకట

### తెలంగాణలో గ్రామీణ నీటి సరఫరాకి సహకరించండి

రాష్ట్రంలో నూటికి నూరు శాతం ఇంటింటికీ నల్లా నీటిని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు. దాదాపు పది లక్షల కుటుంబాలకు ఇప్పటికీ నల్లా నీళ్లు అందటం లేదు. సమీపంలోని నీటి వనరుల ద్వారా గ్రామాలకు రక్షిత మంచి నీటిని సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల జీవన్ మిషన్ నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

02

- జల్‌జీవన్ మిషన్ ద్వారా నిధులు కేటాయించాలి
- ప్రధాని మోడీకి వినతిపత్రం అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి 5(నినాదం న్యూస్):

రెండు రోజుల తెలంగాణ పర్యటనకు విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అంశాలకు సంబంధించి విజ్ఞప్తులు అందచేశారు. వాటిని సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కోరారు. తుమ్మిడి హెట్టి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. భూసేకరణ, నీటి వాటాల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ప్రధాని జోక్యం చేసుకోవాలి. హైదరాబాద్`శ్రీశైలం జాతీయ రహదారిపై అమ్రాబాద్ ఫారెస్ట్ ఏరియా మీదుగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సహకరించాలి. 2022`23లోనే కేంద్ర ప్రభుత్వం డీపీఆర్ తయారీకి రూ,3 కోట్లు మంజూరు చేసింది.



ఎన్టీపీసీలో 4000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉంటే గత ప్రభుత్వం 1600 మెగావాట్లు మాత్రమే సాధించింది. మిగిలిన 2400 మెగావాట్ల ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలి. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని అనుమతులు ఇస్తామని తెలిపారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ అభివృద్ధికి, మూసీ ప్రక్షాళన రివర్ ఫ్రంట్ అభివృద్ధికి సహకరించండి.

## ఎన్నికల తరవాత విశాఖే రాజధాని

### ఇక్కడే సిఎంగా ప్రమాణం చేస్తా

- అభివృద్ధికి కట్టుబడి ఉన్నా
- ఇక్కడికి రాకుండా అడ్డంకుల సృష్టి
- విశాఖ విజన్ సదస్సులో సిఎం జగన్ సంచలన వ్యాఖ్యలు



02

విజన్ విశాఖ సదస్సులో సీఎం జగన్ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత వైజాగ్ నుంచే పాలన చేపడతామన్నారు. మళ్లీ గెలిచిన తర్వాత వైజాగ్‌లోనే ప్రమాణ స్వీకారం చేస్తానని అదే తన కమిట్‌మెంట్ అంటూ కామెంట్ చేశారు. విశాఖలో విజన్ విశాఖ సదస్సు ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు.

## నగర నిధుల విధ్వంసంపై తుమ్మల ఆగ్రహం

**ఖమ్మం కార్పోరేషన్‌లో గత పనులపై మంత్రి ఆరా**

### పాతవి తేలేవరకు కొత్తపనులుండవని హుకూం

- రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారులు
- రూ.100 కోట్ల పనుల నాణ్యతపై రికార్డులపై పరిశీలన
- క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది లేక ఇష్టారాజ్యం
- ఉక్కిరిబిక్కిరవుతున్న సిబ్బంది



ప్రజాప్రతినిధులు,నేతల మాటలువిని నిబంధనలకు విరుద్ధంగా చేసిన అక్రమాలు ఖమ్మం జిల్లా అధికారయంత్రాంగాన్ని వెంటాడుతున్నాయి. ప్రస్తుత వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల రూపం అవినీతి అధికారులకు నిద్రలేకుండా చేస్తోంది.

02

ఖమ్మం, మార్చి 5 (నినాదం న్యూస్):

ఖమ్మం మున్సిపాలిటీలో తలపెట్టిన పనులపై పూర్తిస్థాయిలో రికార్డులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలపై విచారణ చేపట్టాలని విజిలెన్స్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఆదేశించారు.గత ప్రభుత్వం హయాంలో ఖమ్మంకార్పొరేషన్ కు ఎల్ఆర్ఎస్, సుడా, సీఎం రిలీఫ్ ఫండ్స్, వివిధ గ్రాంట్ల ద్వారా నిధులు మంజూరయ్యాయి.ఆ నిధుల ద్వారా చేపట్టిన పనుల రికార్డులను ప్రస్తుత ప్రభుత్వ ఆదేశంతో అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

బెంగుళూరు పేలుడు కేసు

## దేశవ్యాప్తంగా ఎన్ఐఎ సోదాలు

**చెన్నై:** బెంగళూరు కేఫ్ పేలుళ్ల కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) మంగళవారం తమిళనాడు, కర్ణాటక సహా దేశంలోని అనేక ఇతర ప్రాంతాల్లో ఉదయం నుంచి సోదాలు చేపట్టింది.

02

అగ్నిప్రమాదంలో

## రైల్వేబోగీ దగ్ధం

**ఖాజీపేట:** కాజీపేట రైల్వే స్టేషన్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్టేషన్‌లోని ప్లాట్ ఫాంలకు దూరంగా ఉన్న పార్కింగ్ ట్రాక్‌లపై ఈ అగ్ని ప్రమాదం జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్‌కు తలనొప్పిగా

## సర్దుబాటు

02

**ఒక్కసీటు కోసం పట్టుదలతో సిపిఐ**

సిపిఐకి ఇప్పుడు సీటు కేటాయించడం కాంగ్రెస్‌కు తలనొపపిగా మారింది. కాంగ్రెస్‌తో పొత్తులో ఉన్న సీపీఐ.. ఖమ్మంఎంపీ సీట్‌పై ఆశలు పెట్టుకుంది. ఎంపీ సీటు ఇవ్వాలని కాంగ్రెస్‌ని సీపీఐ కోరుతుంది.

## గులాబీతోటలో చేరిన ఏనుగు

తెలంగాణ రాజకీయాలు కీలక మలుపులు తిరుగుతున్నాయి. భారత రాష్ట్ర సమితి.. బహుజన సమాజ్ పార్టీతో పొత్తులు పెట్టుకోవాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ .. కేసీఆర్ తో సమావేశం అయ్యారు. కలిసి పని చేయడంపై చర్చించారు. పొత్తులు పెట్టుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూలు నుంచి ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీల మధ్య పొత్తు కుదిరింది.

### కలిసి పోటీ చేయాలని బిఆర్ఎస్, బిఎస్పీ నిర్ణయం

- కెసిఆర్‌తో బిఎస్పీ అధినేత ప్రవీణ్ కుమార్ చర్చలు
- కలిసి ఎన్నికల్లో పోటీకి దిగుతామన్న కెసిఆర్
- మాయావతితో మాట్లాడుతానని వెల్లడి



## హైకోర్టులో శ్రీనివాసగౌడ్‌కు చుక్కెదురు

**హైదరాబాద్:** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. తనకు 4 ప్లస్ 4 గన్ మెన్‌లను కేటాయించాలంటూ శ్రీనివాస్ గౌడ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తనకు ప్రాణ హాని ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. శ్రీనివాస్ గౌడ్ వేసిన పిటిషన్ మంగళవారం విచారణకు రాగా... మాజీ మంత్రి అభ్యర్థనను ధర్మాసనం నిరాకరించింది. ప్రతి ఒక్కరికి ఈ విధంగా కేటాయించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. శ్రీనివాస్ గౌడ్‌కు గన్‌మెన్‌లు అవసరమో లేదో తెలపాలని డీజీపీకి హైకోర్టు ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని డీజీపీని హైకోర్టు ఆదేశిస్తూ... తదుపరి విచారణను మార్చ్ 19కి వాయిదా వేసింది.

## ఉద్యోగాల భర్తీపై రేవంత్ అబద్ధాలు

హైదరాబాద్:
సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కొత్త ఉద్యోగాలను భర్తీ చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రావణ్ అన్నారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ సమర్థుడైతే కొత్తగా ఉద్యోగాలు సృష్టించాలని సూచించారు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని అనడం రేవంత్ నయవంచనకు పరాకాష్టగా మారిందని అన్నారు. ఉద్యోగాల ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రేవంత్ ఆధిపత్య ధోరణితో మాట్లాడుతూ బీసీలను అవమాన పరుస్తున్నారని మండిపడ్డారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓ వైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అధికారంలో నుంచి దించేయాలని చూస్తుంటే రేవంత్ ఆయనే ప్రధానిగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీల మధ్య తెలంగాణలో చీకటి ఒప్పందం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. గుజరాత్ మోడల్ అబద్ధాల మోడల్ అని కాంగ్రెస్ అధిష్ఠానం అంటే ..రేవంత్ దాన్ని గొప్ప మోడల్ అంటున్నారని విమర్శించారు. మూడోసారి మోదీని ప్రధాని చేయాలని రేవంత్ తపిస్తున్నారని దాసోజ్ శ్రావణ్ అన్నారు.

## నిరుద్యోగులను నిండా ముంచిన బీఆర్ఎస్

హైదరాబాద్ : గత కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేస్తామని అని చెప్పి నిరుద్యోగుల పొట్టకొట్టిందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఉసురు పోసుకుంది నిజం కాదా అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఎవరు అన్యాయం చేశారో చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. ధర్నా చౌక్ లేదా ఓయూలో ఎమ్మెల్సీ కవిత చర్చకు రావాలని సవాల్ విసిరారు. మంగళవారం నాడు అసెంబ్లీ మీడియా హాల్లో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగాలు భర్తీ ప్రక్రియను చేపట్టారని చెప్పారు. గత ప్రభుత్వంలో మహిళలకు జరిగిన అన్యాయాలను ఎమ్మెల్సీ కవిత ఎందుకు ఖండిరచలేదని ప్రశ్నించారు. మహిళలను, నిరుద్యోగులను కవిత తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. జీవో3 పై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో నిరుద్యోగులకు న్యాయం చేస్తున్నారని అన్నారు. మెగా డీఎస్సీ, గ్రూప్1 ఉద్యోగాల నోటిఫికేషన్ వేశామని తెలిపారు. ప్రతీ ఏడాది జాబ్ కాల్యెండర్ ప్రకారం ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే మహిళలకు పెద్దపీట వేస్తుందని చెప్పారు. మహిళల కోసం ఏ ఒక్క రోజు కూడా కవిత మాట్లాడలేదన్నారు. 9 ఏళ్ల నుంచి నిరుద్యోగుల కోసం తాను పోరాడానని.. వాళ్ల సమస్యలు తనకు తెలుసునని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ధర్నా చౌక్‌ను బీఆర్ఎస్ ఎత్తివేసిందని.. తాము పునరుద్ధరించామని అన్నారు. నిరుద్యోగులను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఊరుకునేది లేదని బల్మూరి వెంకట్ హెచ్చరించారు.

## అగ్నిప్రమాదంలో రైల్వేబోగీ దగ్ధం

ఖాజీపేట : కాజీపేట రైల్వే స్టేషన్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్టేషన్‌లోని ప్లాట్ ఫాంలకు దూరంగా ఉన్న పార్కింగ్ ట్రాక్‌లపై ఈ అగ్ని ప్రమాదం జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు. గూడ్స్ రైలులోని బొగ్గుకు నిప్పంటుకోవడంతో మంటలు ఎగిసిపడ్డట్లు తెలిపారు. క్షణాల వ్యవధిలోనే మంటలు చెలరేగి పక్కనే నిలిపి ఉంచిన ప్యాసింజర్ రైలుకు అంటుకున్నాయని.. దీంతో పలు బోగీలు మంటల్లో కాలిపోయాయని తెలిపారు. ఈ ప్రమాదంతో భయాందోళనకు గురైన ప్రయాణికులు స్టేషన్ నుంచి బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే

**మొదటిపేజీ తరువాయి**

ముఖాలు ఉండవచ్చునని, కానీ, ఉమ్మడి లక్షణం మాత్రం దోచుకోవడం.. అబద్ధాలు చెప్పడమని దుయ్యబట్టారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకటేనని ఆరోపించారు. ఇకపోతే ప్రజలతంతా తన కుటుంబం అన్నారు. మోడీ కుటుంబంలో మీరంతా భాగస్వాములని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిరంతరంగా కృషి చేస్తున్నదని ప్రధాని మోదీ అన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లో రూ.56 వేల కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించామని, నేడు సంగారెడ్డి నుంచి మరో రూ.7 వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించామని చెప్పారు. రాష్ట్రాల అభివృద్దే దేశ అభివృద్ధి అని నమ్ముతామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటేల్‌గూడలో రూ.9021 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ..
హైదరాబాద్‌లోని బేగంపేటలో సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇది దేశంలోనే మొదటదని వెల్లడిరచారు. ఈ కేంద్రం ద్వారా హైదరాబాద్, తెలంగాణకు గుర్తింపు వస్తుందని చెప్పారు. ఏవియేషన్ కేంద్రం.. స్టార్టప్‌లు, నైపుణ్య శిక్షణకు వేదికగా నిలుస్తుందన్నారు. గత పదేండ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య రెట్టింపయిందని చెప్పారు. పలు కొత్త రైలు మార్గాలు, విద్యుదీకరణ పనులు చేపట్టామని తెలిపారు. ఘట్‌కేసర్`లింగపల్లి ఎంఎంటీఎస్ రైలు సర్వీసు ఇప్పటికే ప్రారంభమైందని గుర్తుచేశారు. పెట్రోలియం ఉత్పత్తుల రవాణాకు పారాదీప్ నుంచి హైదరాబాద్‌కు పైప్‌లైన్ పనులు చేపట్టామన్నారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు వికసిత్ భారత్ నిర్మాణానికి కట్టుబడి ఉన్నారని ప్రధాని అన్నారు.

వికసిత్ భారత్ కోసం మౌలిక సౌకర్యాల కల్పన ఆవశ్యకమని చెప్పారు. మౌలిక సౌకర్యాల కోసం బడ్జెట్‌లో రూ.11 లక్షల కోట్లు కేటాయించామని వెల్లడిరచారు. సంగారెడ్డి నుంచి మదీనగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు. దీనిద్వారా తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక మధ్య అనుసంధానత ఏర్పడుతుందన్నారు. దక్షిణ భారత్‌కు గేట్‌వేలా తెలంగాణ నిలుస్తుందని చెప్పారు. పటాన్ చెరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కుటుంబ పార్టీల పాలనపై ప్రధాని మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మోదీ మాట్లాడుతూ.. వారసత్వ రాజకీయాలను నేను వ్యతిరేకిస్తున్నాను. కుటుంబపార్టీల కారణంగా ప్రతిభ ఉన్నవారికి అన్యాయం జరుగుతోంది. యువతకు ఉపాధి అవకాశాలు దొరకడం లేదు. అవినీతిని బయట పెడుతున్నాననే అక్కసుతో కాంగ్రెస్ నాపై విమర్శలు చేస్తోంది. కుటుంబ పాలన సాగించే వారిలో అభద్రత భావం పెరిగిపోయింది. వారసత్వ నేతలకు భయం పట్టుకుంది. కుటుంబ పార్టీల నేతలు సొంత ఖజానాను నింపుకుంటున్నారు. కుటుంబ పాలకుల అవినీతి దళాన్ని వెలికితీస్తున్నాం. ప్రజల నమ్మకాన్ని నేనెప్పుడూ వమ్ము కానివ్వను. ఇక్కడ దోచుకున్న నల్లధనం దాచుకోవడానికి

### రాష్ట్రాలను లూటీ చేస్తున్న కుటుంబ పార్టీలు

తెలంగాణ ప్రజలు చూపిస్తున్న ప్రేమ, ఆదరణను వృథా కానివ్వనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మనమంతా కలిసి దేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలన్నారు. ప్రపంచంలో తెలుగు వారి ఖ్యాతి వ్యాప్తిచెందిందని.. ఇది దేశానికి గర్వకారణమని చెప్పుకొచ్చారు. మంగళవారం సంగారెడ్డిలో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం పటేల్‌గూడలో ఏర్పాటు చేసిన సభలో.. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు అంటూ మోదీ తెలుగులో ప్రసంగం మొదలుపెట్టారు. తెలంగాణను రెండిరతలు అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఇది మోదీ గ్యారెంటీ.. మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ అని స్పష్టం చేశారు. కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేస్తామని చెప్పామని. చేశామా? లేదా? అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట చేస్తామని చెప్పాం.. చేశామా.. లేదా.. మోదీ ఇచ్చిన గ్యారెంటీ.. నెరవేరిందా? లేదా? అని అన్నారు.ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న దేశంగా భారత్ ఎదుగుతోందని అన్నారు. ఇప్పుడు మీకు మరో గ్యారెంటీ ఇస్తున్నా. కొన్నేండ్లలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్‌ను తీర్చిదిద్దుతా.. మీకు మాటిస్తున్నా. ఇది మోదీ గ్యారెంటీ.. మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ. మోదీని తిట్టడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. అలా ఎందుకు చేస్తున్నారంటే.. వారికి సంబంధించిన వేల కోట్ల అవినీతిని ప్రశ్నించినందుకు తిడుతున్నారు. నేను వ్యక్తిగతంగా ఎవరిపైనా విమర్శలు చేయలేదు.. కుటుంబ పాలనపై ప్రశ్నించినందుకు నన్ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. మోదీపై మా యుద్ధం కొనసాగిస్తామని చెబుతున్నారు. మోదీకి కుటుంబం లేకపోతే కుటుంబ పార్టీలన్నీ యుద్ధానికి దిగుతాయా? కుటుంబ పార్టీలన్నీ తమ కుటుంబమే ఫస్ట్ అనుకుంటాయి.. కానీ మోదీకి మాత్రం నేషన్ ఫస్ట్. వారికి వారి కుటుంబమే ముఖ్యం.. కానీ నాకు దేశ ప్రజలంతా ముఖ్యం. కుటుంబ పార్టీలు నల్ల ధనాన్ని తెల్ల ధనంగా మార్చుకున్నాయి. కానీ నేను అలా కాకుండా నాకు వచ్చిన గిఫ్టులను దేశ అభివృద్ధి కోసం వేలం వేస్తున్నా.. గంగా మాత సేవ కోసం ఉపయోగిస్తున్నా. నేను మీ సేవకుడిని. నాకు కూడా కుటుంబం ఉంటే.. నాకు వచ్చిన గిఫ్టులను, వేలం ద్వారా వచ్చిన డబ్బులను నేను పట్టుకెళ్లేవాడినేమో.. కుటుంబ పార్టీలకు చెందిన కొందరు నేతలు విదేశీ బ్యాంకుల్లో ఖాతాలు ఓపెన్ చేశారు. వారు తమ కుటుంబం కోసం కోటలు కట్టించుకున్నారు. కానీ మోదీ ఇప్పటి వరకు తన కోసం ఒక్క ఇల్లును కూడా కట్టించుకోలేదు. కానీ ఇండ్లు లేని పేదల కోసం 4 లక్షల కోట్ల ఇండ్లను నిర్మించాడు. కుటుంబ పార్టీలు భూమి నుంచి ఆకాశం వరకు దేన్నీ వదలకుండా దోచుకున్నారు. కానీ మోదీ మాత్రం భూమి, ఆకాశం మాత్రమే కాకుండా పాతాళం వరకు ప్రతీ ఒక్క అవకాశాన్ని దేశాభివృద్ధి కోసమే చేస్తున్నారు. 140 కోట్ల మంది దేశ ప్రజలు మోదీ కుటుంబ సభ్యులే.. కాంగ్రెస్, ఇండియా కూటమి వాళ్లకు ఇంకా తెలియడం లేదు.. మోదీని దేశమంతా తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నారు. తెలంగాణ ప్రజలంతా నేనే మోదీ కుటుంబమని చెబుతున్నారని ప్రధాని వెల్లడిరచారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బిబి పాటిల్ తదితరులు పాల్గొన్నారు.




విదేశాల్లో ఖాతాలు తెరిచారని వ్యాఖ్యానించారు. అయోధలో రామమందిరం నిర్మిస్తామని చెప్పాం. ప్రపంచం గర్వించే రీతిలో అయోధ్యలో శ్రీరాముడి ప్రతిష్టాపన జరిగింది. దేశంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కుటుంబ పార్టీల పాలన కొనసాగుతోంది. కుటుంబ పార్టీల పాలనలో ఉన్న చోట వారి కుటుంబాలే బాగుపడ్డాయి. కుటుంబపార్టీలకు దోచుకోవడానికి ఏమైనా లైసెన్స్ ఉందా? అని ప్రశ్నించారు. పటాన్ చెరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ 'మీ ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను. మీ ప్రేమను తెలంగాణ అభివృద్ధి రూపంలో చూపిస్తా. విదేశాల్లో చాలామంది తెలుగువారు ఉన్నారు. విదేశాల్లో మనవాళ్లను చూస్తుంటే గర్వంగా ఉంది. జమ్మూకశ్మీర్ లో ఆర్టికల్ 370ని రద్దు చేశాం. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని అన్నారు. ఈ క్రమంలో తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## 10లక్షల కుటుంబాలకు మంచినీటికి కటకట

**మొదటిపేజీ తరువాయి**

రూ.7700 కోట్ల అంచనా ఖర్చయ్యే ఈ ప్రాజెక్టును మంజూరు చేయాలి. ఈ కారిడార్‌తో అటు శ్రీశైలం వెళ్లే యాత్రికులతో పాటు హైదరాబాద్ నుంచి ఏపీలోని ప్రకాశం జిల్లా వరకు 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. దక్షిణ తెలంగాణ వైపు రవాణ మార్గాలు విస్తరిస్తాయని సిఎం తన లేఖలో పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్` రామగుండం, హైదరాబాద్`నాగ్పూర్ రహదారిపై రక్షణ శాఖ భూముల మీదుగా ఎలివేటేడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. వీటితో పాటు కారిడార్ల నిర్మాణానికి కంటోన్మెంట్ ఏరియాలో 178 ఎకరాలు, 10 టీఎంసీల కేశవపురం రిజర్వాయర్ నిర్మాణానికి పొన్నాల గ్రామ సమీపంలోని 1350 ఎకరాల మిలిటరీ డెయిరీ ఫామ్ ల్యాండ్స్ రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. లీజు గడువు ముగిసిన శామీర్ పేటలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ 1038 ఎకరాల భూములను తిరిగి అప్పగించాలన్నారు. ఐఐటీ, నల్సార్, సెంట్రల్ యూనివర్సిటీ తో పాటు ఎన్నో పేరొందిన పరిశోధన, ఉన్నత విద్యా సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. అత్యున్నత విద్యా సంస్థలు అందరికీ అందుబాటులో ఉండాలని ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం నెలకొల్పాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. అందులో భాగంగా హైదరాబాద్ లో ఐఐఎం నెలకొల్పాలన్నారు. అందుకు అవసరమైనంత స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమం రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నాం. 5259 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. 2023`24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర వాటాగా రాష్ట్రానికి రావాల్సిన రూ.347.54 కోట్లను వెంటనే విడుదల చేయాలి. భారత్ మాల పరియోజన జాతీయ రహదారుల అభివృద్ధిలో భాగంగా తెలంగాణకు ప్రయోజనంగా ఉండే ఎనిమిది ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. కల్వకుర్తి`కొల్లాపూర్, గౌరెల్లి`వలిగొండ, తొర్రూర్`నెహ్రూనగర్, నెహ్రూనగర్`కొత్తగూడెం, జగిత్యాల`కరీంగర్ ఫోర్ లేన్, జడ్చర్ల`మరికల్ ఫోర్ లేన్, మరికల్`డియసాగర్ నిలిచిపోయిన టెండర్ల ప్రక్రియకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలన్నారు. తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం సహకారాన్ని కోరుతున్నాం. ఇప్పటికే ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ లో ప్రధాన పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. సెమీ కండక్టర్లు, డిస్ ప్లే మ్యానుఫ్యాక్షరింగ్ రంగంలో కొత్త శకానికి నాంది పలికేందుకు ఇండియా సెమీ కండకర్ల మిషన్లో భాగంగా కేంద్రం సాయం అందించాలని సిఎం రేవంత్ తన వినతిలో పేర్కొన్నారు.

## ఎన్నికల తరవాత విశాఖే రాజధాని

**మొదటిపేజీ తరువాయి**

ఓ ప్రైవేటు హోటల్‌లో రెండు రోజుల పాటు కార్యక్రమం జరగనుంది. మొదటి రోజు సదస్సును ప్రారంభించిన సీఎం జగన్ వైజాగ్ వనరులను పారిశ్రామికవేత్తలకు వివరించారు. దేశంలోని మిగతా నగరాలతో పోల్చుకుంటే వైజాగ్ చాలా త్వరగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు.. స్థిరత్వమైన ప్రభుత్వం ఉందని అభివృద్ధితో కూడిన సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నామని వివరించారు. అదే టైంలో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు వివరించారు. రాష్ట్రానికి విశాఖ చాలా ముఖ్యమైన బ్యాక్ బోన్‌గా ఉండబోతోందని అన్నారు. భవిష్యత్‌లో హైదరాబాద్ కంటే వైజాగ్ అభివద్ధి చెందుతుందని జగన్ అభిప్రాయపడ్డారు. విభజనలో భాగంగా హైదరాబాద్ కోల్పోయామని దాని ప్రభావం నేటికీ ఉంటోందన్నారు. ఓవైపు అభివృద్ధిని కొనసాగిస్తూనే ముఖ్యమైన వ్యవసాయ రంగాన్ని కూడా ఉరకలు పెట్టిస్తున్నామన్నారు. ప్రస్తుతం వ్యవసాయం ఏపీలో 70 శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు. చాలా రంగాల్లో దేశంలోని ఇతరరాష్ట్రాలతో పోలిస్తే ఏపీ మెరుగైన స్థానంలో ఉందన్నారు సీఎం జగన్. ఉత్పత్తి రంగంలో దేశంలోనే ఏపీ టాప్‌లో ఉందని వివరించారు. ఇలాంటి వాటన్నింటికీ పోర్టులు, ఇతర రవాణా సౌకర్యాల తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రామాయపట్నం, కాకినాడ, మూలపేట, మచిలీపట్నం, పోర్టులు రాష్ట్రాభివృద్ధికి సాయపడుతున్నాయని వివరించారు. ఈ క్రమంలోఎన్నికల తరువాత తాను విశాఖలో ఉంటానని సీఎం చెప్పారు. మళ్ళీ రెండవసారి ముఖ్యమంత్రిగా తాను విశాఖలోనే ప్రమాణస్వీకారం చేస్తానని స్పష్టం చేశారు. తాను విశాఖ వచ్చేందుకు అనేకసార్లు ప్రయత్నించిన రానివ్వలేదని తెలిపారు. కోర్ట్ కేసులు, కొన్ని మీడియా సంస్థలు విష ప్రచారం చేశాయన్నారు. భూ కబ్జాలు, అరాచకాలు అని ప్రచారం చేశారని మండిపడ్డారు. సీఎం వైజాగ్‌లో ఉంటే విశాఖ బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. తాను ఒక్కడినే విశాఖను కార్యనిర్వహక రాజధానిగా చేయాలనుకున్నానని.. ప్రతిపక్షం మొత్తం వ్యతిరేకించిందని తెలిపారు




## నగర నిధుల విధ్వంసంపై తుమ్మల ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)


**అంచనా వ్యయాన్ని పెంచిన పనులు పై అరా..**

గత ప్రభుత్వంలో కార్పోరేషన్ లో చేపట్టిన పనులకు అంచనావ్యయాన్ని పెంచి ఉద్దేశపూర్వకంగా వారి అనుకూల కాంట్రాక్టులకు అధికారులు పనులుఅప్పగించారనేఆరోపణలున్నాయి. దీనిలో భాగంగా రోడ్లు,సైడ్ కాలువలు, ఫుట్ పాతులు, నూతన మార్కెట్ షెడ్లు, గోలపాడు ఛానల్, ఆధునికరణ పనుల పేరుతో రూ 70 కోట్ల తో చేపట్టిన పనులను రూ 100 కోట్లకు పెంచిన విధానంపై విజిలెన్స్ అధికారులు విచారణ చేపడుతున్నారు. అదేవిధంగా నూతన బస్టాండు నిర్మాణానికి కేటాయించిన నిధులకు మించి పెంచిన సుమారు రూ.36 కోట్ల పనులతో పాటు పలు ఇతర పనులకు చెందిన రికార్డులను స్వీకరించి అధికారులు తనిఖీచేస్తున్నారు.

**రహదారుల నిర్మాణానికి రూ.787 కోట్లు..**

గత బిఆర్ఎస్ పార్టీ పాలనలో సుమారు700 కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి సుడా, ఎస్ డి ఎఫ్, సీఎం విధులతో పాటు కార్పొరేషన్ల నిధులు కలిసి సుమారు రూ.347 కోట్లు ఖర్చు చేసినట్లు లెక్కలు చూపించారు. అదేవిధంగా సైడ్ డ్రైనేజీల నిర్మాణాలకు సుమారు రూ.440 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేసినట్లు అనేక ఆరోపణలున్నాయి. సదరు కాంట్రాక్టర్లు చేసిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా సదరు సిబ్బంది అమ్యామ్యాలకు ఆశపడి వారి బిల్లులకు లైన్ క్లియర్ చేసినట్లు బాహాటంగానే పలువురు మాట్లాడుకుంటున్నారు. కార్పొరేషన్ పరిధిలోని కొన్నిచోట్ల పనులు చేయకుండానే కాంట్రాక్టర్లు అధికారులను నయానో భయానో లోబర్చుకొని బిల్లులు మంజూరు చేసుకున్నట్లు సైతం ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయాలపైనా విజిలెన్స్ అధికారులు పూర్తిస్థాయిలో సమగ్ర విచారణచేపడుతున్నారు.ఇప్పటికే గత ఐదు సంవత్సరాలుగా కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన పనుల వివరాల రికార్డులను వారు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో చేసిన తప్పిదాలనుంచి బయటపడేందుకూ పలువురు అధికారులు అన్వేషన్లో పడ్డారు. కాగా కార్పొరేషన్ లో జరిగిన అవినీతిపై మంత్రి తుమ్మల మాత్రం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దీంతో కొందరు సిబ్బంది భయానికి లోనై కార్యాలయానికి రాకుండా ఇతర ప్రాంతాలకు బదిలీల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

## గులాబీతోటలో చేరిన ఏనుగు



**హైదరాబాద్:**
మంగళవారం నాడు రాష్ట్ర బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి చర్చించారు. ఈ భేటీలో భాగంగా పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తుపై నిశితంగా చర్చించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ఎన్నికల నేపథ్యంలో ఇందుకు సంబంధించి సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నట్టు ఇరు పార్టీల అధ్యక్షులు ప్రకటించారు. విధి విధానాలు త్వరలో ఖరారు కానున్నాయని ఇరు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో భేటీ ముగిసిన అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. బీఎస్పీతో గౌరవప్రదమైన పొత్తు ఉంటుందని కేసీఆర్ స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బీఎస్పీ హైకమాండ్‌తో మాట్లాడి అనుమతి తీసుకున్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్, బీఎస్పీ కలిపి పని చేయాలని నిర్ణయించామన్నారు. సీట్ల సర్దుబాటు, పొత్తు విధివిధానాలతో పాటు మిగతా విషయాలన్ని రేపు, ఎల్లుండి ప్రకటిస్తాం అని కెసిఆర్ తెలిపారు. కొన్ని సీట్లలో వారు, మేం కొన్ని సీట్లలో పోటీ చేస్తాం. నాగర్‌కర్నూల్ నుంచి ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తారా..? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. పెద్దపల్లి నుంచి పోటీ చేయొద్దా..? రాష్ట్ర అధ్యక్షుడు కదా.. వరంగల్ నుంచి కూడా పోటీ చేయొచ్చు. జనరల్ సీట్లలో కూడా పోటీ చేయొచ్చు అని కేసీఆర్ తెలిపారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీతో కలిసి పని చేయాలని నిర్ణయించు కున్నామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో భేటీ తర్వాత కేసీఆర్ ప్రకటించారు. బుధవారం బీఎస్పీ చీఫ్ మాయావతితో మాట్లాడతానని తెలిపారు. పొత్తు విధి విధానాలను త్వరలోనే ఖరారు చేస్తామని బీఎస్పీకి కొన్ని సీట్లను కేటాయిస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీతో తెలంగాణకు ముప్పు ఏర్పడిరదని.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రాజ్యాంగానికి ఈ రెండు పార్టీలు తూట్లు పొడుస్తున్నాయన్నారు. వీటి నుంచి తెలంగాణ ను కాపాడుకోవడానికే పొత్తులు పెట్టుకున్నామని.. అన్ని విషయాలు త్వరలోనే తెలియ చేస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండిరటినీ దేశంలో కట్టడి చేయాల్సిన అవసరం ఉందని.. మా స్నేహం తెలంగాణను పూర్తిగా మారుస్తుందని ప్రవీణ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక్క ఎమ్మెల్యే కూడా బీఎస్పీ తరపు నుంచి నెగ్గలేదు. దీంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ భవిష్యత్ పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ పొత్తు ప్రతిపాదన తెరపైకి వచ్చింది. రెండు పార్టీలకు ఉభయతారకంగా ఉంటుందన్న అభిప్రాయంతో ముందడుగు వేసినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ పొత్తులకు వ్యతిరేకం. గతంలో కమ్యూనిస్టులతో పొత్తులు పెట్టుకుంటామని మాట ఇచ్చినా చివరికి హ్యాండిచ్చారు. ఒక్క మజ్లిస్ పార్టీతో మాత్రమే.. తెర వెనుక సహకారం ఉండేది. ఇప్పుడు మజ్లిస్ కూడా దూరమయింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి వలసలు పెరిగాయి. సిట్టింగ్ ఎంపీలు పార్టీ మారుతున్నారు. బీఎస్పీతో పొత్తులు పెట్టుకోవడం మంచిదన్న అభిప్రాయానికి కేసీఆర్ వచ్చారు. ఎన్ని స్థానాలు కేటాయిస్తారన్నది రెండు, మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## బెంగుళూరు పేలుడు కేసు

దేశవ్యాప్తంగా ఎన్ఐఎ సోదాలు

**చెన్నై:** బెంగళూరు కేఫ్ పేలుళ్ల కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) మంగళవారం తమిళనాడు, కర్ణాటక సహా దేశంలోని అనేక ఇతర ప్రాంతాల్లో ఉదయం నుంచి సోదాలు చేపట్టింది. లష్కరే తోయిబా దక్షిణ భారత కమాండర్ తడియంతవిడ నసీర్ బెంగళూరు సెంట్రల్ జైలులో కొంతమంది యువకులకు శిక్షణ ఇచ్చాడని, వారిలో చాలా మంది ప్రస్తుతం జైలు నుంచి బయటపడ్డారనే సమాచారం మేరకు ఎన్ఐఏ విచారణ జరుపుతోంది.

## సంపాదకీయం

# విమర్శలకూ ఓ హద్దుండాలి !

దొంగే దొంగా..దొంగా అన్నట్లుగా ఇప్పుడు బిఆర్ఎస్ తెలంగాణలో విమర్శలు చేయడంలో ముందు వరసలో నిలిచింది. పథకం ఏదైనా దానిపై విమర్శలు చేయడం మొదలు పెట్టింది. తెలంగాణను దోచుకున్న ఓ కుటుంబ సభ్యులు ఇప్పుడు అధికారం దక్కక పోవడంతో వచ్చిన ఉక్కపోతను భరించలేకపోతున్నారు. ఈ ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత వచ్చిందని నంగనాచి కబుర్లు చెబుతున్నారు. పదేళ్లపాటు ప్రజలపై స్వారీ చేసి, వారిని అణచివేసి, తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కి, పెద్దమనుషులుగా చెలామణి అయిన వారే ఇప్పుడు...అధికారలేమితో ఆయాసపడుతున్నారు. కాళేశ్వరంపై కేంద్రం ఓ కమిటీని అధ్యయనం కోసం ఏర్పాటు చేసింది. ప్రాజెక్ట్ సమర్థతపై అధ్యయనం చేయనుంది. ఇదంతా కూడా రాష్ట్ర అభ్యర్థన మేరకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే కాళేశ్వరంపై హైకోర్టులో జ్యుడిషియల్ విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ వేసింది. ఇవన్నీ తెలిసి కూడా బిఆర్ఎస్ యాగీ చేస్తోంది. కానీ ప్రధాని మోడీ కూడా పరిస్థితి, నిజాలు తెలిసికూడా విమర్శలు చేయడం ఆయన పదవికి హుందాగా లేదనే చెప్పాలి. 'కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఏం చేస్తోందని అంటూ ఆదిలాబాద్ వేదికగా చేసిన విమర్శలు ప్రధాని మోడీ అవగాహనా రాహిత్యాన్ని బయట పెట్టాయి. కాళేశ్వరం అవినీతిపై విచారణ చేయాల్సి ఉండగా.. తొక్కిపెట్టేందుకు చూస్తోందని చెప్పడం ద్వారా పచ్చి అబద్ధాలు వల్లించారు. బీఆర్ఎస్‌తో కుమ్మక్కు అవుతోందని,కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై మీరు తిన్నారంటే మీరు తిన్నారంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై మరొకరు ఆరోపణలు గుప్పించుకుంటున్నారని చేసిన వ్యాఖ్యలు సత్యదూరం కాక మరోటి కాదు. ఎందుకంటే కాళేశ్వరంలో జరిగిన అవినీతే కాదు...అక్రమ, నాసిరకం కట్టడం పై కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే చర్యలకు పూనుకుంది.కానీ కేంద్రం ఈ విషయంలో కెసిఆర్‌ను వెనకేసుకుంటూ వచ్చింది. అవినీతి కేసుల్లో రక్షణ ఇచ్చింది. ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్‌లను అవినీతి కేసుల్లో రక్షిస్తూ మోడీ మాట్లాడడం గురివింద సామెతను గుర్తు చేస్తోంది. నిజానికి బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు. ఇది పదేపదే మోడీ ప్రస్తావించారు. మరి తీసుకున్న చర్యలు ఏమైనా ఉన్నాయంటే శూన్యం. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా ఏమీ జరగదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించడం ద్వారా తన హోదాను తక్కువ చేసుకున్నారు. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేసిన ప్రధాని తెలంగాణకు చేసిన మేలేంటో చెప్పివుంటే బాగుండేది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకటేనని ఆరోపించే ముందు నిజాలు తెలుసుకుంటే మంచిది. రాజకీయ విమర్శలు చేసేముందు తమ హోదాను గుర్తు పెట్టుకుంటే మంచిది. నిజానికి నీళ్లు నిధులు, నియామకాల నినాదంతో ఎన్నో ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం 2014లో ఏర్పాటయింది. దాదాపు దశాబ్దంపాటు ఏలిన కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను నిలువునా మోసం చేసింది. ప్రాజెక్టుల పేరుతో అప్పనంగా దోచేసుకున్నారు. ఉమ్మడి ఏపిలో అదే నినాదాన్ని ఎన్నికల ఆయుధంగా మలుచుకొని మరికొన్ని ఆకర్షణీయమైన హామీలతో నాటి తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింది. తెలంగాణ సమాజం నూతనంగా ఏర్పడ్డ రాష్ట్రం నుండి, మరీ ముఖ్యంగా ఉద్యమాల నుంచి ఉద్భవించిన కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణను అద్భుతంగా పునర్నిర్మిస్తుందని అందరూ ఆశించారు. కానీ అప్పులు చేసి ప్రజలను వంచించారని తేలింది. అభివృద్ధి కోసమే అప్పులు చేశామని నమ్మబలికారు. కేవలం ఓ కుటుంబం కోసం తెలంగాణను తెచ్చుకున్నట్లు అయ్యింది. పది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వ పాలన తర్వాత నేడు వెనక్కి చూస్తే ఎంతగా మోసపోయామో తెలుసుకుని ఆశ్చర్యపడాల్సి వస్తోంది. కాళేశ్వరం పేరుతో ఎంత దగా చేశారో కళ్లకు కడుతోంది. ఈ అవినీతిని గత పదేళ్లలో పదేపదే వల్లించిన మోడీ ఏనాడూ కెసిఆర్‌పై లేశమాత్రం చర్యకు కూడా దిగలేదు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసి అన్ని వ్యవస్థలను విధ్వంసంచేసి తెలంగాణను తిరోగమనం లోకి తీసుకెళ్ళిందని విమర్శలు చేసిన బిజెపి పెద్దలు తీసుకున్న చర్యలేమిటో చెప్పాలి. ఇవేవీ చేయకుండా ఇప్పుడే అధికారం చేపట్టి, అవినీతి బూజు దులుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్‌తో పోల్చడం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. ఉమ్మడి రాష్ట్రంలో మొదలైన పలు సాగునీటి ప్రాజెక్టులు వివిధ దశలలో ఉన్నా...వాటిని పూర్తిచేసే బాధ్యతను పక్కనపెట్టి, రీడిజైనింగ్ పేరుతో నిర్మాణ వ్యయాన్ని పెంచి, కాళేశ్వరం లాంటి తెలల్ల ఏనుగులను సృష్టించిన అపర విశ్వామిత్రుడు మన కెసిఆర్. ప్రాణహిత` చేవెళ్ల ఎత్తిపోతల ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరంతో దాదాపు లక్ష కోట్లు బూడిదలో పోశారు. అందిన కాడికి దోచుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు కావలసిన అన్ని అనుమతులను కేంద్ర ప్రభుత్వం నుంచి పొంది సుమారు రూ.38 వేల కోట్ల వ్యయంతో పూర్తి చేసేందుకు పూనుకున్నది. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ప్రాజెక్టు పేరును కాళేశ్వరం ఎత్తిపోతల పథకంగా మార్చి, పూర్తిస్థాయిలో రీడిజైనింగ్ కార్యక్రమం మొదలు పెట్టింది. కేసీఆర్ ప్రభుత్వం తానే నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సులను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, మేడిగడ్డ ప్రాంతంలో బ్యారేజ్ కట్టాలని నిర్ణయించి ముందుకు వెళ్ళడం, ఇప్పుడది ఏ రూపంలో ఉందో ప్రపంచానికి తెలిసి వచ్చింది. దీనిపై కేంద్రం ఏనాడైనా చర్య తీసుకుందా అంటే లేదు. ఎందుకంటే లోపాయకారి అవగాహన అని చెప్పక తప్పదు. మరి అలాంటి వారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ద్వారా ప్రజలకు ఏం సందేశం ఇవ్వబోతున్నారు. బిఆర్ఎస్‌తో లోపాయకారి ఒప్పందం కారణంగానే లిక్కర్ కేసులో కవితను దాచిపెట్టారని ప్రజలు గుర్తించలేదని అనుకుంటున్నారా..?కాగ్ నివేదిక ప్రకారం కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేయాలంటే మరొక 50,000 కోట్లు అవసరం ఉంటుందని స్పష్టమవుతుంది. అంతేకాకుండా ఇప్పటికే ఖర్చు చేసిన లక్ష కోట్ల పెట్టుబడికి ఎలాంటి ఫలితం రాలేదని అర్థమవుతుంది. వీటితో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం అశాస్త్రీయమైనదని ఆర్థికంగా లాభసాటి కాదని స్పష్టంగా కాగ్ నివేదికలో పేర్కొనబడిరది. కాగ్ నివేదిక అంతా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనిదే కదా..దీనిపై ప్రధాని మోడీ ఎందుకు అధ్యయనం చేయలేదో చెప్పాలి. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని తెలిసినా మిన్నకున్న కేంద్రం ఇప్పుడు కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించడం ద్వారా అభాసుపాలయ్యిందే తప్ప మరోటి లేదు. రాజకీయాల్లో హుందాతనం అలవర్చుకుంటే మంచిదని మోడీ లాంటి వారు గుర్తించాలి.

# తెలంగాణలో బయట పడుతున్న నీటికష్టాలు

### ఇంతకాలం దాచినా ఇప్పుడు దాగని అవస్థలు

### సాగునీటి కోసం అన్న దాతల ఆందోళన

సిద్దిపేట:

వేసవి కాలం మొదలు అయ్యిందో లేదో.. అప్పుడే నీటికటకటలు మొదలయ్యాయి. ఇంతకాలం సమస్యలను బయటకు రాకుండా దాచారు. మిషన్ కాకతీయతో చెరువులు ఉబికి వస్తున్నాయని బుకాయించారు. ఎండాకాలంలోనూ మత్తళ్లు దుముకుతున్నాయని ప్రచారం చేసుకున్నారు. మరి ఈ మూడు నెల్లలోనే పాతాల గంగ అదృశ్యమయ్యిందా అన్న రీతిలో నీటి సమస్యలు తన్నుకు వస్తున్నాయి. ఈ క్రమంలో అన్న దాతలకు అవస్థలు మొదలయ్యాయి. వ్యవసాయానికి అవసరమయ్యే సాగు నీటికి ఇప్పటినుండే ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా తమను మాత్రం గుర్తించడం లేదని తమ సమస్యలను తీర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పంటలు పంచడిరచలేమని అన్నదాత అందోళన చెందుతున్నరు. ఉమ్మడి మెదక్ జిల్లా అంటేనే వ్యవసాయ అధారిత జిల్లా ఎక్కడ పండిరచే పంటలు దేశం మొత్తం ఎగుమతి చేస్తారు. దేశానికే ధాన్య బండగరంలా ఉన్న జిల్లా ప్రస్తుతం నీటి వనరులు లేక వ్యవసాయ సాగుకు అంతరాయం ఏర్పడిరది. గత ప్రభుత్వం లక్ష ఎకరాలకు నీటిని అందించే ఉద్దేశ్యంతో ప్రాజెక్టు నిర్మించినా అవి చివరి దశకు చేరకపోవడంతో తిరిగి సాగునీటిని ఆటంకం ఏర్పడే పరిస్థితి నెలకొంది. కనీసం ఈ ప్రభుత్వం అయినా ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతున్నారు. గగతంలో తాము ఆందోళన చేసినా పట్టించు కోలేదని, సరికాదా అణచివేసారని ఆందోళన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లాలో సాగునీటి కోసం రైతన్నలు రోడ్డు ఎక్కారు. దుబ్బాక మండలం



మల్లాయి పల్లి రైతులు పొలాల వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ నుండి వచ్చే కెనాల్ 50 మీటర్లు పూర్తి చేసి ఉంటే వందల ఎకరాల వరి పంట సాగు అయ్యేదని పూర్తిగా పంటలు ఎండిపోయాయని నిరసన చేస్తూన్నారు. ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా పంట పొలాల వద్ద రైతుల ఆందోళన బాటపట్టారు. సిద్దిపేట నియోజక వర్గం చిన్నకోడూరు మండలం ఎల్లాయిపల్లి రైతులు వ్యవసాయానికి సాగునీరు ఇవ్వాలంటూ ధర్నా చేస్తున్నారు. రాజీవ్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌లను అసంపూర్తిగా చేపట్టడం, వాటిలో నీటిని నింపక పోవడంతో రైతులకు నష్టం చేకూరుతోంది.

# ఉజ్జయిని మహంకాళిని దర్శించుకున్న మోడీ

### ప్రధాని రాక సందర్భంగా సికింద్రాబాద్‌లో భారీ భద్రత

హైదరాబాద్ :

రెండోరోజు తెలంగాణలో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానమంత్రి రానున్న వేళ అధికారులు సికింద్రాబాద్ మొత్తం కట్టిదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలయం మొత్తం నిఘా నీడలోకి వెళ్లిపోయింది. పన్నెండు అంచెల భద్రతను ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి పూజలు చేసే సందర్భంలో ఇద్దరిని మాత్రమే ఆలయంలోకి అనుమతించారు. ఈ క్రమంలో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాని మోదీ అమ్మవారికి మోదీ ప్రత్యేక పూజలు చేశారు. రాజ్‌భవన్ నుంచి బయలుదేరి సికింద్రాబాద్ వెళ్లిన ప్రధాని మోదీ అక్కడ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధానితో పాటు ముఖ్యులకు మాత్రమే ఆలయంలోకి అనుమతించారు. ఆలయం చుట్టు పక్కల



ప్రాంతాల్లో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు ప్రధాని మోదీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం తరువాత హారతి అందజేశారు. శాలువాతో ప్రధానిని సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని ఇచ్చి, వేద ఆశీర్వదం అందజేశారు. సికింద్రాబాద్ మహంకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న తర్వాత ప్రధాని మోదీ.. సంగారెడ్డి జిల్లాకు బయలుదేరారు. ముందుగా బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సంగారెడ్డి చేరుకున్నారు. అక్కడ రూ.9 వేల 21 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వర్చువల్‌గా చేసారు. రూ.1409 కోట్ల రూపాయలతో నిర్మించిన ఎన్‌హెచ్`161 నాందేడ్ అఖోలా నేషనల్ హైవేని జాతికి అంకితం చేసారు ప్రధాని మోదీ. ఈ పర్యటన కోసం నిన్న ప్రధాని రాజ్ భవన్ లోనే బస చేశారు. ఆయన కోసం రాజ్ భవన్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పటిష్టమైన భద్రత ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

### ముగిసిన ప్రధాని మోడీ రెండ్రోజుల పర్యటన

**హైదరాబాద్ నుంచి ఒడిషా కు వెళ్లిన మోడీ**

**బేగంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం రేవంత్**

హైదరాబాద్:

తెలంగాణలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన ముగిసింది. సాయంత్రం సంగారెడ్డి నుంచి బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి గవర్నర్ తమిళసై, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లు వీడ్కోలు పలికారు. ఆపై బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ఒరిస్సాకు ప్రధాని బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సోమవారం ఆదిలాబాద్‌లో పర్యటించిన మోదీ.. రూ.6 వేల కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. అంబారీ ` ఆదిలాబాద్ `పింపాలకుట్టీ రైల్వే విద్యుద్దీకరణను జాతికి అంకితం చేశారు. మంచిర్యాల జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ రెండో థర్మల్ పవర్ యూనిట్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. అలాగే మంగళవారం ఉదయం సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాంకాళీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి సంగారెడ్డికి బయలుదేరి వెళ్లిన ప్రధాని పటాన్‌చెరులోని పటేల్ గూడ చేరుకుని పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. దాదాపు రూ.7వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మోదీ ప్రసంగించారు. అనంతరం సంగారెడ్డి నుంచి బయలుదేరి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి ఒరిస్సాకు ప్రధాని మోదీ పయనమయ్యారు.

# కాంగ్రెస్‌కు తలనొప్పిగా సర్దుబాటు

### ఒక్కసీటు కోసం పట్టుదలతో సిపిఐ

హైదరాబాద్ :

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. బిజెపి 9 సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్ కేవలం అధికారికంగా ఒక్కసీటులో అభ్యర్థి పేరును తెలిపింది. బిఆర్ఎస్ 4 సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. ఈ క్రమంలో ఏ క్షణంలో అయినా ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. కాంగ్రెస్‌లో ఆశావహులు పెరిగారు. నాగర్ కర్నూలు నుంచి మల్లురవి తాను పోటీ చేయడం ఖాయమని అంటున్నారు. ఖమ్మం సీటు కోసం పలువురు పోటీపడుతున్నారు. సిపిఐకి ఇప్పుడు సీటు కేటాయించడం కాంగ్రెస్‌కు తలనొపపిగా మారింది. కాంగ్రెస్‌తో పొత్తులో ఉన్న సీపీఐ.. ఖమ్మంఎంపీ సీట్‌పై ఆశలు పెట్టుకుంది. పొత్తులో భాగంగా ఎంపీ సీటు ఇవ్వాలని కాంగ్రెస్‌ని సీపీఐ కోరుతుంది. ఈమేరకు తెలంగాణలో 5 ఎంపీ స్థానాలు ప్రతిపాదించింది సీపీఐ. ఖమ్మం, నల్గొండ, భువనగిరి, వరంగల్, పెద్దపల్లి ఎంపీ సీట్లలో ఏదో ఒక సీటు కేటాయించాలని కాంగ్రెస్‌కి తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. ప్రతిపాధించిన 5 ఎంపీ స్థానాల్లో ఒక్కటైన ఇస్తుందని ఆశీస్తున్నట్లు కూనంనేని చెప్పారు. ఖమ్మంలో పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. రాష్ట్రంలోని మిగిలిన స్థానాలతో పోలిస్తే ఈ ఐదు ఎంపీ సీట్ల పరిధిలో బలంగా ఉన్నామని సీపీఐ చెప్తోంది. కాంగ్రెస్ సహకరించి ఒక సీటు కేటాయిస్తే.. గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తు పెట్టుకుని ఒక సీటు కేటాయించినట్టే.. ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లోనూ ఒక సీటు కేటాయించాలని కోరుతోంది. ఒక్క సీటైనా ఇచ్చేలా ఒప్పిస్తామని చెప్తున్నారు కూనంనేని. కమ్యూనిస్టులు ఉంటేనే ఇండియా కూటమికి బలం అని తమకు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ స్థానామైన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమిలో భాగంగా తమిళనాడులో సీపీఐకి డీఎంకే రెండు సీట్లు కేటాయించిందని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో బీఆర్ఎస్ మనుగడ రోజురోజుకి తగ్గిపోతుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్లేస్‌ను బీజేపీ భర్తీ చేసేందుకు చేస్తున్న ప్లాన్‌ని కాంగ్రెస్ తిప్పికొట్టాలని చెప్పారు. సీపీఐ పొత్తుతో కాంగ్రెస్‌కి మరింత బలం చేకూరుతుందని కూనంనేని సాంబశివరావు చెప్పారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఇప్పుడు ఆశావహులు పెరిగారు. 17 సీట్లలో కూడా అంతా పోటీలో ఉన్నారు. ఒక్కో సీటులో కనీసం పదిమంది రంగంలో ఉన్నారు. ఈక్రమంలో సిపిఐని సర్దుబాటు చేయడం కాంగ్రెస్ పార్టీకి అంత సులువు కాదు.



# మోడీ వెర్షన్ 3.0 వికసించేనా..!



దేశంలో ఇప్పుడు నలుమూలల రాజకీయం వాడి వేడి చర్చ నడుస్తోంది, 2024 లో విజయం కోసం రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నారు, ఇప్పుడు బీజేపీ తెగ ప్రచారం చేస్తుంది, ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం కోసం అన్ని రకాల ప్రయత్నాలు ప్రారంభించారు, మోడీ వెర్షన్ 3.0 వికసిత భారత్ గా వికసిస్తుందా లేదా అనేది మనం తెల్సుకోవాలి. బీజేపీ ఇప్పుడు కనీసం వాళ్లకు 370 పైగా సీట్లు వాళ్ళవే అని నిక్కచ్చిగా చెప్తున్నారు, ఒక పక్క ఎండిఎ మరియు ఇండియా కూటమి లు ఏర్పడ్డాయి, కూటమి లో కూడా సరైన విధానం వల్ల అధికారం కోసం ప్రయత్నాలు ప్రారంభించారా అనేది ఉన్నది, అసలు ఎవరి బలం ఎంత అనేది తెలుసుకోవాలి.

బీజేపీ గత హామీలు: బీజేపీ అధికారం లోకి రాగానే పెద్ద మొత్తం లో హామీలు ఇచ్చింది, దేశంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా చూపిస్తా అని చెప్పింది, అది చేయలేదు, రైతులకు మేలు చేస్తా అనీ చెప్పి కార్పోరేట్ నీ బలోపేతం చేసింది, నోట్ల రద్దు చేసి నల్లధనం బయటకి తీసుకువస్తారు అని చెప్పింది ప్రతి ఒక్కరి ఖాతా లో డబ్బులు జమఅవుతాయని ప్రతి ఒక్కరు తీసుకోవాలి అనీ ప్రగల్బలు పలికి నేటికీ నల్లధనం తీసుకు రాలేక పోయింది ఇదంతా కార్పొరేట్ బతికించే పనులు బీజేపీ అవలంబించడం చేసింది, కొన్ని కోట్లు బ్యాంక్ లను లూటీ చేసిన దొంగలను ఇండియా కి తీసుకు రాలేక పోయింది, దేశం బడ్జెట్ అభివృధి కోసం కాక వేల కోట్లు వెచ్చించి విగ్రహాలు పెట్టింది, నాణ్యమైన విద్య కోసం ఎలాంటి మార్పులు చేర్పులు తీసుకు రాలేదు, వికసిత భారత్ ఎలా అవుతుంది. హామీలు నెరవేర్చక పోలేదు.

నల్ల చట్టాలు: రైతూ ను రాజు చేస్తా అని చెప్పి రైతు చట్టాలు తెచ్చి రైతులను చాలా రకాలుగా ఇబ్బందుల పెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది బీజేపీ నే అని చెప్పాలి, నేటికీ మినిమం సపోర్ట్ ప్రైస్ కోసం రైతులు ఇంకా ఢిల్లీ లో పోరాటం చేస్తున్నారు, అయిన కూడా వారికి న్యాయం చేయలేని స్థితిలో ఉన్నది ప్రభుత్వం, మరీ ఏమి చెప్పి మూడో సారి అవకాశం ప్రజలు ఇస్తారు, రైతులకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నది బీజేపీ పార్టీ అని చెప్పవచ్చు, కోవిడ్ కట్టడి విఫలం: బీజేపీ పార్టీ రెండో దశ గెలిచిన తరువాత ప్రపంచాన్ని కుదిపేసిన మహమ్మారి కోవిడ్ ను కట్టడి చేయడం లో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది అని చెప్పాలి, వ్యాధి ను తేలికగా తీసుకొని దేశం లో సరిగ్గా వైద్యం సౌకర్యాలు లేక, ఆక్సిజన్ కొరత వల్ల కొని వందల ప్రాణాలు కోల్పోయారు, ముందస్తు చర్యలు తీసుకోక పోవటం దీనికి ప్రధాన కారణం గా చెప్పవచ్చు, మరీ ఈ సారి ఎన్నికల్లో ఓటు ఎలా అడుగుతారు చూడాలి. యూసీసీ అమలు: బీజేపీ పార్టీ మరల మూడో సారి ఎన్నికల్లో గెలిస్తే వాళ్ళు కచ్చితంగా యూసిసి నీ ఖచ్చితంగా అమలు చేసి తిరుతారు, గతంలో 370 రద్దు, కొత్తగా సిటిజెన్ షిప్ బిల్, ఎన్ ఆర్ సి లాంటివి అమలు చేసే దిశగా బీజేపీ అడుగు వేస్తుంది, మరీ ఇదిలా ఉండగా అయిన కూడా రాబోయే ఎన్నికల్లో కనీసం 370 సీట్లు మావే అని నొక్కి మరీ చెప్తున్న పార్టీ బీజేపీ, మరీ అంత బలంగా ఉన్నది. ఇండియా కూటమి: ప్రత్యర్థి బీజేపీ నీ ఎదుర్కోవడానికి కూటమి ఏర్పడింది, దానిని నడిపించే సరైన నాయకులు లేకపోలేదు, గత ఎన్నికల్లో కాంగ్రెస్స్ పార్టీ కూడా గట్టి పోటీ ఇస్తుంది అనే చెప్పాలి, ఇటీవల కాలంలో రాహుల్ జొడో యాత్ర, మొదలు పెట్టాడు, చూడాలి మరి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్స్ నీ నమ్మి వేస్తారో మరల బీజేపీ కి అవకాశము ఇస్తారో తెలియదు. మూడో సారి అవకాశం కోసం బీజేపీ పార్టీ చూస్తుంది అని చెప్పవచ్చు.

కిరణ్ ఫిషర్ అడ్వకేట్
సెల్: 7989381219
నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఎంపవర్మెంట్ అండ్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## నూతన ఎంఎంటిఎస్ రైలుకు స్వాగతం పలికిన కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి, మార్చి 5 (నినాదం న్యూస్):**
ఎం.ఎం.టీ.ఎస్ ఫేస్ 2 లో భాగంగా మంగళవారం ఘట్కేసర్ నుండి బయలు దేరిన మొదటి రైలుకు నేరేడ్ మెట్ రైల్వే స్టేషన్ లో స్థానిక మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ నూతన రైలుకు పూలు చల్లి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం సహకరించకున్నా, కిషన్ రెడ్డి చొరవ తోనే కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా ను చెల్లించి పనులు పూర్తి చేసిందన్నారు. రైల్వే సికింద్రాబాద్ డివిజన్ అధికారులు ప్రోటోకాల్ పాటించడంలో, స్థానికంగా ఏర్పాట్లు చెయ్యడం లో విఫలం అయ్యారని, దీన్ని రైల్వే ఉన్నంతధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాలింగం, డివిజన్ ప్రెసిడెంట్ ఓం ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ లు నందు యాదవ్, మురళి గౌడ్, సంతోష్, రవి, ప్రభు గుప్తా, కృష్ణ మూర్తి, అంజన్న, సుకేష్, శ్రీకాంత్, సుశీల, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఇండ్లలో పని చేసే మహిళలను ప్రభుత్వం కార్మికులు గా గుర్తించాలి

**- మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు**



**మల్కాజిగిరి, మార్చి 5(నినాదం న్యూస్):**
ఇండ్ల ల్లో పని చేసే మహిళలతో మంగళవారం ఆర్ కే పురం మెయిన్ రోడ్ హనుమాన్ టెంపుల్ వద్ద ఇంటి పనివారుల సంఘం ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంకు సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇ ఇండ్ల లో పనిచేసే మహిళలను ప్రభుత్వం కార్మికులుగాగుర్తించాలన్నారు. వీరందరికీ గుర్తింపు కార్డులు జారీ చేసి హెల్త్ కార్డులు మంజూరు చేసి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేసి మహిళ రక్షణ చట్టాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ డివిజన్ నాయకులు ఎర్రోళ్ల సుమిత్ర, జై. వైష్ణవి, సోమనపల్లి నాగమణి, బి. సునంద, కే.పద్మ, పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలకతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి

**నల్గొండ బ్యూరో, మార్చి 5(నినాదం న్యూస్):**
రాజకీయ పార్టీలకతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి, సంక్షేమరాజకీయ పార్టీలకతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కార్యక్రమాల అమలుకు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు.మంగళవారం నాడు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన జిల్లా ప్రజాపరిషత్ సర్వ సభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా జడ్పిటిసిలు, ఎంపిపిలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ అయినా ప్రజల సమస్యల పరిష్కారంలో కలిసి కృషి చేయాలని, గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. వేసవి వచ్చినందున త్రాగునీటికి అధిక ప్రాధాన్యతనివ్వాలని, ప్రజాప్రతినిధులు అధికారుల భాగస్వామ్యంతో నీటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. మిషన్ భగీరథ నీళ్లు సక్రమ సరఫరా కావాలని మిషన్ భగీరథ ఇంజనీర్లను ఆదేశించారు. ప్రతి నియోజక వర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పది కోట్లు మంజూరు చేసిందని, అందులో ముఖ్యంగా 2 కోట్లు త్రాగునీటికి కేటాయించడం జరిగిందని, గ్రామాలలో పైప్ లైన్లను పరిశీలించాలని, అవసరమైన చోట వెంటనే మరమ్మత్తులు పూర్తి చేయాలని, ఆలేరు, భువనగిరి, జనగాం 16 కిలో మీటర్ల పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట బోర్లను లీజుకు తీసుకోవాలని సూచించారు. వారం రోజుల్లో మండలాల వారిగా సంబంధిత శాఖలు సమావేశమై తీసుకోవాల్సిన చర్యలను రూపొందించుకొని క్షేత్రస్థాయిలో ఇబ్బందులను తొలగించాలని ఆదేశించారు. ట్యాంకులలో క్లోరినేషన్ చేపట్టాలని సూచించారు. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను సంబంధిత ప్రజాప్రతినిధులకు అందచేయాలని, వారిని భాగస్వామ్యులను చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశిస్తూ.. గుండాల మండలంలో ప్రోటోకాల్ నిబంధనలను పాటించకపోవడం పట్ల తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును ఆదేశించారు. ముఖ్యమైన రోడ్ల పనులు పూర్తి చేయాలని, వర్షాలు వస్తే పనులు చేపట్టడం కుదరని అన్నారు. 18 కోట్లతో చేపట్టే వడపర్తి, మర్యాల, చీకటిమామిడి రోడ్ల పనులు సంబంధించి వారం రోజుల్లో టెండర్లు పనులు పూర్తవుతాయని, పనులు వెంటనే చేపడతామని తెలిపారు.లిజిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలోలి వ్యవసాయం, ఉద్యానవనం, ఆర్ డబ్ల్యూ . ఎస్., రోడ్లు భవనాలు, పంచాయితీరాజ్, ఎక్సైజ్, విద్యుత్ తదితర శాఖల అధికారులు జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. గ్రామాలలో, మండలాలలో అధికారులు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ప్రజల ఇబ్బందులు, సమస్యలు తొలగించేందుకు కృషి చేయాలని చైర్మన్ తెలిపారు.లితుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ...లి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలలో 5 గ్యారెంటీల పథకాలను అమలు చేయడం జరిగిందని, అలాగే రైతుబీమా, రైతుబంధు పథకాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అందరికీ లబ్ధిచేకూరుస్తుందని, రైతులందరికీ రైతు భరోసా కల్పించడం జరుగుతుందని, మనకు పరిష్టమైన రాష్ట్ర ప్రభుత్వం ఉందని, అందరికీ మేలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం అసెంబ్లీ నియోజక వర్గ అభివృద్ధి పనులకు 3 కోట్లు మాత్రమే ఇచ్చిందని, కానీ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి అభివృద్ధి పనుల కోసం పది కోట్లు మంజూరు చేసిందని, ఇందులో 2 కోట్లు త్రాగునీటికి వెచ్చించడం జరుగుతుందని, అవసరమైతే ఇంకొక కోటి వెచ్చిస్తామని, త్రాగునీటి ఇబ్బందులను క్షేత్రస్థాయిలో గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులకు సూచించారు. రహీంఖాన్ పేట మోత్కూర్ రోడ్డును 3 నెలల్లో పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని రోడ్లు భవనాల శాఖ ఇంజనీరు శంకరయ్యకు సూచించారు.

# మహిళా భాగస్వామ్యంతోనే భారతదేశం అభివృద్ధి చెందుతుంది






**-ఎమ్మెల్యే కేపీ. వివేకానంద**

**-కొంపల్లిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**కుత్బుల్లాపూర్, మార్చి 5 (నినాదం న్యూస్):**
మహిళా భాగస్వామ్యంతోనే భారతదేశం అభివృద్ధి చెందుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలిపారు. కొంపల్లి మున్సిపాలిటీ సాయి కృప అపార్ట్మెంట్స్ లో నాలుగో డివిజన్ కౌన్సిలర్ మాడం శెట్టి సువర్ణ కృష్ణ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు లేనిదే మానవ మనుగడ లేదు, ఉనికి లేదు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, రాణించాలని మహిళ భాగస్వామ్యం ఉన్న దేశాలే వేగంగా అభివృద్ధి చెందాయన్నారు. తల్లిదండ్రులు బాలికలను చదివించి వారిని ప్రయోజకులు చేసినప్పుడే వారి తరతరాలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. ఇంట్లో మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను పెంచినట్లయితే ఆ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానందను కార్యక్రమ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం వైద్య, విద్య, న్యాయ, రాజకీయ రంగాలలో విశేషంగా రాణిస్తున్న మహిళలను ఎమ్మెల్యే శాలు కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు శ్రీవిద్య, సరిత, కో ఆప్షన్ సభ్యులు మంగమ్మ, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సంగీతా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్లు సన్న రవి, కొంపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### గాంధీనగర్ పారిశ్రామిక వాడ యూరోప్లెక్స్

## ట్రాన్సిషన్ రీగల్ రెక్స్ నార్డ్‌లో ఐఎన్టీయూసీ ఘనవిజయం





**సొంటి రెడ్డి పున్నారెడ్డి**

**కుత్బుల్లాపూర్, మార్చి 5 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాంధీనగర్ పారిశ్రామికవాడ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ నాయకులు ఘన విజయం సాధించారని టీపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. విజయం సాధించిన కార్మిక సోదరులకు ఈ సందర్భంగా ఆయన శు భాకాంక్షలు తెలియజేశారు. గాంధీనగర్ పార్త్రామికవాడలోని యూరోప్లెక్ ట్రాన్స్మిషన్ రీగల్ రెక్స్ కంపెనీలో జరిగిన ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి, బి ఆర్ టి యు యూనియన్ల మధ్య కార్మిక సంఘ ఎన్నికలు జరిగినవి. ఇందులో నమోదైన మొత్తం ఓట్లు 206 కాగా, బి ఆర్ టి యు యూనియన్ కు 75 ఓట్లు రాగా ఐ ఎన్ టి యు సి యూనియన్ కు 131 ఓట్లు నమోదు అయ్యి (56 ఓట్ల మెజారిటీ ) విజయాన్ని సాధించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఐ ఎన్ టి యు సి యూనియన్ నందు ప్రెసిడెంట్, అబ్దుల్ ఖాదర్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి విజయకుమార్, సెక్రటరీ వి. అంజనేయరెడ్డి ముఖ్యమైన కమిటీ సభ్యులు మోహన్ రెడ్డి, కిషోర్, మద్దిలేటి రెడ్డి, అడ్డాల సతీష్, నాగరాజు, కర్రి కోటేశ్వరరావు మొదలగువారు కార్మికుల అందరితో కలిసి సంబరాలు జరుపుకున్నారు. యూనియన్ సభ్యులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికుల హక్కులకోసం వారి అభివృద్ధి కోసం ఎల్లప్పుడు ముందుంటామని హామీ ఇచ్చారు.

## మైనర్ యువతి ఉరివేసుకొని ఆత్మహత్య



**పరకాల మార్చి 5 (నినాదం న్యూస్) :** దామెర మండలం ఊరుగొండ గ్రామంలో నల్గొండ జిల్లా దీపకుంట గ్రామానికి చెందిన కుటుంబం గ్రామంలో జీవనం కొనసాగిస్తుండేవారు. ఆ కుటుంబం రోజు బావులు తవ్వుతూ జీవనం కొనసాగిస్తుండేవారు. మంగళవారం తల్లిదండ్రులు బావి పుటిక తీయడానికి వెళ్లగా ఇష్టం లేని వారి కూతురు యువతి 16 సంవత్సరాలు ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులు చేపడుతున్నట్లు ఏఎస్ఐ రాజు తెలియజేశారు.ఘటనా స్థలాన్ని ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి నాగ్రాలే శు భం ప్రకాష్ , పరకాల రూరల్ సీఐ శ్రీ రంజిత్ రావు , పరిశీలించి వివరాలు సేకరించారు.

## ఎం. ఎం. టీ. ఎస్. రైలుకు ఘన స్వాగతం పలికిన నేతలు

**మల్కాజిగిరి మార్చి 5 (నినాదం న్యూస్):**
ప్రధాని నరేంద్ర మోడీ చే వర్చుయల్ గా ప్రారంబింపబడ్డ ఘటకేసర్ నుండి లింగంపల్లి ఎం.ఎం. టీ.ఎస్. రైలుకు మంగళవారం నూతనంగా నిర్మించబడిన నేరేడ్ మెట్ స్టేషన్ లో సుబర్బన్ బస్ అండ్ ట్రైన్ ట్రావెల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. జంటనగరాల ప్రజల ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ రోజు ప్రధాని నరేంద్ర మోడి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా మౌలాలి %--% సనత్ నగర్ మార్గంలో 21 కిలో మీటర్ల దూరం నూతనంగా ఎం. ఎం. టీ. ఎస్. రైళ్ల కోసం నిర్మించబడిన రెండవ దశ, పలు నూతన రైల్వే స్టేషన్ లు ఉన్నాయి. ఉదయం 10.45 కి సంగారెడ్డి పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడి వర్చుయల్ గా ఘటకేసర్ %--% లింగంపల్లి మధ్య నడిచే ఎం. ఎం. టీ. ఎస్. రైలును ప్రారంభించారు. ఘటకేసర్ నుంచి ప్రారంభమైన ఈ రైలు చర్లపల్లి మీదుగా అమ్ముగూడ, నేరేడుమెట్, భూదేవి నగర్, సుచిత్రా, ఫిరోజ్ గూడ, భారత్ నగర్ మీదుగా ప్రయాణించి లింగంపల్లి చేరుకుంటుంది. ఎం. ఎం. టీ. ఎస్. రెండవ దశ పనులు పూర్తి చేయడానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోడి కి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉదయం 11.45 ప్రాంతంలో నూతనంగా నిర్మించబడిన నేరేడుమెట్ స్టేషన్ ప్లాట్ ఫారం కు రైలు చేరుకోగానే అప్పటికే ఎదురుచూస్తున్న వందల మంది కేరింతలతో, ఆనందంతో రైలుకు స్వాగతం పలికారు. ఎన్నో ఏళ్లుగా ఈ ఘడియ కోసం ఎదురు చూస్తున్నామని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుబర్బన్ బస్ అండ్ ట్రైన్ ట్రావెల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూర్ మాట్లాడుతూ, మల్కాజిగిరి ప్రజల చిరకాల వాంఛ ఎం. ఎం. టీ. ఎస్. రైలు ద్వారా కొంతమేరకు తీరుతుందని, హై టెక్ సిటీ ప్రాంతంలో పనిచేసే ఐ. టీ. ఉద్యోగులకు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు ఇది ఒక వరంగా




లభించిందని అన్నారు. బడుగు, వృత్తి పనివారలకు చౌకగాను, తక్కువ సమయంలో ప్రయాణించే సౌలభ్యం ఏర్పడిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడి కి, రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి. బాలగంగాధర రావు, మురళికృష్ణ, అశోక్, వెంకటేశ ఆచారి, కాకతీయనగర్ కాలనీ పరిసర కాలనిల ప్రజలు, అనేక సంస్థల వారు, బీ. ఆర్. ఎస్. నాయకులు రాము యాదవ్, బీ. జె. పీ నాయకులు బాల లింగం, రామకృష్ణ, గుప్తా, వాసంశెట్టి శ్రీనివాస్ తదితరులతో పాటు అనేక మంది సంక్షేమాసంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమయం లేదు మిత్రమా..!

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 05 నినాదం న్యూస్ :**
అన్నా నేను కాంగ్రెస్ కి వెళ్తున్న నువ్వు కూడా వస్తావా. ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉంటే ఎట్లా అన్న. వచ్చేది స్థానిక ఎన్నికల సమయం. నువ్వు సర్పంచ్ కావాలని లేదా. కనీసం ఎంపీటీసీకి పోటీ చేయాలన్న అధికార పార్టీలో ఉంటే బాగుంటుంది కదా అన్న. నేనైతే ఇప్పటికే ఎమ్మెల్యే తో మాట్లాడుకున్నాను. నువ్వు కూడా రావే అన్న. మనమందరం కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుదాం. ఐదేళ్ల తర్వాత ఎలా ఉంటుందో తెలియదు. నియోజకవర్గాల పునర్విభజన అయితాయో కూడా తెలియదు. పెద్ద పెద్ద నాయకులే పార్టీలు మారుతున్నారు. మనలాంటి వారిని ఎవరు అడిగారన్న. పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయి కదా ఇప్పుడు మన అవసరం పార్టీల వారికి ఉంటుంది. ఇప్పుడైతేనే మనల్ని ఆ పార్టీలోకి తీసుకుంటారు. మనవాళ్లు ఎవరన్నా ఉన్నా కూడా తీసుకురా అన్న అందరం కలిసి వెళ్దాం. ఇంకో ముచ్చట అన్న మన మాజీ ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నాడట, ఢిల్లీ పెద్దలతో చర్చలు జరుపుతున్నాడు అని అందరూ అనుకుంటున్నారు. వారి కంటే ముందే మనం పార్టీలో చేరితే ఎక్కువ ప్రియర్టి ఉంటుంది అన్న. మనకు ఏ పని కావాలన్నా అధికార పార్టీలో ఉంటేనే లాభం జరుగుతుందన్న. నీకు తెలుసు కదా అన్న. ఆలోచించుకో అన్న. ఇలాంటి సంభాషణ తోనే ఇప్పుడు నాయకుల ముచ్చట్లు నడుస్తున్నాయని మండలంలో చర్చించుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు రెడీ అయ్యారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో జోరుగా చర్చ సాగుతుంది. అయితే ఒకరికి ఒకరు ఫోన్ చేసుకుని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్దామని మీరు కూడా రావాలని మాట్లాడుకుంటున్నట్లు సమాచారం.

# మునిసిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పెర్మనెంట్ చేయాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్**






**కుత్బుల్లాపూర్, మార్చి 5 (నినాదం న్యూస్):**
మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన 12 ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు.కుత్బుల్లాపూర్ మండలం మునిసిపల్ కార్మికుల సమావేశం నేడు షాపూర్ నగర్లోని పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యూసుఫ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరాన్ని, సమాజాన్ని శుభ్రంగా ఉంచే మునిసిపల్ కార్మికులు అతి తక్కువ జీతంతో పనిచేస్తున్నారని, మునిసిపల్ కార్మికులు ఒక్కరోజు పని ఆపివేస్తే దుర్గంధం వచ్చి రోగాలు వస్తాయని పేర్కొన్నారు. సమాజాన్ని శుభ్రపరిచే కార్మికులను ఈ ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మునిసిపల్ కార్మికులు ఐక్యంగా ఉండి మన హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాలని కోరారు.కనీస వేతనాలను 29 వేలుగా నిర్ణయించి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అన్ని ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన తరువాత మాత్రం పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం మునిసిపల్ పనులను కూడా కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసేట్లు పనిచేస్తున్నాయని వీటిని పసిగట్టి కార్మికులు రాబోవు ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏసురత్నం,సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ లు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులు 11 మంది పనిచేయాల్సిన చోట ఒక్కొప్రాంతంలో ఒక్కో తక్కువ మందితో పనిచేస్తున్నారని ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ అవేమి పట్టించుకోకుండా ఉన్న కార్మికులతోనే పనిచేపిస్తూ కార్మికులపై పని ఒత్తిడి పెరుగుతున్నారని వాపోయారు. అధికారులు శాస్త్రీయంగా కాకుండా ఒకచోట ఉన్న కార్మికులను దూరం ప్రాంతంలోకి పంపిస్తూ ఆర్థికభారం పెంచుతున్నారని, కొన్నిప్రాంతంలో అధికారులు మునిసిపల్ కార్మికులను ఇష్టమొచ్చినట్లు దుర్భాశలాడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. జీతాల సమయంలో గైర్హాజర్ పేరుతో జీతాలు ఇచ్చేటప్పుడు లంచంగా కూడా కార్మికుల నుండీ వసూలు చేస్తున్నారని, కార్మికులు అనేక సమస్యలను సాధించుకొనుటకు కార్మికులంత ఏఐటీయూసీ జండా క్రింద పోరాటం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,మునిసిపల్ అధ్యక్షుడు రాములు మునిసిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పాటల రూపంలో వివరించి కార్మికులను ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ నాయకత్వం వహించగా,ఏఐటీయూసీజిల్లా అధ్యక్షుడు స్వామి, కార్యదర్శి శ్రీనివాస్ మునిసిపల్ కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ సంఘం నాయకులు సుధాకర్, పీటర్,సరిత,కమల, చెంచయ్య,నీలమ్మ, సోమలక్ష్మి, రమేశ్ లతో పాటు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 23-24 యాసంగి ధాన్యం కొనుగోలుకు అవసరమైన కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

## అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



**నల్గొండ బ్యూరో, మార్చి 5( నినాదం న్యూస్)**
2023-24 యాసంగి ధాన్యం కొనుగోలుకు అవసరమైన కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అయన తన చాంబర్లో 2023- 24 యాసంగి ధాన్యం కొనుగోలు కార్యాచరణ పై సమీక్ష నిర్వహించారు.యాసంగిలో వీలైనన్ని ఎక్కువ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్, ఐకెపి అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలును పూర్తి పకడ్బందీగా నిర్వహించాలని, ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమను కొలిచే యంత్రాలు, తూకం వేసే యంత్రాలు, టార్పాలిన్ల వంటి సౌకర్యాలను ముందే సిద్ధం చేసుకోవాలని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం 2023- 24 యాసంగిలో గ్రేడ్ ఏ ధాన్యం కనీస మద్దతు ధర 2203/-రూపాయలు, సాధారణ రకానికి 2183/- రూపాయలు నిర్ణయించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు లో భాగంగా ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని, వ్యవసాయ శాఖ యాసాంగిలో సాగు విస్తీర్ణం, మార్కెట్ కు వచ్చే అంచనా ధాన్యం వివరాలు సమర్పించాలని తెలిపారు. సీజన్ ప్రారంభానికి ముందే ధాన్యం కొనుగోలు కేంద్రాలు మద్దతు ధర, ఇతర వివరాలపై రైతులకు పూర్తిస్థాయిలో విస్తృతంగా అవనగాన కల్పించాలని, కొనుగోలు కేంద్రాలను రవాణా కు సులభంగా ఉండే చోట ఏర్పాటు చేయాలని, 5 కిలోమీటర్ల దూరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఉండేలా చూడాలని, ధాన్యం కొనుగోలుకు గాను అవసరమైన టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు ,ధాన్యం తూర్పారపట్టే మిషన్లు,తేమను కొలిచే యంత్రాలు, అన్నిటిని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కనీసం 40 టార్పాలిన్లు ఉండేలా చూడాలని, అలాగే 2023- 24 యాసంగి సీజన్ ప్రారంభానికి ముందే అవసరమైన గన్ని బ్యాగులను సిద్ధం చేసి ఉంచుకోవాలని, రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు మిల్లుల జాబితాను ముందే సమర్పించాలని, అవసరమైన సిబ్బందిని, హమాలీలను సిద్ధం చేసుకోవాలని, అధికారిక స్థలాల్లో మాత్రమే ధాన్యాన్ని నిలవ ఉంచేలా చూడాలని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే గన్ని బ్యాగులు వాపస్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు .ధాన్యం కొనుగోలుకు ముందే తహసిల్దారులు, వ్యవసాయ అధికారులు సమావేశం నిర్వహించాలని చెప్పారు.పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు ,డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, లీగల్ మెట్రాలజీ అధికారి రామకృష్ణ, మిల్లర్లు కే. నారాయణ, శ్రీనివాస్, పెద్దయ్య ,పవన్ కుమార్, పౌరసరఫలాలు, వ్యవసాయ శాఖ అధికారులు ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# సమయం లేదు మిత్రమా..! కాంగ్రెస్‌కుపోతున్నా నేను

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 05 నినాదం న్యూస్ :**
అన్నా నేను కాంగ్రెస్ కి వెళ్తున్న నువ్వు కూడా వస్తావా. ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉంటే ఎట్లా అన్న. వచ్చేది స్థానిక ఎన్నికల సమయం. నువ్వు సర్పంచ్ కావాలని లేదా. కనీసం ఎంపీటీసీకి పోటీ చేయాలన్న అధికార పార్టీలో ఉంటే బాగుంటుంది కదా అన్న. నేనైతే ఇప్పటికే ఎమ్మెల్యే తో మాట్లాడుకున్నాను. నువ్వు కూడా రావే అన్న. మనమందరం కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుదాం. ఐదేళ్ల తర్వాత ఎలా ఉంటుందో తెలియదు. నియోజకవర్గాల పునర్విభజన అయితాయో కూడా తెలియదు. పెద్ద పెద్ద నాయకులే పార్టీలు మారుతున్నారు. మనలాంటి వారిని ఎవరు అడిగారన్న. పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయి కదా ఇప్పుడు మన అవసరం పార్టీల వారికి ఉంటుంది. ఇప్పుడైతేనే మనల్ని ఆ పార్టీలోకి తీసుకుంటారు. మనవాళ్లు ఎవరన్నా ఉన్నా కూడా తీసుకురా అన్న అందరం కలిసి వెళ్దాం. ఇంకో ముచ్చట అన్న మన మాజీ ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నాడట, ఢిల్లీ పెద్దలతో చర్చలు జరుపుతున్నాడు అని అందరూ అనుకుంటున్నారు. వారి కంటే ముందే మనం పార్టీలో చేరితే ఎక్కువ ప్రియర్టి ఉంటుంది అన్న. మనకు ఏ పని కావాలన్నా అధికార పార్టీలో ఉంటేనే లాభం జరుగుతుందన్న. నీకు తెలుసు కదా అన్న. ఆలోచించుకో అన్న. ఇలాంటి సంభాషణ తోనే ఇప్పుడు నాయకుల ముచ్చట్లు నడుస్తున్నాయని మండలంలో చర్చించుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు రెడీ అయ్యారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో జోరుగా చర్చ సాగుతుంది. అయితే ఒకరికి ఒకరు ఫోన్ చేసుకుని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్దామని మీరు కూడా రావాలని మాట్లాడుకుంటున్నట్లు సమాచారం.

# చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలి

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు బిఆర్ఎస్ నిరసన



**కోదాడ, మార్చి 5(నినాదం న్యూస్):** ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది దరఖాస్తుదారులపై కనీసం లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.20వేల కోట్ల వరకు భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని, ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో భాగంగా కోదాడ నియోజకవర్గ కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరికి వ్యతిరేకంగా నేడు ధర్నా నిర్వహిస్తున్నామని మాజీ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# జర్నలిస్టులకు ఎలక్ట్రానిక్ మీడియా అండగా ఉంటుంది

**-జర్నలిస్టుల సంక్షేమమే మా ధ్యేయం**

**-వృత్తిరీత్యా జర్నలిస్టులు తగిన జాగ్రత్తలు పాటించాలి**

**-కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు**



**కోదాడ,మార్చి 5(నినాదం న్యూస్):**
జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అండగా ఉంటుందని ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు నజీర్ కు వైద్యులు అందిస్తున్న చికిత్సపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. వృత్తిలో భాగంగా ద్విచక్ర వాహనాలపై జర్నలిస్టుల ప్రయాణం చేసే క్రమంలో తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రస్తుతం వేసవికాలం దృష్ట్యా ఎండ తీవ్రతను గమనించి రిపోర్టింగ్ కి వెళ్లాలని ఈ సందర్భంగా వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పూర్ణ చందర్ రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, గాంధీ, జిల్లా నాయకులు శ్రీకాంత్, కోశాధికారి శేఖర్,సునీల్,నజీర్,నజీర్, అత్తర్ ఉన్నారు.

# జిల్లా మహిళా సాధికారత అధ్వర్యంలో అవగాహన సదస్సు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 05( నినాదం న్యూస్ ):**
జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో మంగళ వారం పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా.వి.వెంకటేషులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ........... మహిళా దినోత్సవం లో భాగంగా ప్రభుత్వ రంగ , సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి వారిని గౌరవించుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ ఇన్ స్పైర్ ఇంక్లూజన్ థీమ్ తో ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం విద్యార్థులకు మహిళలకు ప్రోత్సాహం అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సదస్సులో జనరల్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ తేజస్విని, కళాశాల తెలుగు. విభాగం అధ్యాపకుడు శాస్త్రి, విద్యార్దిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**చింతపల్లి , మార్చి 5 (నినాదం న్యూస్)**
మండలంలోని కురుమేడు, ప్రశాంత్ పురి తండాలలోని అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో మహిళ సాధికారత, మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రశాంత్ పూరి తండా లోని అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం కూడా నిర్వహించారు.హెల్ప్ లైన్ 1098.181.100 లపై ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లుజ్ఞానేశ్వరీ , సుగుణ, అంగన్వాడి ఉపాధ్యాయులురజిత, నీలావతి, వెంకటమ్మ ,దురేశ, హెల్పర్లు మనెమ్మ, తల్లులు , పిల్లలు, కిషోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు చేసిన అన్నం సేవా ఫౌండేషన్




**ఖమ్మం మార్చి05, ( నినాదం న్యూస్):**
అరాధ శవానికి అన్నం సేవా ఫౌండేషన్షబ్బీర్ అంత్యక్రియలు నిర్వహించారు. మంగళవారం ఖమ్మం నగరంలోని ఒకటో పట్టణ పోలీస్ పరిధిలోని ముస్తఫా నగర్ లో 35 సంవత్సరాల యువకుడు ఉరిపోసుకొని మృతి చెందాడు. అ మృతదేహాన్ని మార్చురికి తరలించి భద్రపరిచిన పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం చేయించి,అ మృతదేహాన్ని అంత్యక్రియలు చేసుకొనుటకు ఎవరూ లేకపోగా అన్నం ఫౌండేషన్ కి వన్ టౌన్ పోలీస్ లు సమాచారం ఇవ్వగా వన్ టౌన్ పోలీసుల సమక్షంలో వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కాగా మల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి అన్నం సేవా ఫౌండేషన్ సభ్యులు దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివా సరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**-అన్న ప్రసన్న వేడుకలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**కారేపల్లి, మార్చి 05 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల పరిధిలోని భాగ్యనగర్ తండాకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బానోత్ రాందాస్ నాయక్, నీలా దంపతుల మనవరాలు చిన్నారి దీక్షిత కు ఏర్పాటుచేసిన అన్న ప్రసన్న వేడుకలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అన్న ప్రసన్న వేడుకకు విచ్చేసిన ఎమ్మెల్యే, నాయకులకు చిన్నారి తల్లిదండ్రులెనా సంతోష్, మేఘన దంపతులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్ నాయక్, సంత దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ), నాయకులు గూగులోత్ భీముడు నాయక్, భగవాన్ దాస్, గౌస్ పాషా, రాంచందర్, బాబు,గాంధీ, రాంబాబు, నవీన్, కళ్యాణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఎస్సైకి పూల బొక్కెనందించిన మండల కాంగ్రెస్ నేతలు



**కారేపల్లి, మార్చి 05 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల ఎస్సై ఎన్. రాజారాం ను మండల కాంగ్రెస్ నాయకులు పూల బొక్కె అందించి శాలువా తో సన్మానించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం ఎస్సైగా పనిచేసిన రాజారాం బదిలీపై కారేపల్లి మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ ను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వాంకుడోత్ గోపాల్ నాయక్, సొసైటీ డైరెక్టర్ బానోత్ హిరాలాల్ నాయక్, నాయకులు గూగులు భీముడు నాయక్, ఓం ప్రకాష్ బూబ్, సపావత్ నాగులు నాయక్, గూగులోతు బాబు, గూగులోత్ హచ్చు, గూగులోత్ రాంజీ తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాల్లో నీటి సమస్యను పరిష్కరించాలి ఎంపీడీవో

**-వేసవిలో మంచినీటి సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టాలి**

**-కారేపల్లి ఎంపీడీవో సురేందర్**



**కారేపల్లి, మార్చి 05 (నినాదం న్యూస్):**
వేసవిలో మంచినీటి సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని కారేపల్లి మండల ఎంపీడీవో సురేందర్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పంచాయతీలలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. మంచినీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు పంచాయతీ వర్కర్లతో పనులు చేయాలని ఆదేశించారు. వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తూ గ్రామస్తులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు.

# నూతన ఎంఎంటిఎస్ రైలుకు స్వాగతం పలికిన కార్పొరేటర్ శ్రవణ్




**మల్కాజిగిరి, మార్చి 5 (నినాదం న్యూస్):**
ఎం.ఎం.టీ.ఎస్ ఫేస్ 2 లో భాగంగా మంగళవారం ఘట్కేసర్ నుండి బయలు దేరిన మొదటి రైలుకు నేరేడ్ మెట్ రైల్వే స్టేషన్ లో స్థానిక మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ నూతన రైలుకు పూలు చల్లి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం సహకరించకున్నా, కిషన్ రెడ్డి చొరవ తోనే కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా ను చెల్లించి పనులు పూర్తి చేసిందన్నారు. రైల్వే సికింద్రాబాద్ డివిజన్ అధికారులు ప్రోటోకాల్ పాటించడంలో, స్థానికంగా ఏర్పాట్లు చెయ్యడం లో విఫలం అయ్యారని, దీన్ని రైల్వే ఉన్నంతధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాలింగం, డివిజన్ ప్రెసిడెంట్ ఓం ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ లు నందు యాదవ్, మురళి గౌడ్, సంతోష్, రవి, ప్రభు గుప్తా, కృష్ణ మూర్తి, అంజన్న, సుకేష్, శ్రీకాంత్, సుశీల, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం**

**- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**నల్గొండ బ్యూరో, మార్చి 5( నినాదం న్యూస్ ):**
వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ లు అన్నారు.మంగళవారం చందంపేట మండలం కంబాలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య కుమారుడు వెంకటేష్, తల్లి లక్ష్మమ్మ గార్ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వైద్యులు, లయన్స్ క్లబ్ వారు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి05 (నినాదం న్యూస్):**
జిల్లాలో రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించనునట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం 80 సంవత్సరాల వృద్ధులు, పోస్టల్ బ్యాలెట్ ద్వార,27 ఏ క్లాజ్ (ఇ) సవరించి ఫామ్ డి ద్వారా 85 సంవత్సరాల పైబడిన వృద్ధులు వారి ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకోవచ్చని

# డిగ్రీ ఫలితాలలో విజేత కళాశాల విద్యార్థినీ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**-విద్యార్థినిలను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ**



**మిర్యాలగూడ, మార్చి 5(నినాదం న్యూస్):**
మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఇటీవల విడుదల చేసిన డిగ్రీ ఫలితాలలో తమ విజేత డిగ్రీ కళాశాల 10/10 గ్రేడ్లు సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అక్షరాల ఛాంపియన్లను మంగళవారం నాడు చిరు సత్కారం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ వృత్తి వద్దంటే వినలేదని భార్య ఆత్మహత్య

**కోదాడ,మార్చి 5(నినాదం న్యూస్);**
డ్రైవింగ్ వృత్తిని మానుకుని వేరే ఏదైనా పని చేసుకోవాలని తన భర్తకు ఎంత చెప్పిన వినకపోవడంతో భార్య జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతగిరి మండలం పాలవరం తండా గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గయ్యపేట మండల పరిధిలోని ధర్మవరపాడు తండా నివాసి అయిన గుగులోతు కౌసల్య తన యొక్క కూతురు అయిన అంజలి (రమ్య) ను అనంతగిరి మండలం పాలరం తండా కి చెందిన భూక్య రవి తో 2015 సంవత్సరంలో వివాహం జరిపించినట్లుగా తెలిపారు రు. వారికి ఒక కుమారుడు కూతురు సంతానంగా కలరు. అంజలి భర్త ఆయన రవి తన యొక్క డ్రైవింగ్ వృత్తిని విడిచి మరి ఏదైనా పని చూసుకోమని ఎంత చెప్పినా వినిపించుకోకుండా ఈనెల 11వ తారీఖున ఉదయం యధావిధిగా తన భర్త డ్యూటీకి వెళ్లడంతో జీవితం పై విరక్తి చెంది క్షణిక ఆవేశంలో ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగింది. ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో గత మూడు రోజులుగా ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి... మంగళవారం మృతి చెందినట్లుగా తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై మెరుపు దాడి..
## సీఐ సంతోష్




**పరకాల మార్చి 5 (నినాదం న్యూస్) :**
ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామ శివారు లో ప్రభుత్వ నిషేధిత గుడుంబా స్థావరాల పై సీఐ సంతోష్ ఎస్సై రాజేష్ రెడ్డి మెరుపు దాడి, చేశారు 1200 లీటర్ల గుడుంబా పానకం ధ్వంసం చేసి, 46 లీటర్ల గుడుంబా సీజ్ చేయడం జరిగింది . సీఐ సంతోష్ వివరాల ప్రకారం. ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధి పెంచికలపేట గ్రామ శివారులో గుట్టు చప్పుడు కాకుండా చెరువు పక్క భాగంలో గుడుంబా పెట్టి ఇతర గ్రామాలకు తరలించడం జరుగుతున్నది. మంగళవారం గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడిలో భాగంగా నందిగామ గ్రామానికి చెందిన ఇస్లావత్ సుశాంత్. ఇస్లావత్ కల్పన. గుడుంబా తయారు చేస్తున్న ఇద్దరినీ పట్టుకొని పంచుల సమక్షంలో కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగిందని సీఐ సంతోష్ తెలిపారు.. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ నిషేధిత గుడుంబా ఎవరు తయారు చేసిన వారు కటకటాలు లెక్క పెట్టాల్సిందేనని అన్నారు. ఈ గుడుంబా స్థావరాలు పై మెరుపు దాడిలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 7న పరకాల మండల సర్వసభ్య సమావేశం



**పరకాల మార్చి 5 (నినాదం న్యూస్) :** పరకాల మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈనెల 7వ తేదీన మండల ఎంపీపీ తక్కళ్లపల్లి స్వర్ణలత జీవన్ అధ్యక్షతన ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడవ తేదీ గురువారం 11 గంటలకు జరిగే సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు మండల ప్రజా ప్రతినిధులు హాజరై గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు కృషి చేయాలని వారు అన్నారు. అధికారులు సర్వసభ్య సమావేశానికి గై హాజరైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## 10వ తేదీన సావిత్రి భాయి పూలే విగ్రహావిష్కరణ



**కేసముద్రం మార్చి 5 (నినాదం న్యూస్):**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్( టిపిటిఎఫ్) మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో టి.పి.టి.ఎఫ్. జిల్లా కార్యాలయం ముందు జరిగే సావిత్రి భాయి పూలే విగ్రహావిష్కరణ మరియు మహిళ సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు సీఎచ్.వెంకట్రామనర్సయ్య పిలుపునివ్వడం జరిగింది.ఈ మేరకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం లో విగ్రహావిష్కరణ కార్యక్రమం కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో మండల శాఖ అధ్యక్షులు సీఎచ్. వెంకట్రామనర్సయ్య మాట్లాడుతూ భారత దేశంలో బాలిక విద్య కు బాటలు పరిచిన సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో అందరూ విద్యాభివృద్ధికి తోడ్పాటు చేయాలని అన్నారు.ఆ మహనీయురాలి విగ్రహం ఏర్పాటు కు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో మండల శాఖ భాద్యులు ఎన్. నర్సింహ రాజు, ఎస్కే.మునీర్ అహ్మద్, జి.మోహన కృష్ణ, జి. గోవర్ధన్, యూ.ప్రణయ్ కుమార్, ఉపాధ్యాయిని లు ఎస్.రాధిక, వై. కరుణ, ఎన్. కృష్ణవేణి, వి.స్వర్ణలత, ఏ.ప్రణీత తదితరులు పాల్గొన్నారు

## యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

### -నెహ్రూ యువ కేంద్రీయ వరంగల్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ చింతల అన్వేష్



**కేసముద్రం మార్చి 5 (నినాదం న్యూస్):**
నెహ్రూ యువ కేంద్రీయ వరంగల్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ చింతల అనేవేష్ ఆదేశాల మేరకు ఇనుగుర్తి మండలంలోని జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థులతో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ స్కూల్ పిఈటి రాజేందర్, నెహ్రూ యువ కేంద్రీయ వాలంటరీ జాటోత్ వినోద్ నిర్వహించడం జరిగింది. బ్లాక్ లెవెల్ స్థాయి నుంచి ఆటల పోటీలు కబడ్డీ, రన్నింగ్, వాలీబాల్ తదితర ఆటల పోటీలలో తమ ప్రతిభను చూపి చదువుతోపాటు క్రీడలో కూడా విద్యార్థులు చురుకుగా రాణించాలని బాగా ఆడి జిల్లా స్థాయి మరియు జాతీయస్థాయిలో ఆడి దేశానికి మంచి పేరు తీసుకురావాలని, చదువుతోపాటు క్రీడను కూడా ప్రతిరోజు అలవాటు పరుచుకోవాలని, క్రీడా ద్వారా మంచి ఆరోగ్యము, ఆరోజు అంతా ఉల్లాసంగా ఉంటుందని పిఈటి రాజేందర్ విద్యార్థిని, విద్యార్థులకు చెప్పారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ హెడ్ మాస్టర్ రూప రాణి, పిఈటి రాజేందర్, మౌంటర్ యశ్వంత్, రమేష్ ,నెహ్రూ యువ కేంద్రం నేషనల్ వాలంటరీ జాటోత్ వినోద్,తరుణ్,సుమన్,మరియు విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీమెట్టురామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 05 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ అచ్చం అని ఒక వర్గం నియోజకవర్గం లోని 62వ డివిజన్ మడికొండ లోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం నకు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు, స్థానిక కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్ యాదవ్.

# అర్హులందరికీ గ్యారెంటీ పథకాలు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ భవేష్ మిశ్రా
- ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల వివరాలు, ఆధారాలు సేకరణ చేయాలి
- ప్రజాపాలన సేవా కేంద్రాల సాఫ్ట్ వేర్ పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం ద్వారా రివ్యూ నిర్వహించిన విద్యుత్ శాఖ కార్యదర్శి రిజ్వి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 05 నినాదం న్యూస్ :**
మంగళవారం హైదరాబాద్ నుండి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదుపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, ప్రజాపాలన సాఫ్ట్ వేర్ ద్వారా లబ్దిదారుల వివరాల నమోదు, అర్హులకు గ్యారెంటీ పథకాలు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి పలు ఆదేశాలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లతో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అందిస్తున్న గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదే విధంగా మున్సిపాలిటీలో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమం క్రింద క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేశామని, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ఇప్పటికే ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గృహ జ్యోతి క్రింద ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేస్తున్నామని, ప్రజా పాలన దరఖాస్తు సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకోని దరఖాస్తు దారులు ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా వివరాలను అప్ డేట్ చేపించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలను తీసుకుని వచ్చి ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గృహ జ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలకు తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో వినియోగించే సాఫ్ట్వేర్ పనితీరును క్షేత్రస్థాయి సిబ్బందికి సంపూర్ణంగా వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు/తెల్ల రేషన్ కార్డు వివరాల ద్వారా ప్రజా పాలన దరఖాస్తును పరిశీలించాలని, అనంతరం తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్లలో తప్పులను సరి చేయడం జరుగుతుందని చెప్పారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులకు గ్యారంటీ పథకాలను వర్తింప చేసేందుకు ప్రభుత్వం ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా అవకాశం.కల్పించిందని చెప్పారు. లబ్ధిదారుల వివరాలు మ్యాచ్ కాని పక్షంలో మరోసారి సరైన వివరాలు నమోదు చేయాలని అన్నారు. ముందస్తుగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారినిగా గుర్తించిన తర్వాత సదరు దరఖాస్తుదారులు అందించే గ్యాస్ కనెక్షన్ నెంబర్ వివరాలు, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు వ్యాలిడేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జడ్పీ సిఈఓ విజయ లక్ష్మీ, డిఆర్డిఏ నరేష్, డిపిఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం చదివితే సర్కారు కొలువులు మీ సొంతం

**పరకాల మార్చి 5 (నినాదం న్యూస్) :**
నిరుద్యోగ యువత లక్ష్యంతో చదివితే సర్కారు కొలువులు సులువుగా సాధించగలరని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన బోడ సునీల్ కుమార్ జ్యోతి రావు పూలె గురుకుల టీచర్ ఉద్యోగానికి ఎంపికైన పోలీస్ పరిపాలన సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం జూనియర్ అసిస్టెంట్ ప్రస్తుతం వెస్ట్ జోన్ డీసీపీ క్యాంప్ క్లర్క్ గా విధులు నిర్వహిస్తున్న బి సునీల్ కుమార్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గురుకుల టీచర్ ఉద్యోగ నియామకాల్లో పూలె గురుకుల టీచర్ ఉద్యోగానికి ఎంపికై అధికారుల నుండి ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందుకున్న జూనియర్ అసిస్టెంట్ సునీల్ కుమార్ ను మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేసి పూల మొక్క ను అందజేశారు. ఈ సందర్భంగా తనకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వస్తూనే ప్రభుత్వ శాఖలోని మరో ఉన్నత ఉద్యోగాన్ని సాధించినందుకు పోలీస్ కమిషనర్ సునీల్ కుమార్ ను అభినందించారు.




## లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 05 (నినాదం న్యూస్):**
వర్ధన్నపేట మండల కేంద్రము లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార సంఘం వారి ఆధ్వర్యంలో సుమారు 18మందికి వివిధ రంగాల ద్వారా లబ్ధి పొందిన సబ్సిడీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులందరు మీ చిన్న చిన్న వ్యాపారాలలో అభివృద్ధి చెంది, పెద్ద వ్యాపారాలుగా మారాలని, అలాగే ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను లబ్ధి పొందాలని, ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యనారయణ, సీనియర్ నాయకులు వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమీనాపురం గ్రామంలో గృహజ్యోతి పథకం 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్

### ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపీటీసీ అంబాటి లక్ష్మి

**కేసముద్రం మార్చి 5 (నినాదం న్యూస్):**
కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగం చేసిన పేదలకు ఉచిత విద్యుత్ అందిస్తానని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో ని పథకాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల లోపే అన్న మాట ప్రకారం ఉచిత విద్యుత్తునుగృహ జ్యోతి పథకం కింద ఇచ్చేటువంటి కార్యక్రమాన్ని ఈరోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఎస్సీ కాలనీలో పర్యవేక్షించి జీరో బిల్లును లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల కోసం పనిచేసే పార్టీ, అధికారం చేపట్టిన రెండు నెలల లోపే మహిళలకు ఉచిత బస్సు, పది లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకాన్ని పెంచడం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వడం, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇచ్చే పథకాలను ప్రారంభించడం జరిగింది. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను కూడా ప్రారంభించడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా ఆరు గ్యారెంటీలను అమలుచేసి పేద ప్రజలందరికీ పార్టీలకతీతంగా పథకాలను చేరే విధంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ గారు కృషి చేస్తానని ప్రతి సమావేశంలో వారు చెప్పడం జరుగుతోంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 100 పథకాలు ప్రవేశపెట్టి ఒక పథకాన్ని కూడా పేదలకు అందించే విధంగా చేయకుండా కేవలం గులాబీ కండువా వేసుకున్న



కార్యకర్తలకే పథకాలు ఇవ్వడం జరిగింది. కానీ కాంగ్రెస్ పార్టీ పేదల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు నడుస్తూ మహబూబాబాద్ నియోజకవర్గ డాక్టర్ మురళి నాయక్ నాయకత్వంలో రాబోయే ఐదు సంవత్సరాలలో అభివృద్ధి పదంలో ముందుకు నడుస్తూ ప్రతి పేదవానికి న్యాయం జరిగే విధంగా పథకాలు అందే విధంగా కృషి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ అంబటి లక్ష్మి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, లింగాల నేతాజీ, సామ సుధాకర్ రెడ్డి, జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్, జన్ను శ్రీనివాస్, కుక్కమూడి సురేష్, మడుపు శ్రీనివాస్, ఎర్రం శెట్టి అశోక్, భోగం రమ, అల్లరి ఎల్లయ్య, కొనకటి మహేందర్, కొడారి .నాగేంద్రబాబు పాల్గొన్నారు

## సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను గడువులోగా పూర్తి చేయండి

### -డిఎం ఈ డాక్టర్ వాణితో కలిసి అధికారులతో పనుల ప్రగతిపై సమీక్షించిన కలెక్టర్




**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 05 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మహా నగరంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ వాణితో కలిసి గ్రేటర్ వరంగల్ మహా నగరంలో కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులలో పురోగతిని అధికారులతో సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎం ఈ శివరాంప్రసాద్, కాళోజి నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ విసి డాక్టర్ కరుణాకర్ రెడ్డి, ఎంజీఎం, కేఎంసీ సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, మోహన్ దాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర, ఈఈ జితేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగర ఎంపిపి పై అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేయండి

- వైస్ ఎంపీపీ బొమ్మరబోయిన కల్పన రాజు యాదవ్
- పెద్ద వంగర మండలం ఎంపీటీసీలు ఆర్డీవో కార్యాలయంలో వినతి

**తొర్రూరు (పెద్దవంగర) మార్చి 05 (నినాదం న్యూస్):**
పెద్దవంగర మండల ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేయాలని వైస్ ఎంపీపీ బొమ్మరబోయిన కల్పన రాజు యాదవ్ అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో పెద్దవంగర మండల ఎంపీటీసీలు పెద్దవంగర ఎంపీపీ పై అవిశ్వాస తీర్మాన ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ఎంపీపీ తన ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ ఎవరికి సహకరించడం లేదని అన్నారు. అందుకోసమే ఎంపీటీసీలు అందరం ఏకమై ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మకల్ ఎంపీటీసీ బానోత్ రవీందర్, గంట్లకుంట ఎంపీటీసీ ఈరెంటి అనురాధ



శ్రీనివాస్, కోరిపల్లి ఎంపీటీసీ ఎర్ర సభితా వెంకన్న, పోచంపల్లి ఎంపీటీసీ బానోత్ విజయ సోమన్న తదితరులు ఉన్నారు.

## బిజెపి పార్లమెంట్ ఎన్నికలో మూడో సారి 400 సీట్లు ఖాయం

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 05 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ 39 వ డివిజన్ ఏకశిలా నగర్ లో 2024 సంవత్సరం పార్ల మెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ కేంద్రంలో మూడోసారి గెలుపుతో పాటు 400 సీట్లను కైవసం చేసుకుంటుందని, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు అన్నారు.ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయని, ప్రపంచ పెద్దన్నగా ప్రధాని



నరేంద్ర మోడీ ని గుర్తించాయని, సోమవారం అదిలాబాద్ అభివృద్ధి కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రేమగా నా పెద్దన్న నరేంద్ర మోడీ ఆయన ఆశీస్సులు ఉంటే గుజరాత్ లాగా తెలంగాణను అభివృద్ధి పథము లోకి తీసుకుపోతామని అని వాక్యానించడం చాలా గర్వకారణంగా ఉన్నదని,ఈ ఎన్నికల్లో 17 స్థానాలకు 17 స్థానాలు గెలిచేందుకు ప్రచారానికి ముందుకు వెళ్తామని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ మూడోసారి బిజెపి పార్టీ మోడీ ప్రధానమంత్రి అవుతారని, ప్రకటనలో తెలిపారు.

## పేదింటి విద్యార్థులకు కంటి అద్దాలు అందజేసిన జయశంకర్ ఫౌండేషన్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 05 నినాదం న్యూస్ :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరు నిరుపేద 10వ తరగతి విద్యార్థులు కంటి చూపు సమస్యతో బాధపడుతున్నారని వారికీ త్వరలో ఎగ్జామ్స్ ఉన్నాయని కంటిచూపు సమస్య వల్ల సరిగ్గా చదవలేక పోతున్నారని వారు నిరుపేద పిల్లలు కావడం వల్ల కంటి అద్దాలు కొనలేక పోతున్నారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ గారు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే స్పందించిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి యొక్క సభ్యులను మరియు కంటికి సంబంధించిన డాక్టర్ గారిని ఆ పాఠశాలకు పంపించి విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించి సొంత ఖర్చులతో కంటి చూపు అద్దాలు కొని ఇవ్వడం జరిగింది

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బొగ్గుల రాజేష్

**కేసముద్రం మార్చి 5 (నినాదం న్యూస్):**
కేసముద్రం మండలం కల్వల గ్రామంలో ఈరోజు జీవితంలో ఊహించని సంఘటనకు గుర్తుగా మారి చిన్నతనంలోనే ప్రాణాలు కోల్పోయి భార్యను, ఇద్దరు చిన్నారులను వదిలి వెళ్ళిన కల్వల వాసి ముప్ప ఉమేష్ కుటుంబంపై ఉదారతను చాటుకుని భవిష్యత్తు కార్యక్రమాలకు స్ఫూర్తి నింపిన కలువల గ్రామానికి చెందిన బొగ్గుల రాజేష్ ను గ్రామ మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు అభినందించారు. ముప్ప ఉమేష్ రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఫిబ్రవరి 8న ప్రాణాలను కోల్పోయాడు. దీంతో తల్లిదండ్రులు ముప్ప వీరయ్య, సీతమ్మ, భార్య అనూష, చిన్నారులు నిత్యశ్రీ, మన్విత లు ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయారు. ఈ సంఘటన పట్ల చెల్లించిన ఉమేష్ మిత్రుడు రాజేష్ హైదరాబాదులోని తన మిత్రులు, తన ట్యూషన్ లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులు, తను పనిచేసే పాఠశాల తోటి ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యుల, గ్రామ పెద్దల సహకారంతో ఉమేష్ కుమార్తెల భవిష్యత్తు కోసం రూ. 3 లక్షలను ఫిక్స్ డ్ డిపాజిట్ చేయించారు. మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఫిక్స్ డ్ డిపాజిట్ బాండ్, మూడు క్వింటాల బియ్యం, నూనె తదితర సామాగ్రిని గ్రామ మాజీ సర్పంచ్లు గంట సంజీవరెడ్డి, చింతనూరి వెంకన్న, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య, మండల అధికార ప్రతినిధి మోడెం రవీందర్ గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ కూన భద్రాద్రి, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ చందా గోపి, మండల నాయకులు ఏదునూరి శ్రీను తదితర గ్రామ పెద్దల సమక్షంలో ఉమేష్ కుటుంబానికి అందజేశారు. అంతే కాకుండా ఉమేష్ కుమార్తెలకు పాఠశాల చదువు పూర్తి వరకు పుస్తకాలను అందజేస్తామని, అన్ని రకాలుగా ఉమేష్ కుటుంబానికి ఆసరాగా, అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ఉర్దూ అకాడమి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తాహెర్ బిన్‌హందాన్



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ జిల్లా సినియర్ కాంగ్రెస్ నేత తాహెర్ బిన్ హందాన్ ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా భాధ్యతలు స్వీకరించారు. మంగళవారం హైదరాబాద్ లోని హౌస్ లో జరిగిన కార్యక్రమంలో లాంచనంగా రాష్ట్ర మైనార్టి కార్పొరేషన్ చైర్మెన్ ఉబేదుల్లా కోత్వాల్,రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్ల హుస్సేన్ తో పాటు మరి కోంత మంది సమక్షంలో తాహెర్ రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ గా భాద్యతలను స్వీకరించారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ అరికల నర్సారెడ్డి ,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి , టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర అధ్యక్షులు కేశ వేణు, నరాల రత్నాకర్ , ముత్యాల సునిల్, పోద్దుటూరి వినయ్ రెడ్డి తధితరులు తాహేర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## తాటిచెట్టు నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**జమ్మికుంట, మార్చి 5 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి నాగరాజు (52) అనే గీతా కార్మికుడు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. తోటి గీతా కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం రోజువారి కళ్ళు గీత వృత్తిలో భాగంగా మంగళవారం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు గుజి జారి కింద పడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి గీతా కార్మికులు జమ్మికుంట లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన గాయపడిన గీతా కార్మికున్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు గీతా కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం




**కరీంనగర్, మార్చి 5 (నినాదం న్యూస్)**
కరీంనగర్ రేకుర్తి 19వ డివిజన్ బీఆర్ఎస్ సభ్యులు అస్తపురం మారుతీ జన్మదినం సందర్భంగా కొత్తపల్లి లోని శ్రీ శివసాయి జీరియాట్రిక్ హెల్త్ కేర్ సొసైటీ వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తన జన్మదినాన్ని వృద్ధ ఆశ్రమంలో వృద్ధులతో కలిసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఫ్లెక్సీలు కట్టించి కేకులు కట్ చేసి డబ్బులు వృధా చేయడం కంటే ఇలా ప్రతి సంవత్సరం ఏదో ఒక సేవ కార్యక్రమం చేస్తూ తన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మారుతీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## శివగాన స్వరాభిషేకంలో పాల్గొనాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



**జగిత్యాల, మార్చి 5 (నినాదం న్యూస్)**
జగిత్యాల పట్టణంలోని కృష్ణా నగర్ లోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో నక్క రాజు ఆధ్వర్యంలో 24 గంటల నిర్విరామ మహాద్రుఢ సంకల్ప శివ గాన స్వరాభిషేకం కార్యక్రమానికి హాజరుకావాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం కలిసి ఆహ్వాన పత్రికను శిరిడి సాయిబాబా దేవాలయ ఆలయ కమిటీ సభ్యులు అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయిన్పల్లి ప్రశాంత్ రావు, అంకం సతీష్, గాదె తిరుమల్, నల్ల మహిపాల్ రెడ్డి,నితీష్,కడ మహేష్ ,శేఖర్ పాల్గొన్నారు.

# ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల, మార్చి 5 (నినాదం న్యూస్)**
శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా భక్తి శ్రద్ధలతో, ముందస్తు ఏర్పాట్లతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మార్చి 20 నుండి ఏప్రిల్ 01 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో మంగళవారం రోజున ధర్మపురి తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం కూడా అంతకు మించి నాణ్యమైన సేవలందిస్తూ బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించాలని అన్నారు. పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసి, మున్సిపల్, విద్యుత్, అగ్నిమాపక, పౌర సంబంధాలు, ఎండోమెంట్, గ్రామీణ మంచినీటి సరఫరా, ఇరిగేషన్, రోడ్లు భవనాలు, మత్స్య శాఖ, రెవెన్యూ, తదితర శాఖల సమన్వయ సహకారంతో బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ముందస్తు ప్రణాళికలు, ఏర్పాట్లతో విజయవంతం చేయాలని అన్నారు. ఈ సారి ఉత్సవాలకు వచ్చే భక్తులు ప్లాస్టిక్ వినియోగించకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో భక్తులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి భద్రతల పర్యవేక్షణ, క్యూలైన్ల నిర్వహణ, నిరంతర బందోబస్తు ఏర్పాటు 350 మంది పోలీస్ సిబ్బందిని నియమించడం జరుగుతుందని తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ముఖ్యంగా వేసవి కాలం సమీపిస్తున్న సందర్భంలో పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి ముందస్తు ఏర్పాట్లు, టెంట్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. శాశ్వత ప్రాతిపదికన సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. వేసవి కాలం సందర్భంగా భక్తులకు దేవాలయం, గోదావరి నదీ తీరం, కోనేరు ప్రాంతం, తదితర ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, 108 వాహనాలను అందుబాటులో ఉంచాలని స్వచ్ఛంధ సంస్థల సహకారం తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో ప్రజలు తీసుకునే జాగ్రత్తలకు సంబంధించిన సలహాలు, సూచనలు తెలిపే విధంగా ప్రచార సామగ్రిని పంపిణి చేయాలని అన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం కోసం రాష్ట్రంలోని బస్సులపై బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రచార సామాగ్రిని అంటించాలని, వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అవసరమైన బస్సులను సమకూర్చాలని తెలిపారు. ధర్మపురి పట్టణ ప్రాంతంలోని అన్ని వార్డులలో, గోదావరి పరివాహక ప్రాంతంలో, భక్తులు బస చేసే ప్రాంతాలలో శానిటేషన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని, ముఖ్య కూడళ్ళలో చలివెంద్రాలను ఏర్పాటు చేయాలని, నిరంతర పారిశుధ్య పనులు నిర్వహించడానికి మూడు షిఫ్టులలో సిబ్బందిని నియమించాలని సూచించారు. త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో విద్యుత్ సరఫరలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వేసవి కాలం దృష్ట్యా అగ్నిప్రమాదాలు జరుగకుండా, ప్రమాదాలు సంభవించినపుడు తక్షణ చర్యలు చేపట్టడానికి అగ్ని మాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. దేవాలయానికి సంబంధించిన, బ్రహ్మోత్సవాల వివరాలను ఎప్పటికప్పుడు భక్తులకు తెలిసే విధంగా వివిధ ప్రసార మాధ్యమాలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని



ఆదేశించారు. వాహనాలకు అంతరాయం కలుగకుండా రోడ్లను ఎప్పటికప్పుడు సక్రమంగా ఉంచేందుకు ఆర్.అండ్ బి శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సత్యవతి గుండం, బ్రహ్మ గుండం ప్రాంతాలలోకి భక్తులెవరు వెళ్ళకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. భక్తులు గోదావరీ నదిలో స్నానాలు ఆచరించే సమయంలో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఏర్పాట్లలో భాగంగా 50 మంది గజ ఈతగాళ్లను నిరంతర పర్యవేక్షణ చేస్తూ అందుబాటులో ఉంచాలని అన్నారు. కార్యక్రమాల నిర్వహణ, భక్తుల సౌకర్యాలకు కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, స్థానిక వ్యాపారస్తులు, దాతల సహకారంతో నిర్వహించే అన్నదాన కార్యక్రమాలను సవ్యంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళికలతో నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎస్పి రఘు చందర్, ఆలయ ఈ.ఓ. శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ రామన్న, డి.సి.ఎం.ఎస్. చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**
జిల్లాలో యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా లైన్ డిపార్ట్మెంట్ లు సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ తో కలిసి మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ(ఎన్ సి ఓ ఆర్ డి కమిటీ) జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిగా నియంత్రించే దిశగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వలస కార్మికుల ప్రాంతాల్లో తనిఖీ చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. మందు కల్లు, బెల్టు షాపులను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తిర్ణాదికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ పొలాల్లో ఎక్కడైనా గంజాయి సాగు చేస్తున్నట్లు ఉంటే పసిగట్టాలని సాగు చేసేవారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయిని మొక్కల సాగు పై నిఘా ఉంచేలా ఎ.ఈ.ఒ లను ఆదేశించాలని జిల్లా



వ్యవసాయాధికారికి సూచించారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత నషా ముక్త్ భారత్ లో భాగంగా డీ అడిక్షన్ కేంద్రాలను, కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగ నియంత్రణ లో ఉందని, అయినప్పటికీ నీ ఎప్పటికప్పుడు కళాశాలల్లో అవగాహన కల్పిస్తూ మెడికల్ షాపు, బెల్ట్ షాపు ల పై నిఘా పెడుతూ యువతకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచీత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఆర్డీవో పద్మావతి, డ్రగ్ ఇన్స్పెక్టర్ రష్మి, జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎంలో చోరికి పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

- మూడు కేసుల్లో 30 వేల నగదు రికవరీ..
- నిందితుడికి చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ఏటీఎం సెంటర్లో అమాయక ప్రజలను మోసం చేసి, వారి ఏటీఎం లను మార్చి డబ్బులను కాజేసిన గడ్డమిది రమేష్ అలియాస్ బగ్గిలి రాజు అనే వ్యక్తి ని అరెస్ట్ చేసినట్లు 1 టౌన్ ఎస్ హెచ్ వో విజయ్ బాబు మంగళవారం తెలిపారు. కామారెడ్డి జిల్లా, భిక్కనుర్ మండలం,జంగం పల్లి గ్రామానికి చెందిన గడ్డమిది రమేష్ ఇటీవల నగరంలోని వన్ టౌన్ పరిధిలోని మూడు ఏటీఎం సెంటర్లో ఈ చోరికి పాల్పడినట్లు వెల్లడించారు. డబ్బులు డ్రా చేసేందుకు ఏటీఎం సెంటర్ లను వచ్చిన అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి, వారి ఏటీఎం ను బదిలీ చేసి, వారి అకౌంట్ లో నుండి డబ్బులను దొంగలించే వాడని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. మంగళవారం ఉదయం వన్ టౌన్ పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అనుమానం వచ్చి అదుపులోకి తీసుకుని విచారించగా చోరీ కేసులు వెలుగులోకి వచ్చాయన్నారు. ముదు కేసుల్లో మొత్తం 30 వేలు నగదును రికవరీ చేసి,నిందితుడిని కొర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు విజయ్ బాబు పేర్కొన్నారు.

## మహిళల అభ్యున్నతి కోసం మోడీ ప్రభుత్వం కృషి

**కరీంనగర్, మార్చి 5 (నినాదం న్యూస్)**
కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తుందని, ముఖ్యంగా మహిళా స్వయం సహాయక బృందాలు నిలదిక్కుకునేలా అనేక కార్యక్రమాలు చేపట్టిందని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చ కార్య వర్గ సభ్యురాలు, శక్తి వందన్ స్టేట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శోభారెడ్డి తెలిపారు.మంగళవారం కరీంనగర్ బిజెపి జిల్లా కార్యాలయంలో శక్తి వందన్ ప్రోగ్రాం సన్నాక సమావేశం పార్లమెంట్ అసెంబ్లీ కన్వీనర్లతో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ,మోడీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మోడీ ప్రభుత్వం దేని అన్నారు. మహిళల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యంగా శక్తి వందన్ ప్రోగ్రాం ద్వారా మహిళలకు మరింత చేరువ



కావడానికి బిజెపి శ్రేణులంతా కృషి చేయాలన్నారు . బుధవారం రోజున ప్రధాని మోదీ ప్రత్యక్ష ప్రసారం ద్వారా, శక్తి వందన్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా వివో , సిఆర్పి ,స్వయం సహాయక బృందాల సభ్యుల ఉద్దేశించి మాట్లాడతారని తెలిపారు.ప్రతి ఒక్కరు పాల్గొనేలా బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్లు దుబాల శ్రీనివాస్, జగన్ రెడ్డి, శ్రవణ్, గౌతంరెడ్డి, పుప్పాల రఘు , కారండ్ల మధు, రాగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 19వ డివిజన్ కార్పొరేటర్ మీసాల సవిత బీజేపీ పార్టీ నుంచి సస్పెన్షన్

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 19 వ డివిజన్ బిజెపి పార్టీ కార్పొరేటర్ మిసాల సవితను పార్టి నుంచి సస్పెన్షన్ చేస్తూ జిల్లా పార్టి అధ్యక్షులు కులాచారీ దినేష్ ఒక ప్రకటనలో జారీ చేశారు. మీసాల సవిత పార్టి నియమ నిబంధనలను ఉల్లంఘించి పార్టికి వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గోని క్రమ శిక్షణ రాహిత్యానికి పాల్పడినంధుకు పార్టి ప్రాధమిక సభ్యత్వం నుంచి సస్పెండ్ చేస్తు, షోకాజ్ నోటిస్ లు జారీ చేశారు. పార్టి నుంచి సస్పెన్షన్ తక్షణమే అమలు లోకి వస్తుందని, షోకాజ్ నోటిస్ కు వారం రోజుల్లో లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని అదేశించారు.

## స్వీయ రక్షణ కార్యక్రమంలో చోటు దక్కడం గర్వంగా ఉంది

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**
స్వీయ రక్షణ కార్యక్రమంలో తమకు చోటు దక్కడం గర్వంగా ఉందని జేసీఐ ఇండియా అలుమ్ని క్లబ్ చైర్మన్ జీవీఎన్ రాజు అన్నారు. గత ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో పురస్కరించుకొని 11000 పైన మహిళలకు, విద్యార్థినులకు, మహిళా ఉద్యోగులకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు చేసుకున్నసెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమంలో జేసీఐ ఇందూర్ సభ్యులు లావణ్య , విజయానంద్ పాల్గొన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం లో తమకు అవకాశం కల్పించిన జిల్లా ప్రిన్సిపాల్ జడ్జ్ సునిత కుంచాలకి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ , ఇతర జిల్లా అధికారులకు ధన్యవాదములు తెలిపారు.

## ఎల్లమ్మగుట్ట మున్నూరుకాపు నూతన కార్యవర్గం ఎన్నిక



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**
ఎల్లమ్మ గుట్టలోని బొబ్బిలి వీధి మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం నిర్వహించారు. ఎల్లమ్మ గుట్టలోని మున్నూరు కాపు సంఘంలో నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొబ్బిలి మోహన్, ప్రధాన కార్యదర్శిగా ఉల్లెంగ నాగరాజు, కోశాధికారిగా ఎండలసురేష్, ఉపాధ్యక్షులుగా పంచ రెడ్డి సంతోష్, న్యాలం రాజు, సంయుక్త కార్యదర్శి నైనోల వెంకటేష్, మున్నూరు కాపు కుల సంఘ పెద్దలు ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కూడా పాల్గొన్నారు.

# రహదారి భద్రతా నియమాలు పక్కాగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా రహదారి భద్రతా నియమాలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారంకలెక్టరేట్ లోనీ కాన్ఫరెన్స్ హాల్లో రహదారి భద్రతపై జిల్లా ఎస్పీ రక్షితా కే మూర్తి తో కలిసి జిల్లా స్థాయి సమీక్షాసమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలు తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, లైట్లు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం వంటి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండలాలవారీగా ఎక్కడెక్కడ రోడ్లు ప్రమాదకరంగా ఉన్నాయో గుర్తించి జాబితాసమర్పించాలని ఆర్ అండ్ బీఅధికారులను ఆదేశించారు. రహదారి భద్రతా సమన్వయ కమిటీ అధికారులు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పర్యటించి ప్రమాదానికి గల కారణాలను గుర్తించి భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ప్రమాదకర స్థలాల్ని గుర్తించేందుకు వారానికి రెండు రోజులు కమిటీ సభ్యులు కేటాయించాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఆయా ప్రాంతాల్లో అవసరమైన మరమ్మతులు చేయాలన్నారు.ఇక మున్సిపాలిటీలలో మ్యాన్ హోల్స్ మూసివేయడం, ప్రయాణికులకు అంతరాయం కలిగించేలా ఉన్న పెరిగిన చెట్లను అవసరమైన మేర తొలగించి ప్రమాదాల్ని నివారించాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పార్కింగ్ కోసం స్థలాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ముఖ్యంగా వాహనదారులు అతివేగంగా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఇకపోతే ఆర్టీసీ బస్సులు రహదారి పైన కాకుండా పక్కకు నిలిపే విధంగా సిబ్బందికి సూచించాలని రవాణా అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో గతంలో కన్నా ప్రమాదాల రేటు తగ్గిందని దీనిని మరింత తగ్గించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినపుడు లైన్ డిపార్ట్మెంట్ శాఖల నుంచి రిపోర్టు



సమర్పిస్తే లోపాలను అన్వేషించి, తద్వారా రాబోయే రోజుల్లో మరిన్ని ప్రమాదాల్ని జరగకుండా అరికట్టేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ , అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, జిల్లా రోడ్లు భావనాల శాఖ కార్యనిర్వహక ఇంజనీరు దేష్యా నాయక్, పంచాయతీ రాజ్ శాఖ ఈ.ఈ. మల్లయ్య, వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ , డి.యం.ఆర్టీసి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ గ్యారెంటీ పథకాలు లబ్ది చేకూరేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల డాక్యుమెంట్ సేకరణ

**జగిత్యాల, మార్చి 5 (నినాదం న్యూస్)**
ప్రజాపాలన సేవా కేంద్రాల సాఫ్ట్ వేర్ పై జిల్లా, అడిషనల్ కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా విద్యుత్ శాఖ కార్యదర్శి, సిజిజి. హెడ్ రివ్యూ నిర్వహించారు. అర్హులందరికీ ప్రభుత్వ గ్యారెంటీ పథకాల లబ్ధి చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హెడ్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదుపై జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర తో కలిసి సమీకృత జిల్లా కలెక్టర్ భవన సముదాయం నుంచి పాల్గొన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, ప్రజాపాలన సాఫ్ట్ వేర్ ద్వారా లబ్దిదారుల వివరాల నమోదు, అర్హులకు గ్యారెంటీ పథకాలు అందేలా తీసుకోవాల్సిన




చర్యలపై విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి పలు ఆదేశాలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదేవిధంగా మున్సిపాలిటీలలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమం క్రింద క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేశామని, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ఇప్పటికే ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గృహ జ్యోతి క్రింద ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేయడం జరుగుతున్నదని, ప్రజా పాలన దరఖాస్తు సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకోని దరఖాస్తు దారులు ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా సమర్పించవచ్చని తెలిపారు. ప్రజలు తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలను తీసుకుని వచ్చి ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గృహ జ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలలో తమ అర్హతను పరిశీలించి వివరాలు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో వినియోగించే సాఫ్ట్వేర్ పనితీరును క్షేత్రస్థాయి సిబ్బందికి సంపూర్ణంగా వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంకనూ లబ్దిదారులు ఉన్నట్లయితే వారి వివరాలను సాఫ్ట్ వేర్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ గౌతమ్ రెడ్డి, డిప్యూటి సి.ఈ.ఓ. రఘువరన్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఈ.డి.యం. మమత, మునిసిపల్ కమిషనర్ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడి మృతి

**జమ్మికుంట, మార్చి 5 (నినాదం న్యూస్)**



మంగళవారం ఉదయం ఒక గుర్తుతెలియని వృద్ధుడు(65) జమ్మికుంట రైల్వే స్టేషన్లో రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు అయోధ్య స్పెషల్ ట్రైన్ ఢీకొని మృతి చెందినట్లు రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపారు. ఆతని వద్ద ఏలాంటి గుర్తింపు కార్డులు లేవని మృతుడు తెలుపు ఫుల్ షర్ట్ దానిపై నలుపు లైట్ బ్రౌన్ రంగు నిలువు గీతల డిజైన్ ఉందని, బ్లూ గీతల లుంగీ ధరించి ఉన్నాడని తెలిపారు. శవాన్ని జమ్మికుంట గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ రూములో భద్రపరిచినట్లు తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి.తిరుపతి తెలిపారు.ఎవరికైనా ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నంబర్లు 9949304574, 8712658604 కి తెలుపాలని కోరారు.

## మహా శివరాత్రికి ముమ్మర ఏర్పాట్లు



**వెల్గటూర్, మార్చి 5 (నినాదం న్యూస్)**
మహాశివరాత్రి పర్వదినానికి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటిలింగాల కోటేశ్వర ఆలయం ముస్తాబైంది. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం అన్ని వసతులు కల్పించేందుకు వివిధ శాఖల అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు నీడ కోసం చలవ పందిళ్లు,మహిళా భక్తులు బట్టలు మార్చుకునేందుకు తాత్కాలిక గదులను ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.సీఐ రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ఉమా సాగర్ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. గోదావరి నది వద్ద గజ ఈతగాల్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టనున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీప కాంతులతో శోభాయమానంగా అలంకరించనున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి,ఎంఆర్ఓ శేఖర్,ఈవో కాంతారావు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పదిరే నారాయణరావు,పంచాయతీ సెక్రటరీ కరుణాకర్, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శైలేందర్ రెడ్డి, మురళి,సందీప్ రెడ్డి,మంజుల, గండ్ర శ్రీకాంత్ రావు,రమేష్,తిరుపతి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

**కరీంనగర్, మార్చి 5 (నినాదం న్యూస్)**
ఈ నెల 12వ తేదీన ప్రారంభం కానున్న 30 రోజుల పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచించిన విధముగా రంజాన్ పండుగ ఏర్పాట్లు పకడ్బందిగా చేయాలని కోరుతూ, నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనార్టి డిపార్ట్మెంట్ చైర్మన్ మహ్మద్ తాజొద్దీన్ ఆధ్వర్యంలో పలువురు మైనారిటీ నేతలతో కలిసి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. కరీంనగర్ పట్టణంతో పాటు జిల్లాలోని 4 మున్సిపాలిటిలు, 16 మండలాల పరిధిలోని మజీద్ లకు శానిటేషన్, వాటర్, కరెంట్ సప్లై, రాత్రివేలల్లో తగిన పోలీస్ భద్రత కల్పించాలని ఈద్గాలు, ఖబ్రస్తాన్ లను శుభ్రం చేయించగలరని జిల్లా కాంగ్రెస్ మైనార్టి సేల్ పక్షాన కోరినారు. నగరంలో 30 రోజులు పండ్ల దుకాణాలకు, హోటలు, ఫుట్పాత్ మీద వ్యాపారం చేసుకునే విధంగా చిరు వ్యాపారులకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సహకరించాలని, నమాజ్ ప్రార్థన సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు తరాబి నమాజ్ ప్రత్యేక సమాజ్ వెల్లేవారికి అసాంఘిక శక్తుల నుండి ఎలాంటి



అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగిన పోలీస్ భద్రత కల్పించాలని కలెక్టర్‌కి అందజేసిన లేఖ ద్వారా కోరినారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కాంగ్రెస్ నాయకులు లయీక్ ఖాద్రి, ఖాజా ఖాన్, జమీల్ అహ్మద్, మహమ్మద్ అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్
- రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు
- గడిచిన నెల రోజులో మద్యం సేవించి వాహనలు నడిపిన 956 మంది పై కేస్ లు నమోదు

**జగిత్యాల, మార్చి 5 (నినాదం న్యూస్)**



గడిచిన నెల రోజులో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 956 మంది వ్యక్తులకు పట్టుకోవడం జరిగింది అని ఇందులో 233 మంది వ్యక్తులకు కోర్టు ద్వారా రూ.198400 రూపాయల జరిమానలు విధించడం జరిగిందిని ఎస్పీ సంప్రీత్ సింగ్ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304-%××% కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహించాలని హెచ్చరించారు. వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## విద్యార్థినులు స్వయం శక్తితో సాధించాలి

- జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన రావు




**జమ్మికుంట, మార్చి 5 (నినాదం న్యూస్)**
ప్రస్తుత కాలంలో విద్యార్థినులు అన్ని రంగాలలో ప్రతిభ సాధించి స్వయంశక్తి వంతులుగా ఎదుగాలని జిల్లా విద్యాశాఖాధికారి సి హెచ్ఎస్వి జనార్ధన రావు ఉద్బోధించారు. స్థానిక ఘన్ముక్ల మోడల్ స్కూల్ లో మంగళవారం రోజున గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ ను ప్రారంభించి విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థినులు సమాజం నుండి ఎదురవుతున్న ఇబ్బందులను ఎదుర్కొనేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, చట్టపరంగా వారికున్న హక్కులు గూర్చి అవగాహన కలిగి ఉండాలని, ఆర్థిక స్వావలంబన సాధించాలని, అవసరం అయినప్పుడు పెద్దలు, అధికారుల సాయం తీసుకోవాలని, తమ ఇంట్లో ఉండే మహిళలకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. శారీరక, మానసిక ఆరోగ్యంపై దృష్టి వహించాలని, అందివచ్చిన అవకాశాలు ఉపయోగించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతీ శుక్రవారం నిర్వహిస్తున్న స్నేహిత కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రానున్న పరీక్షలకు ఏకాగ్రతతో ఒత్తిడికి గురికాకుండా సిద్దం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ వేణు గోపాల రెడ్డి, ఉపాధ్యాయులు హాఫీజుద్దిన్, శ్రీదేవి, శిరీష, అమతుల్ అయేషా పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు

- ప్రారంభించిన టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభు

జమ్మికుంట, మార్చి 5 (నినాదం న్యూస్)
బాలవికాస సభ్యులలో కుట్టు మిషన్ వచ్చిన వారిలో ప్రత్యేక శిక్షణ ద్వారా మరిన్ని మెలుకువలు నేర్పడం కోసం మంగళవారం యూనియన్ బ్యాంక్ పైన టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రిబ్బన్ కట్ చేసి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోనీ జమ్మికుంట వీణవంక ఇల్లంతకుంట మండలాలలో బాలవికాస సంస్థ సభ్యురాళ్లకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా 15 మంది మహిళలకు కుట్టు మిషన్ వచ్చిన వారిని ఎంపిక చేసి 42 వేల రూపాయల విలువ చేసే కుట్టు మిషన్ ఒక్కొక్క సభ్యురాలు 15 వేల రూపాయలు బాల వికాస సంస్థ ద్వారా చెల్లిస్తే, మిగతా 27 వేల రూపాయలు ఉషా కంపెనీ సహకారంతో లబ్దదారులకు అందజేసి శిక్షణను ప్రారంబిచారు. ఇట్టి శిక్షణ 21 రోజుల పాటు ఉంటుందని బాల వికాస సంస్థ ఫీల్డ్ కో ఆర్డినేటర్ అమూల్య తెలిపారు. ఈ సందర్భంగా అంబాల ప్రభు కుట్టుమిషన్ నేర్చుకునే బాల వికాస సంస్థ సభ్యులందరూ ఉచిత శిక్షణను వినియోగించుకొని నేటి సమాజానికి అనుగుణంగా మెలుకుల నేర్చుకుని



ఆర్థిక అభివృద్ధి చెందుతూ సమాజంలో ఆదర్శంగా నిలవాలి కోరారు. అదే విధంగా బాల వికాస సంస్థ ఎన్ని సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని, అందరు బాల వికాస సంస్థ ను ఆదరిస్తూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల వికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, ఇన్స్ట్రక్టర్ లావణ్యకు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు వాసాల రామస్వామి

**జమ్మికుంట, మార్చి 5 (నినాదం న్యూస్)**
బీఎస్పీ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఎస్పీ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు వాసాల రామస్వామి అన్నారు. బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వాసాల రామస్వామి ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట పట్టణంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ



ఎంపీ అభ్యర్థిని గెలిపించుట కొరకు ఎన్నికల్లో అనుసరించే విధి విధానాల గురించి చర్చ చేసుకొని గ్రామస్థాయిలో బూతు స్థాయిలో క్యాడర్ను ప్రతిష్ట పరుస్తూ ముందుకెళ్లాలని పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని చర్చించుకున్నట్లు తెలిపారు.అలాగే ఈ సమావేశంలో నూతనంగా అసెంబ్లీ కార్యదర్శిగా హుజురాబాద్ మండల ఇన్చార్జిగా రామ్ శ్రీనివాస్ ను అసెంబ్లీ ఈసీ మెంబర్ గా రాచపల్లి రమేష్ ను నియమించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య జిల్లా అధ్యక్షులు మేకల రవీందర్ అసెంబ్లీ ఇన్చార్జీలు మారేపల్లి మొగులయ్య పల్లె ప్రశాంత్ గౌడ్ దొడ్డే శ్రీనివాస్ జిల్లా ఈసీ మెంబర్ పూలాల నరేష్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు మంద సమ్మయ్య అసెంబ్లీ పరిధిలో ఉన్న ఐదు మండలాల అధ్యక్షులు పంజాల దిలీప్ గౌడ్ కొంగుల కుమార్ యాదవ్ మౌటం అనిల్ ముదిరాజ్ గిన్నారపు మహేందర్ మంద శివశంకర్ పట్టణ నాయకులు మొలుగూరి శ్రీనివాస్ మారేపల్లి అజయ్ కుమార్ రేణిగుంట్ల రంజిత్ ఖండే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ టికెట్ కేటాయింపుపై హర్షం



**వెల్గటూర్, మార్చి 5 (నినాదం న్యూస్)**
పెద్దపల్లి పార్లమెంట్ తెరాస పార్టీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ పేరు ప్రకటించడంతో మండల తెరాస శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.తెరాస అధినేత కేసీఆర్ పెద్దపల్లి ఎంపీ టికెట్ కొప్పుల ఈశ్వర్ కు కేటాయించారు.సింగరేణి ప్రాంతానికి చెందిన వ్యక్తి,ధర్మపురి మాజీ శాసన సభ్యులు, మంత్రి గా బాధ్యతలు చేపట్టిన వ్యక్తి కావడంతో ఎంపీ స్థానం కైవసం చేసుకోవడానికి బారాసా పట్టుదలగా ఉంది.కొప్పుల ఈశ్వర్ టికెట్ పై మండల తెరాస నాయకులు సంబరాలు జరుపుకున్నారు.అంబేద్కర్ కూడలి వద్ద బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓబులేశ్వర్ అఖండ మెజారిటీతో గెలుస్తాడని విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామ్ చందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,నాయకులు తిరుపతి, రత్నాకర్,సురేష్,లింగన్న,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతినగర్‌లో నాగదేవత ప్రతిష్ట కార్యక్రమం

- హాజరైన వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్



**కరీంనగర్, మార్చి 5 (నినాదం న్యూస్)**
చింతకుంట గ్రామం ప్రగతి నగర్ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో గత మూడు రోజుల నుంచి నాగదేవత ప్రతిష్టాపన కార్యక్రమం ఈరోజు నాగదేవత ప్రతిష్టపణ కార్యక్రమం ఫల పంచామృతాభిషేకం పండితులు శ్రీమతి వంశీకృష్ణ చారి దేవసాని విజేత హనుమంత్ రెడ్డి దంపతుల సహకారంతో వారి ఆధ్వర్యంలో శ్రీ నాగదేవత ప్రతిష్టాపన కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కంకణాల అనిల్ కుమార్ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ మహిళ కార్యవర్గం మాధవి, లక్ష్మీ ప్రగతినగర్ కాలనీవాసులు విగ్రహ దాత కుటుంబ సభ్యులు. పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# పోరాటయోధుడు సీపీఐ నేత బుర్ర కొండయ్య గౌడ్

**కరీంనగర్, మార్చి 5 (నినాదం న్యూస్)**
పేద బీద వర్గాల కోసం జీవితాంతం పోరాటం చేసిన సిపిఐ నేత బుర్ర కొండయ్య గౌడ్ 86 సోమవారం తెల్లవారుజామున పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని తమ స్వగృహంలో కన్నుమూశారు. ఎర్రజెండా అంటే గుర్తుకు వచ్చేది బుర్ర కొండయ్య గౌడ్. ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బుర్ర కొండయ్య చిన్ననాటి నుండి సిపిఐ పార్టీ కార్యకర్తగా ఉంటూ జిల్లా,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వివిధ హోదాల్లో పనిచేశాడు. ఎలిగేడు లో దేశాయ్ భూములను ఎస్సీలకు పంచడంలో అలుపెరగని పోరాటం చేసి విజయం సాధించారు.అప్పటినుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడ భూ పోరాటం జరిగిన బుర్ర కొండయ్య తన మార్కు పోరాటాన్ని చూపించేవారు. గీత కార్మికుల సంక్షేమం కోసం గౌడ జన హక్కుల పోరాట సమితిని స్థాపించి రాష్ట్ర అధ్యక్షుడిగా గీత కార్మికుల సంక్షేమం కోసం పాటుపడ్డాడు.




గీత కార్మికుల కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయడం వెనక కొండయ్య గౌడ్ కృషి ఎంతో ఉంది.ప్రజా పోరాటాల్లో భాగంగా సుల్తానాబాద్ లో జరిగిన ఒక ఆందోళన కార్యక్రమంలో ఆయన పోలీసు లాఠీ దెబ్బలు తినాల్సి వచ్చింది. ఈ సంఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలం సృష్టించింది. ఇందుర్తి ఎమ్మెల్యే గా పలు పర్యాయాలు పనిచేసిన దేశిని చిన్న మల్లయ్య, నల్గొండ ఎంపీగా సేవలందించిన ధర్మ బిక్షం సహచరుడిగా సిపిఐ అనుబంధ గీతా పనివారల సంఘంలో క్రియాశీల పాత్ర పో సించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసి గౌడలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందేందుకు కృషి చేశారన్నారు. కొండయ్యగౌడ్ పార్టీలో, ప్రజా పోరాటంలో పాలుపంచుకున్నాడని ఎలిగేడు ప్రాంతంలో ఎంతోమంది కార్యకర్తలను తయారుచేసిన మహనీయుడు అని కొనియాడారు. బుర్ర కొండయ్య గౌడ్‌కి ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించిన వారిలో సిపిఐ నాయకులు తాళ్లపల్లి లక్ష్మణ్,బోయిని అశోక్, జాగిరి సత్యనారాయణ గౌడ్, పైడిపల్లి రాజు గౌడ్, చంద్రమౌళి, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అవని

# గ్లోయింగ్ స్కిన్ పొందడానికి

సహజ గ్లో ఆరోగ్యకరమైన చర్మం యొక్క ముఖ్యమైన సూచిక. అయినప్పటికీ, బిజీ జీవనశైలి, కఠినమైన పని షెడ్యూల్‌లు, తగినంత నిద్ర లేకపోవడం, సరైన ఆహారం, కాలుష్యం మరియు హానికరమైన సూర్యకాంతి వంటి అంశాలు మీ చర్మాన్ని డల్ మరియు డ్రైగా మార్చగలవు. ఇవన్నీ మీ జీవితంలో భాగమే. మీరు వాటిని దాటవేయలేరు. అయితే, అలోవెరా జెల్ మరియు కొబ్బరి నూనె వంటి ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల మీ చర్మాన్ని అన్ని సీజన్లలో మరియు వాతావరణంలో మెరుస్తూ ఉంటుంది. కలబంద వివిధ చర్మ సమస్యలకు సహజ నివారణ. అలాగే కొబ్బరి నూనె చర్మ ఆరోగ్యానికి అవసరమైన సంతృప్త కొవ్వుల యొక్క అద్భుతమైన సహజ మూలం. కలిసి ఉపయోగించినప్పుడు, అవి హైడ్రేటింగ్ శక్తి. ఈ రెండు స్కిన్ కేర్ కాంపోనెంట్స్ మెరిసే చర్మాన్ని పొందడానికి మీకు ఎలా సహాయపడతాయో ఈ కథనంలో తెలుసుకోండి. కలబంద అలోవెరా, సాధారణంగా ఇంట్లో పెరిగే మొక్కగా, చర్మ సంరక్షణ మరియు జుట్టు సంరక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కలబంద అన్ని చర్మ సమస్యలను ఎండిపోకుండా సహజంగా నయం చేయడమే కాకుండా, మీకు శుభ్రమైన మరియు స్పష్టమైన చర్మాన్ని అందిస్తుంది. అలోవెరా జెల్ అనేది మొక్క ఆకుల లోపల కనిపించే స్పష్టమైన జెల్ లాంటి ద్రవం, ఇందులో విటమిన్లు, ఎంజైమ్‌లు, మినరల్స్, కార్బోహైడ్రేట్లు, లిగ్నిన్, సపోనిన్లు, సాలిసిలిక్ యాసిడ్‌లు మరియు అమైనో ఆమ్లాలు వంటి 75 క్రియాశీల పదార్థాలు ఉంటాయి. కాక్టస్ యొక్క కొన్ని చర్మ ప్రయోజనాలను చూద్దాం. సహజ మాయిశ్చరైజర్ కాక్టస్ ఒక సహజ మాయిశ్చరైజర్. ఇది కాంతి మరియు కొవ్వు రహితంగా ఉంటుంది. దీని స్లిమ్ స్ట్రక్చర్ చర్మ కణాలలోకి చొచ్చుకుపోతుంది మరియు పొడి చర్మాన్ని లోపలి నుండి తేమ చేస్తుంది. ఇది మీ చర్మాన్ని మృదువుగా మరియు తేమగా మారుస్తుంది. అదే సమయంలో పొడి మరియు హార్డ్ పాచెస్ పరిగణిస్తుంది. అలోవెరా చర్మంలో తేమను నిలుపుకోవడమే కాకుండా, జిగురుగా కూడా పనిచేస్తుంది. అందువలన చర్మ కణాల పై పొర కలిసి ఉంటుంది. ఫలితంగా మృదువైన మెరిసే చర్మం లభిస్తుంది. సున్నితమైన మరియు జిడ్డుగల చర్మం ఉన్నవారికి ఇది అద్భుతమైన మాయిశ్చరైజర్‌గా నిరూపించబడింది. మీరు పొడి శీతాకాలపు నెలలు లేదా వేసవిలో తేలికపాటి మాయిశ్చరైజర్ కోసం చూస్తున్నట్లయితే, కలబంద మీకు గొప్ప ఎంపిక. సన్ బర్న్ నుండి ఉపశమనం కలిగిస్తుంది కలబందను "బర్నింగ్ ప్లాంట్" అని కూడా అంటారు. ఎందుకంటే ఇది సూర్యరశ్మిని గ్రహించగలదు. కలబంద దాని శోథ నిరోధక మరియు ప్రశాంతత లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కాక్టస్‌లో పాలీశాకరైడ్‌లు ఉంటాయి. ఇది చర్మ పునరుత్పత్తికి మరియు కొత్త చర్మ కణాల ఏర్పాటులో సహాయపడుతుంది. ఇందులో కార్బాక్సిపెప్టిడేస్ అనే పెయిన్ కిల్లర్ కూడా ఉంటుంది. మనం కాక్టస్‌ను ఉపయోగించినప్పుడు ఇది మనకు ఆహ్లాదకరమైన అనుభూతిని ఇస్తుంది.





# జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా పెరగాలంటే

***ఒత్తైన, పట్టులాంటి, పొడవాటి జుట్టు కావాలని ప్రతి ఒక్క అమ్మాయి కోరుకుంటుంది. దీని కోసం రకరకాల నూనెలు, ప్యాక్‌లు, ట్రీట్మెంట్‌లు ట్రై చేస్తూ ఉంటారు. అయితే ఈ రోజుల్లో లైఫ్‌స్టైల్ మార్పులు, ఒత్తిడి, కాలుష్యం వంటి కారణాల వల్ల.. హెయిల్ ఫాల్ సమస్య ఎక్కువైంది. హెయిర్ ఫాల్ కంట్రోల్ చేయడానికి, జుట్టు ఒత్తుగా పెరగడానికి కొన్ని న్యాచురల్ ప్యాక్స్ సహాయపడతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.***



### కొబ్బరినూనె, కొబ్బరిపాల మాస్క్..

ఒక గిన్నెలో బాగా పండిన అరటిపండు, కొబ్బరినూనె వేసుకొని, మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్ర మాన్ని విడిగా ఒక గిన్నెలోకి తీసుకొని అందులో కొద్దిగా కొబ్బరిపాలు వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని కురులకు బాగా పట్టించి చేతివేళ్లతో కుదుళ్ల వద్ద మర్దన చేయాలి.
20 నుంచి 30 నిమిషాలు ఆరనిచ్చి.. తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండుసార్లు వేస్తే.. జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా ఎదగడమే కాదు.. పట్టులా మృదువుగా మారుతుంది.





**అవిసె గింజలతో..** రెండు స్పూన్ల అవిసె గింజల్లో ఒకటిన్నర కప్పు నీళ్లు వేసి మరిగించాలి. నీళ్లు సగానికి రాగానే స్టౌ మీద నుంచి దించి చల్లారనివ్వాలి. చల్లారిన పుడు ఆ నీరు జెల్‌లా మారడం గమనించవచ్చు. ఇప్పుడు ఒక పల్చటి శుభ్రమైన క్లాత్ తీసుకొని, జెల్ నుంచి అవిసె గింజలను వడగట్టాలి. ఇలా వడగట్టిన జెల్‌కి ఐదు టీస్పూన్‌ల కొబ్బరి నూనెను చేర్చాలి. హెయిర్ ప్యాక్ వేసుకునే ముందు జుట్టు శుభ్రంగా, పొడిగా ఉండాలి. జుట్టుని సన్నని పాయలుగా విడదీస్తూ, హెయిర్ ప్యాక్ కోసం తయారు చేసుకున్న జెల్‌ని కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. నెమ్మదిగా మునివేళ్లతో ఒక పది నిమిషాల పాటు కుదుళ్లను మసాజ్ చేసి, గంటపాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోవాలి. అవిసె గింజల్లో కొవ్వులు జుట్టుక పోషణ అందించి.. దృఢంగా మారుస్తాయి.

### కొబ్బరి నూనె గుడ్డు..

కొబ్బరినూనెలో కోడిగుడ్డులోని పచ్చసొన, చెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో కాస్త ఎసెన్షియల్ ఆయిల్ కూడా వేసుకోవచ్చు. ఈ మాస్క్‌ను హెయిర్‌కు ప్యాక్‌లా వేసి ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. జుట్టు ఆరోగ్యంగా ఎదుగుతుంది.

### కలబంద, కొబ్బరినూనె..

కలబంద గుజ్జు, కొబ్బరినూనె చెంచా చొప్పున తీసుకొని బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ మిశ్రమం జుట్టుకు పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో జుట్టు శుభ్రం చేసుకోవాలి.

### మెంతుల ప్యాక్..

మెంతుల జుట్టుకు పోషణ అందిస్తాయి. మెంతులను పెరుగుతో కలిపి నానబెట్టాలి. రెండు గంటల సమయం తరవాత వాటిని పేస్టులా చేసుకొని జుట్టుకు ప్యాక్‌లా వేయాలి. దీన్ని అరగంట పాటు ఆరనిచ్చి.. మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.



**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

మార్కెట్

## రైలు ప్రయాణంలోనూ ఇష్టమైన భోజనం చేయొచ్చు ఇలా..!




మీరు రైలులో ప్రయాణిస్తున్నారా.. సకాలంలో భోజనం చేయడానికి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఫుడ్ డెలివరీ యాప్‌ల్లో ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తే చాలు మనకు ఇష్టమైన, నచ్చిన ఆహారం అందుబాటులోకి వస్తుంది. అందుకోసం 'స్విగ్గీ', ఐఆర్సీటీసీ మధ్య మంగళవారం అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ నెల 12 నుంచి ఈ సేవలు ఎంపిక చేసిన రైల్వే స్టేషన్లలో అందుబాటులో ఉంటాయి. ముందు విశాఖపట్నం, విజయవాడ, భువనేశ్వర్, బెంగళూరు స్టేషన్లలో ఈ సేవలు ప్రారంభం అవుతాయి. రైలులో ప్రయాణిస్తున్నప్పుడు స్విగ్గీలో ఫుడ్ ఆర్డర్ చేయాలంటే ఐఆర్సీటీసీ యాప్ లో బుక్ చేయాలి. అందులో పీఎన్‌ఆర్ నంబర్ నమోదు చేసి, మీకు నచ్చిన ఆహారం, కావాల్సిన స్టేషన్ పేరు నమోదు చేస్తే చాలు.. సకాలంలో మీకు ఫుడ్ డెలివరీ అవుతుంది. స్విగ్గీతో భాగస్వామ్యం వల్ల ప్రయాణికులు మరింత మధురానుభూతి పొందుతారని ఐఆర్సీటీసీ ఎండీ సంజయ్ కుమార్ తెలిపారు. ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తుందని భావిస్తున్నట్లు స్విగ్గీ సీఈఓ రోహిత్ కపూర్ చెప్పారు. మున్ముందు మరో 59 రైల్వే స్టేషన్ల పరిధిలో ఈ సేవలను స్విగ్గీ అందుబాటులోకి తేనున్నది.

## దేశీయ మార్కెట్లోకి నథింగ్ ఫోన్ 2ఏ...




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ నథింగ్ తన నథింగ్ ఫోన్ 2ఏ ఫోన్‌ను భారత్ మార్కెట్లో మంగళవారం ఆవిష్కరించింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7200 ప్రో ఎస్వోసీ చిప్‌సెట్, 120 హెర్ట్జ్ అడాప్టివ్ రీఫ్రెష్ రేట్‌తోపాటు అమోలెడ్ డిస్‌ప్లే, డ్యుయల్ 50-మెగా పిక్సెల్ కెమెరాలతో వస్తున్నది. నథింగ్ ఫోన్ 2ఏ ఫోన్ 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ ఫోన్ రూ.23,999, 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.25,999, 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ రూ.27,999లకు లభిస్తాయి. వైట్, బ్లాక్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. ఈ నెల 12 నుంచి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్ కార్ట్ ద్వారా విక్రయాలు ప్రారంభం అవుతాయి. స్పెషల్ లాంచింగ్ ఆఫర్‌గా ఫ్లిప్‌కార్ట్ ద్వారా బుక్ చేసుకున్న వారికి నథింగ్ ఫోన్ 2ఏ ఫోన్ మీద మార్చి 12న బుక్ చేసుకున్న రూ.19,999లకే సొంతం చేసుకోవచ్చు నథింగ్ ఫోన్ 2ఏ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ నథింగ్ ఓఎస్ 2.5 వర్షన్‌పై పని చేస్తుంది. మూడేండ్ల పాటు ఆండ్రాయిడ్, నాలుగేండ్ల పాటు సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది. 6.7 అంగుళాల ఫుల్ హెచ్డీం (1080ఐ2412 పిక్సెల్స్) అమోలెడ్ డిస్ ప్లే విత్ 30-120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటుంది. 394 పీపీఐ పిక్సెల్ డెన్సిటీ, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 5 ప్రొటెక్షన్ కలిగి ఉంటుంది. 1300 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, హెచ్‌డీఆర్ 10ం, 240 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్ ఉంటాయి. ఒక్టాకోర్ 4ఎన్ఎం మీడియాటెక్ డైమెన్సిటీ 7200 ప్రో ఎస్వోసీ చిప్ సెట్ ఉంటాయి. రెండు 50-మెగా పిక్సెల్ సెన్సర్‌లతో కూడిన డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ మద్దతు, ఎలక్ట్రానిక్ ఇమేజ్ స్టెబిలైజేషన్ తోపాటు 50 -మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, సెకండరీ 50-మెగా పిక్సెల్ ఆల్ట్రా వైడ్ యాంగిల్ సెన్సర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంటుంది. నథింగ్ ఫోన్ 2ఏ ఫోన్ 256 జీబీ ఇన్ బిల్ట్ స్టోరేజీ కెపాసిటీ కలిగి ఉంటుంది. 5జీ, 4జీ ఎల్టీఈ, వై-ఫై6, వై-ఫై 6 డైరెక్ట్, బ్లూటూత్ 5.3, ఎన్ఎఫ్‌సీ, జీపీఎస్, క్యూజడ్ఎస్ఎస్, 360 డిగ్రీ యాంటెనా, యూఎస్బీ టైప్ సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. బయో మెట్రిక్ అథంటికేషన్ కోసం ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్, యాక్సెలరోమీటర్, ఎలక్ట్రానిక్ కంపాస్, గైరో స్కోప్, యాంబియెంట్ లైట్ సెన్సర్, ప్రాగ్జిమిటీ సెన్సర్ ఉంటాయి. హై డెఫినేషన్ మైక్రో ఫోన్స్, డ్యుయల్ స్టీరియో స్పీకర్లు ఉంటాయి. 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో పని చేస్తుంది. సింగిల్ చార్జింగ్ రెండు రోజుల వరకూ బ్యాటరీ లైఫ్ ఉంటది. 23 నిమిషాల్లో 50 శాతం, 59 నిమిషాల్లో 100 శాతం చార్జింగ్ అవుతుంది.

## రికార్డు స్థాయికి బంగారం ధర..! : తొలిసారిగా రూ.65వేల మార్క్‌ను దాటిన పసిడి..!

దేశంలో బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. తొలిసారిగా తులం రూ.65వేలకు పెరిగింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఈ ఏడాది జూన్‌లో తగ్గించనుందన్న ఊహాగానాల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర భారీగా పెరిగింది. ఈ క్రమంలో దేశీయ మార్కెట్‌లోనూ బంగారం ధర పెరుగుతుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. మంగళవారం బులియన్ మార్కెట్‌లో రూ.800 పెరిగి తులం బంగారం రూ.65వేలకు పెరిగి.. రికార్డు స్థాయికి చేరింది. గత ట్రేడింగ్ సెషన్‌లో బంగారం రూ.64,200 వద్ద ముగిసింది. మరో వైపు వెండి సైతం రూ.900 వరకు పెరిగి కిలోకు రూ.74,900కు ఎగిసింది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్‌పై తులానికి రూ.800 పెరిగి రూ.65వేల వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరుందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ (కమోడిటీస్) సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో కామెక్స్‌లో గోల్డ్ స్పాట్ ధర ఔన్స్‌కు 2110 డాలర్లకు చేరింది. గత మూడురోజుల్లోనే ఎంసీఎక్స్‌లో బంగారం ధర రూ.2400 వరకు పెరిగింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన వీపీ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ యూఎస్‌లో పారిశ్రామిక, నిర్మాణ వ్యయం తగ్గడంతో పాటు ద్రవ్యోల్బణంపై ఒత్తిడి తగ్గించడంతో బంగారం ధరలు పెరిగాయన్నారు. అంతే కాకుండా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తలు సైతం బంగారం ధరల పెరుగుదలకు దారితీశాయన్నారు. మరో వైపు మార్కెట్‌లో వెండి ధర ఔన్స్‌కు 23.88 డాలర్లు పెరిగింది. క్రితం సెషన్‌లో వెండి ఔన్స్‌కు 23.09 డాలర్ల వద్ద కొనసాగింది. ఓవర్సీస్ మార్కెట్‌లో డాలర్ స్థిరంగా ఉన్నప్పటికీ.. బంగారం, వెండి ధరలు మెరుగ య్యాయని.. రెండు సానుకూలంగా ట్రేడవుతున్నాయని జేఎం ఫైనాన్షియల్ వైస్ ప్రెసిడెంట్ ప్రణబ్ మెర్ పేర్కొన్నారు. యూఎస్ ఫెడరల్ వడ్డీ రేట్ల తగ్గింపు ఊహాగానాల మధ్య పెట్టుబడిదారులు బంగారంలో పెట్టుబడులను సురక్షితమైనవి భావిస్తున్నారు. ఈ క్రమంలో బంగారానికి డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం రూ.60,150 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.65,620 పలుకుతున్నది. ముంబయిలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.59,450 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.64,850కి చేరింది. ఢిల్లీలో రూ.59,600 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.65వేలకు పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల పుత్తడి రూ.59,450 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.64,850కి చేరింది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.78,200 పలుకుతున్నది.

### భారత్ మార్కెట్లోకి హ్యుండాయ్ వెన్యూ

## ఎగ్జిక్యూటివ్ టర్బో.. ఇవీ డిటైల్స్..!



దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా తన వెన్యూ న్యూ వేరియంట్ 'ఎగ్జిక్యూటివ్ టర్బో' భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.9.99 లక్షలు (ఎక్స్ షోరూమ్)గా నిర్ణయించారు. ఈ కారు మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్‌లో మాత్రమే లభిస్తుంది. దీంతోపాటు అప్ డేటెడ్ హ్యుండాయ్ వెన్యూ ఎస్ (ఓ) టర్బో మోడల్ కారులో మరిన్ని సౌకర్యవంతమైన ఫీచర్లు ఉన్నాయి. ఈ కారు మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ధర రూ.10.75 లక్షలు (ఎక్స్ షోరూమ్), 7-స్పీడ్ డీసీటీ వేరియంట్ రూ.11.86 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. హ్యుండాయ్ వెన్యూ ఎగ్జిక్యూటివ్ టర్బో ట్రిమ్ 16-అంగుళాల డ్యుయల్ టోన్ స్టైలేజ్డ్ వీల్స్, గ్రిల్లెపై డార్క్ క్రోమ్, రూఫ్ రెయిల్స్, షార్క్ ఫిన్ ఆంటేనా, టెయిల్ గేట్‌పై ఎగ్జిక్యూటివ్ ఎంబ్లమ్, ఇంటీరియర్‌గా ఫ్రంట్ సెంటర్ ఆర్మ్ రెస్ట్ విత్ స్టోరేజీ, 2-స్టెప్ రేర్ రీసైక్లింగ్ సీట్లు, 60:40 స్ప్లిట్ సీట్లు, ప్రయాణికులందరికీ అడ్జస్టబుల్ హెడ్ రెస్ట్స్ ఉంటాయి. వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో అండ్ ఆపిల్ కార్ ప్లేతోపాటు 8- అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, వాయిస్ రికగ్నిషన్, డ్రైవర్ కోసం టీఎఫ్‌టీతోపాటు డిజిటల్ క్లస్టర్ ఫీచర్లు ఉంటాయి. సేఫ్టీ కోసం 6-ఎయిర్ బ్యాగ్స్, సీట్ బెల్ట్ రిమైండర్లతోపాటు 3-పాయింట్ సీట్ బెల్టులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, వెహికల్ స్టెబిలిటీ మేనేజ్మెంట్, హిల్ అసిస్ట్ కంట్రోల్, ఆటోమేటిక్ హెడ్ ల్యాంప్స్, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్ తదితర ఫీచర్లు ఉంటాయి. హ్యుండాయ్ వెన్యూ ఎగ్జిక్యూటివ్ టర్బో వేరియంట్ 1.0-లీటర్ల త్రీ సిలిండర్ టర్బో చార్జ్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 6000 ఆర్పీఎం వద్ద గరిష్టంగా 118 బీహెచ్పీ విద్యుత్, 1500-4000 ఆర్పీఎం వద్ద 172 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఎగ్జిక్యూటివ్ టర్బో వేరియంట్ 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్?మిషన్ ఆప్షన్‌తో వస్తుంది. ఫ్యుయల్ ఎఫిషియెన్సీ పెంచేందుకు ఐడిల్ స్టార్ట్ లేదా స్టాప్ సిస్టమ్ ఉంటుంది. హ్యుండాయ్ అప్ డేటెడ్ వెన్యూ ఎస్ (ఓ) టర్బో వేరియంట్ కారు ఎలక్ట్రిక్ సన్ రూఫ్, ప్యాసింజర్ లేదా డ్రైవర్ కోసం మ్యాప్ ల్యాంప్స్, 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 7-స్పీడ్ డ్యుయల్ క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లతో వస్తుంది.

# ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగేలా పనిచేయాలి

• **రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు**




**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**
రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్క అధికారి బాధ్యతతో పని చేయాలని,అదేవిధంగా ఎన్నికల నియమావళిపై అదికారులు,సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాసులు సూచించారు.మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల పరిధిలోని రెవిన్యూ,ఎక్సైజ్,రవాణా శాఖల అధికారులు,పోలీస్ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ముందస్తు చర్యల్లో భాగంగా నియోజకవర్గాల వారిగా సరిహద్దు వివరాలు,చెక్ పోస్ట్ ల ఏర్పాటు,క్రిటికల్ పోలింగ్ స్టేషన్,నార్మల్ పోలింగ్ స్టేషన్ ల పై,ఎల్ డబ్ల్యూ ఈ ప్రభావిత ప్రాంతం పోలింగ్ స్టేషన్ ల వద్ద భద్రత,రూట్ మొబైల్ టీమ్స్,బందోబస్త్,ఎస్ ఎస్ టి టీమ్స్,ఫ్లైయింగ్ స్క్వాడ్స్ నిత్యం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా పోలింగ్ ముందు రోజు,పోలింగ్ రోజు తరువాత ఈవిఎం ల భద్రత,ఈవిఎం స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత ఇతర ప్రభుత్వశాఖలకు సంబందించిన అధికారులు విధులపై సమన్వయంగా పనిచేయాలని సూచించారు.లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీసు సిబ్బంది ఎన్నికల సంఘం నియంత్రణలో,పర్యవేక్షణ,క్రమశిక్షణకు లోబడి పనిచేయాలని సూచించారు.ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు ప్రకారం ఎన్నికలు ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని,ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని,మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని మోస్ట్ ఎఫెక్టెడ్ పోలింగ్ స్టేషన్ లను గుర్తించి,బందోబస్త్ పటిష్టంగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.అత్యవసర పోలింగ్ స్టేషన్ ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటు,పోలింగ్ స్టేషన్ లలో మౌలిక సదుపాయాల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలని సూచించారు. ఐడి లిక్కర్,గంజాయి,పిడిఎస్ రైస్ అక్రమ రవాణా,నిల్వలపై ప్రత్యేక నిఘా ఉంచాలని,రౌడీ షీటర్ లను,సస్పెక్ట్ షీట్,హిస్టరీ షీట్ లు ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు.నిత్యం ఆయా పోలీస్ స్టేషన్ ల పరిదిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని,ఇంటర్ స్టేట్,డిస్ట్రిక్ట్ చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది ఎల్లప్పుడు అలర్ట్ గా ఉండేలా చెక్ పోస్ట్ లను అధికారులు రోజు తనిఖీ చేయాలని,అంతేకాకుండా సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తు గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు.ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన,మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, గోదావరిఖని, పెద్దపల్లి, మంచిర్యాల,జైపూర్,బెల్లంపల్లి ఎసిపి లు ఎం రమేష్,జి కృష్ణ,ఆర్ ప్రకాష్, వెంకటేశ్వర్లు,రవి కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు,టాస్క్ ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి,బెల్లంపల్లి,మంచిర్యాల మంథిని ఆర్ డి ఓ లు హరికృష్ణ,రమేష్,హనుమా నాయక్,టి రాజలింగు అసిస్టెంట్ కమీషనర్ రామగుండం,మంచిర్యాల ఎస్ పి సి పి చంద్రకళ,పెద్దపల్లి ఆర్ టి ఓ రంగా రావు,మంచిర్యాల డిటిఓ సంతోష్ కుమార్,పెద్దపల్లి ఎంవిఐ శ్రీనివాస్,రామగుండం తాహసిల్దార్ కుమార్ స్వామి,అధికారులు వాసంతి,దేవి లక్ష్మినారాయణ,టి రాజేంద్ర సాయి,సిసిఎస్ ఎసిపి భోజరాజు,ఎఆర్ ఎసిపి లు సుందర్ రావు,పలువురు సిఐ లు,ఆర్ఐ లు,ఎస్ఐ లు,సిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష మార్చి 11 వరకు పెంపు

• **ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్**

**సుల్తానాబాద్, మార్చి 5 (నినాదం న్యూస్)**
సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి లో గల ఆదర్శ పాఠశాలల్లో 2024 ,25 విద్యా సంవత్సరానికి గాను 6 నుండి 10వ తరగతి ప్రవేశాలకు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి గడువు మార్చి 11వ తేదీ వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు 6వ తరగతిలో ఉన్న 100 సీట్లకు గాను 7,8,9,10వ తరగ తులలో ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశాల కొరకు దరఖాస్తులు http://telanganams.cgg.gov.in ద్వారా ఆన్లైన్లో దర ఖాస్తులు చేసుకోగలరు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో అన్ని వసతులతో సీసీ కెమెరాల పర్యవే క్షణ లో ఇంటిగ్రేటడ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డ్స్ సహా యంతో డిజిటల్తరగతులతో నాణ్యమైన విద్య ను అందిస్తున్నట్టు తెలిపారు. ఓపెన్ కేటగిరీ వి ద్యార్థులకు 2వందల రూపాయలు,ఎస్సీ,ఎస్టీ, బీసీ వికలాంగులకు 125 రూపాయలు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగలరు. ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7 న ఉదయము 10 గంటల నుండి 12 గంటల వరకు 7,8, 9,10 వ తరగతు ల ప్రవేశ పరీక్షలు అదే రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు ఉంటుంది. ఆరో తరగతి ప్రవేశ పరీక్ష విధానం లో తెలుగు, మాథ్స్, ఎన్విరాన్మెంటల్ స్టడీస్ఇంగ్లీష్ సబ్జెక్టులతో ఒక్కో సబ్జెక్టుకు 25 మార్కులు కేటాయిస్తూ మొ త్త%శీ%గా 100 మార్కులకు గాను ప్రశ్న పత్రం ఉం టుంది. 7,8,9,10 వ తరగ తుల ప్రవేశ పరీక్ష వి ధానం లో తెలుగు, మాథ్స్, జనరల్ సైన్స్,ఇంగ్లీ ష్ సబ్జెక్టులతో ఒక్కో సబ్జె క్టుకు 25 మార్కులు కేటాయి స్తూ మొత్తంగా వంద మార్కులకు ప్రశ్న పత్రం ఉంటుంది. ప్రశ్న పత్రం తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో ఉంటుంది. కావున ఆసక్తి గలవా రు, విద్యార్థి యొక్క పాస్ పోర్ట్ సైజు ఫోటో, ఆ ధార్ కార్డు,స్టడీ సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకో గలరు.

## వార్డు సమస్యల పరిష్కారాన్ని కృషి

• **మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**



**సుల్తానాబాద్, మార్చి 5 (నినాదం న్యూస్)**
మున్సిపల్ వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి,రాజమల్లు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు మంగళవారం మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డును సందర్శించారు.ఈ సందర్భంగా ఇం టింటా తిరుగుతూప్రజలసమస్యలను తెలుసు కొని,వాటి పరి ష్కారానికి కృషి చేస్తానని చైర్ ప ర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ నిషాత్ రఫీ క్,తాగ్రమాజు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొ న్నారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు



**కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం రోజున పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలో నంబర్ ప్లేట్ లేని 40 ద్విచక్ర వాహనాలను పట్టుకున్నారు. అనంతరం కేసులు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ ఆధ్వర్యంలో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ మాట్లాడుతూ పట్టణంలో చాలామంది వ్యక్తులు వారి వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండానే నడుపుతున్నారని,తమకు సమాచారం ఉందని తెలిపారు. ఇలా నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురైనప్పుడు ప్రమాద కారకులను గుర్తించడం కష్టమవుతుందని అన్నారు. అలాగే కొంతమంది సంఘవిద్రోహ శక్తులు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతూ చైన్స్ స్నాచింగ్, దొంగతనాలు చేసి పారిపోతున్నారని తెలిపారు. మహిళలను యువతలను బైకులపై వెంబడిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇకనుండి ఎవరైనా నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే వారి వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు. చట్ట ప్రకారం వారిపై కేసుల నమోదు చేసి న్యాయ స్థానంలో హాజరు పరుస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రైవర్ లైసెన్సు ఇన్సూరెన్స్ కచ్చితంగా కలిగి ఉండాలని తెలిపారు చట్టపరకారం అన్ని నియమ నిబంధనలు పాటించాలని లేని ఎడల అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## బుగ్గ జాతర ఏర్పాట్లు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు..

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ బుగ్గ రాజా రాజేశ్వరి దేవాలయ ఆవరణలో జరగనున్న జాతర ఏర్పాట్లను బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్,టిపిసిసి జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి లు మంగళవారం సమీక్షించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్ లు,కోనేరు,ప్రసాదం వితరణ,విఐపి క్యూలైన్ తదితర ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నివిధాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.రాబోయే రోజుల్లో బుగ్గ దేవాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ నేతృత్వంలో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా బుగ్గ దేవాలయం ఆవరణలో ధ్వజస్తంభం ఏర్పాటుకు విరాళం అందించిన సుంకే రాజేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిల్లపల్లి వెంకట స్వామి,బావిళ్లపల్లి గోపి నాయకులు దావ రమేష్,బత్తుల రవి,సింగతి సత్యనారాయణ,ముత్తె భూమయ్య,ఎండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు




**సిర్పూర్, మార్చి 5 (నినాదం న్యూస్)**
సిర్పూర్ నియోజకవర్గం లోని కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కుమురం భీం జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ నెహ్రూ యువకేంద్రం ఉమ్మడి జిల్లా అధికారి సుశీల్ బాద్ హాజరై నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. కాగజ్ నగర్ ఐసిటిసి కో ఆర్డినేటర్ హరీష్ హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి లక్ష్మీనరసింహం,వైస్ ప్రిన్సిపాల్ డా.సి.హెచ్ రాజు నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ మోతీరాం, అధ్యాపకులు డి.జనార్ధన్, వెంకటేశం పాల్గొన్నారు.

## మహిళా సాధికారత ప్రతి ఒక్కరి బాధ్యత

• **జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ**




**సుల్తానాబాద్, మార్చి 5 (నినాదం న్యూస్)**
మహిళా సాధికారత ప్రతి ఒక్కరి భాధ్యతగా ప ని చేయాలని జిల్లా మహిళా సాధికారత కోఆర్డి నేటర్ దయా అరుణ అన్నారు.మంగళవారం పె ద్దపల్లిలోని ట్రినిటీ డిగ్రీ కళాశాల నందు జిల్లా మ హిళా సాధికారత ఆధ్వర్యంలో మహిళా సాధి కారతపై విద్యార్థినులకు అవగాహన సదస్సు ని ర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళ సా ధికారత కోఆర్డినేటర్ దయాఅరుణ మాట్లాడు తూమహిళ సాధికారత సాధించడం ప్రతి ఒక్కరి భాధ్యతని,అందుకు ప్రతి ఒక్క మహిళ తమ వంతు కృషి చేయాలని,మహిళా చట్టాలు, అదే విధంగా మహిళల పైన జరుగుతున్న అన్యాయా లు,బాలికల చదువు, మహిళా సాధికారిత పెం పొందించే అంశంపై ఆమె విద్యార్థినులకు వివరించారు. అదేవిధంగా స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిట్రసి సంధ్య మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతోనే చైత న్యం కలుగుతుందని, వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, బడ్జెట్, పెట్టుబడి వంటి ఆర్థిక నైపుణ్యాలను అ ర్థం చేసుకొనీ సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థినులకు మహిళలపై వనరులను వెచ్చించండి దేశ పురోగ తిని వేగవంతం చేయండి అనే అంశంపైనవ్యాస రచన పోటీలు,సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో ట్రినిటీ ప్రిన్సిపాల్ రాజు,వైస్ ప్రిన్సిపల్ నీతారెడ్డి,అధ్యాపకులు స్వాతి, గీత,రవి,సంజీవ్,విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు, వాటర్ ప్లాంట్ పనులను ప్రారంభించిన ఎంపీపీ



**మంథని, మార్చి 5 (నినాదం న్యూస్)**
మంథని మండలం ఆరెంద గ్రామపంచాయతీ పరిధిలో 15 లక్షల సీసీ రోడ్డు పనులను అదేవిధంగా రచ్చపల్లిలో 8 లక్షల రూపాయలతో నిర్మించే వాటర్ ప్లాంట్ పనులను మంగళవారం మంథని ఎంపీపీకొండా శంకర్ కొబ్బరి కాయకొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నిరంతరం మంథని అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు రాబోయే రోజులలో మంథని రూపు రేఖలు మారుస్తామని ఆయన అన్నారు. గ్రామాలలో నీటి సమస్య లేకుండా ముందూ జాగ్రత్త చర్యలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్ రెడ్డి ఎంపిటిసి పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, కొమ్మిడి సంతోష్ కుమార్, కొమ్మిడి నరేష్,దిబ్బర కిషన్, మాసిరెడ్డి లక్ష్మారెడ్డి, రాజభాపు గౌడ్, జోడు రాజేష్, గ్రామ కార్యదర్శి జ్యోతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనగామ నర్సింగరావు,రాపెల్లి నాగరాజు,సామ సజయ్,గుర్రం కుమార్, కాంట్రాక్టర్ రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## 22 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ స్వాధీనం



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**
రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 22క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్సు పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు.టాస్క్ ఫోర్స్ సిబ్బంది రాకేష్,తిరుపతి,రాజు సున్నం బట్టి, సూర్య నగర్ ప్రాంతంలో విశ్వసనీయ సమాచారం మేరకు టిఎస్ 26టిఎ1280 అశోక లీలాండ్ ట్రాలీ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా బ్యాగ్ లలో నింపి ఉన్న రేషన్ బియ్యం లభ్యం అయ్యాయని వాటి విలువ విలువ సుమారు70వేల400 ఉంటుందని తెలిపారు.వాటిని స్వాధీన పరుచుకొని ట్రాలీ,ఎన్ టి ఆర్ నగర్ కు చెందిన వానరాసి ఉమామహేశ్వర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోని తదుపరి విచారణ నిమిత్తం మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు వారు తెలిపారు.

## కోదండ రామాలయంలో రుద్ర హెూమం

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**



మంచిర్యాల పట్టణంలోని 26వ వార్డు గౌతం నగర్ లోని శ్రీ కోదండ రామాలయంలో మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు మంగళవారం శ్రీ చండీ సహిత రుద్ర హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం,జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆమె స్థానిక రామాలయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ రుద్రహెూమంలో పలువురు వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించిన హార్టికల్చర్ ఆఫీసర్

**రామగిరి, మార్చి 5 (నినాదం న్యూస్)**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు రాబడి పెంచే సదుద్దేశంతో ఆయిల్ ఫామ్ తోటలు పెట్టుటకు సబ్సిడీ ఇస్తూ, సంబంధిత అధికారులు సలహాలు సూచనలు ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తుంది అందులో భాగంగా కలవచర్ల గ్రామానికి తోట శంకర్ ఎకరన్నర పొలంలో సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ తోటలను హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీకాంత్ తో కలిసి మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి మరియు ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్స్ అనిల్ ,ప్రియతం పరిశీలించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ రైతులు ప్రత్యామ్నాయ పంటపై దృష్టి సారించి ప్రభుత్వ ఇస్తున్న సబ్సిడీని వినియోగించుకొని రాబడి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్,రాజు,గోవింద్ పాల్గొన్నారు.



## ఉచిత ఎల్‌ఆర్‌ఎస్ కొరకై 6న ధర్నా..

• **ఎమ్మెల్యే కోవ లక్ష్మి**

**కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజల నుండి 20వేల కోట్ల రూపాయలను దోచుకోవడానికి ప్రణాళికలు వేశారని ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బుధవారం రోజున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నా ను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి అన్ని హామీలను బేశరతుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఈ ధర్నా కార్యక్రమం చేపట్టనున్నవని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని టిఆర్ఎస్ నాయకులు ఎంపీపీలు, జెడ్పిటిసిలు ,ఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు, అనుబంధాల సంఘాల, నాయకులు ,అభిమానులు ప్రజలు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఆమె కోరారు. గతంలో ఎల్.ఆర్.ఎస్ ను విమర్శించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు అదే ఎల్.ఆర్.ఎస్ ను అమలు చేస్తామని ఏ విధంగా అంటారని విమర్శించారు.20వేల కోట్ల రూపాయలు దోచుకోవడం లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేయనున్నారని అమే అన్నారు.

# కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించండి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 5 (నినాదం న్యూస్)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రిలలో పనిచేస్తున్న థర్డ్ పార్టీ కాంట్రాక్టు సిబ్బంది శానిటేషన్ ,పేషంట్ కేర్, సెక్యూరిటీ వేతనాలు గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని మంగళవారం రోజున ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్,జిల్లాకలెక్టర్ వెంకటేష్ దౌత్రే కువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని వాటిని వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. చట్ట ప్రకారం ఇవ్వాల్సిన పండుగ ,జాతీయ, ఆర్జిత సెలవులను ఇవ్వాలని కోరారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్నటువంటి సిహెచ్సి ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లను అధికారులను ఎన్నిసార్లు అడిగినా రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని తెలిపారు. దీనివలన కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని తెలిపారు. గత సంవత్సర కాలం నుండి కట్టవలసిన ఈపీఎఫ్ ను కాంట్రాక్టర్లు, ఏజెన్సీలు చెల్లించడం లేదని అన్నారు. కార్మికులు ఆర్థి కంగా తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఈ విషయంలో అది కారుల దృష్టికి తీసుకొని వెళ్లిన పట్టించుకోవడంలేదని తెలిపారు. కార్మికుల కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్జిత, జాతీయ ,పండుగల సెలవులు అమలు చేయాలన్నారు. బడ్జెట్ లేదంటూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రతినెల ఈపీఎఫ్ వివరాలను వెల్లడించాలని కోరారు. అదేవిధంగా బకాయి వేతనాలు చెల్లించాలని అన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు టి దివాకర్, నవీన్ ,రమేష్ ,చంద్రశేఖర్ పుష్ప ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసిలో బర్త్ సర్టిఫికెట్ల దందా

## చర్యలు లేకపోవడంతో కేటుగాళ్ల మాయ




**హైదరాబాద్:** తెలంగాణలో మరో స్కామ్ వెలుగులోకి వచ్చింది. బల్దియాలో బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్స్ స్కాం బయటపడింది. నాన్ అవెలబులిటి సర్టిఫికెట్ లేకుండానే బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లను ఫలక్‌నుమా సర్కిల్ అధికారులు జారీ చేసిన వైనం వెలుగు చూసింది. నాన్ అవెలబులిటి సమాచారం రికార్డులలో లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గతేడాది నవంబర్ నుంచి ఇప్పటి వరకు ఇదే సర్కిల్ నుంచి 80 సర్టిఫికెట్స్ జారీ అయినట్లు తెలుస్తోంది. ఖైరతాబాద్, సికింద్రాబాద్, చార్మినార్, గోషామహల్ సర్కిల్స్‌లోనూ దందా జోరుగా సాగింది. 1998లో జన్మించిన వ్యక్తికి నవంబర్‌లో నాన్ అవెలబూలిటి కింద సర్టిఫికెట్ జారీ అయ్యింది. ఈ సర్టిఫికెట్లను ఆధార్, ఓటర్ ఐడీ, పాస్ పోర్ట్, లాండ్ రిజిస్ట్రేషన్‌లకు ఘరానా మోసగాళ్లు వాడుతున్నట్లు బయటపడింది. గత కమిషనర్ లోకేష్ కుమార్ హయాంలో దాదాపు 36 వేల ఫేక్ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్స్ రద్దు అయ్యాయి. ఇప్పటి వరకు దానిపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో కేటుగాళ్లు రెచ్చిపోయారు. ఉన్నతాధికారుల అండదండలతోనే దందా నడుస్తున్నట్లు సమాచారం. సమస్యను బట్టి డబ్బులు వసూలు చేయడం జరుగుతోంది. ఒక్కో సర్కిల్ నుండి రూ.3 లక్షలు, ఆదాయం ఎక్కువ ఉన్న సర్కిల్‌లో ఐదు లక్షలు నెలసరి ఆదాయం వసూలు అవుతున్న పరిస్థితి. సర్కిల్‌లో ఏఎంఓహెచ్ లేని చోట డిప్యూటీ ఈఈలను అధికారులు నియమించారు. అయితే ఇలాంటి ప్లేస్‌లో ఏఎంసీ/ రిజిస్ట్రార్‌లు బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్స్ జారీ అయ్యాయి. సీఎంఓహెచ్‌పై ఇప్పటికే తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆమె దగ్గర పని చేస్తున్న మహిళా ఉద్యోగులు సీఎమ్ఓహెచ్ తమను వేధిస్తున్నారని మేయర్‌కు ఫిర్యాదు కూడా చేశారు. మొన్ననే నకిలీ ఫింగర్ ప్రింట్స్‌తో 84 లక్షల రూపాయలను కాజేసిన కేటుగాళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే.

# మరో ఎంపి అభ్యర్థిని ప్రకటించిన బిఆర్ఎస్

## మహబూబ్‌నగర్ అభ్యర్థిగా ఎంపి మన్నెకే ఛాన్స్



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక విషయంలో బీఆర్ఎస్ పార్టీ వేగం పెంచింది. ఇప్పటికే నాలుగు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.. తాజాగా మరో అభ్యర్థిని ఖరారు చేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా ప్రస్తుత ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి పేరును కేసీఆర్ ఖరారు చేశారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల నేతలతో కేసీఆర్ సమావేశమై ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. 2019 ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ తరపున మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఎవరనేది ఇంకా నిర్ణయించలేదని కేసీఆర్ తెలిపారు. ముఖ్యులతో చర్చించి అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తానని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇక కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా వినోద్ కుమార్, పెద్దపల్లి అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, ఖమ్మం అభ్యర్థిగా నామా నాగేశ్వర్ రావు, మహబూబాబాద్ అభ్యర్థిగా మాలోత్ కవిత పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లా నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ బీఆర్ఎస్ ఎంపీగా అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డిని ప్రకటించారు. అయితే ఇవాళ తెలంగాణ బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వయంగా కేసీఆర్ ను కలుసుకోవడంతో రాజకీయంగా మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఆర్ఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగే అవకాశాన్నట్టు తెలుస్తోంది. త్వరలోనే ఈయన పేరును ప్రకటించే అవకాశాలున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఎస్పీతో పొత్తు పెట్టుకోవడంతో తెలంగాణ రాజకీయాలు ఆసక్తిగా మారాయి. గత రెండురోజులుగా ఆయా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనేతలతో చర్చించి కేసీఆర్ నిర్ణయం తీసుకుంటున్నారు. ఈ నెల 12న ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభతో కరీంనగర్ నుండి లోక్ సభ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనుంది. చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటానికి శ్రీకారం చుట్టిన తర్వాత తన తొలి భారీ బహిరంగ సభను ఇక్కడే నిర్వహించడంతో కరీంనగర్ కు సెంటిమెంట్ ఉంది.

# ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోండి : ప్రజాభవన్‌నకు తరలివచ్చిన డిఎస్సీ అభ్యర్థులు

**హైదరాబాద్:** డీఎస్సీ 2008 బాధితులు ప్రజా భవన్‌కు భారీగా తరలివచ్చారు. తమకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలంటూ బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 300 మందికి పైగా అభ్యర్థులు తరలివచ్చారు.తమకు ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, గతంలో సీఎం రేవంత్ రెడ్డి కూడా తమకు హామీ ఇచ్చారని బాధితులు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలలలోపే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. డీఎస్సీ 2008కి చెందిన వెయ్యి మంది బాధితుల 15 ఏళ్ల కన్నీళ్లను తుడవాలని అభ్యర్థులు కోరారు. ఈ అంశంపై సీఎం రేవంత్ తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని వారు విన్నవించారు.

# బోధన్ హాస్టల్‌లో విద్యార్థి మృతి బాధాకరం

## మూడు నెలల్లో సమస్యలు తీర్చని రేవంత్ – ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు



**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :** ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తిప్పారం గ్రామానికి చెందిన విద్యార్థి హర్యల వెంకట్ బోధన్ హాస్టల్‌లో జరిగిన సంఘటనలో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థత, పట్టింపులేని చర్యలే ఈ దారుణానికి కారణమని అన్నారు. బోధన్ హాస్టల్‌లో విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు చనిపోయారు. మరో ఎనిమిది మంది విద్యార్థులపై హత్య కేసు నమోదైంది. హాస్టల్‌లో వార్డెన్, వాచ్‌మెన్ కూడా లేకపోవడంతో విద్యార్థుల ఘర్షణను ఆపేవారు లేకుండాపోయారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేశారు. కవిత మాట్లాడుతూ.. 'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై పడి ఏడవడం తప్ప ఈ మూడు నెలల్లో ప్రజలకు చేసిందేమీ లేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల చావులు చూశాం. ఆ తర్వాత గత మూడు నెలల్లోనే చూశాం. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు విద్య శాఖకు మంత్రి లేకపోవడం మన దురదృష్టం. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రివ్యూ నిర్వహించి పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇదేనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన. ఇప్పటికైనా గురుకుల పాఠశాలల్లో వాచ్‌మెన్ లేకపోతే ఒక పోలీస్ కానిస్టేబుల్‌ని నియమించాలని జిల్లా కలెక్టర్‌ను కోరాము. మృతుడి తల్లికి పెన్షన్, సోదరునికి ప్రభుత్వ ఉద్యోగం, 15 లక్షల నష్టపరిహారం, ఒక డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.' అని అన్నారు.

# సిఎం రేవంత్‌తో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె భేటీ



**హైదరాబాద్:**చేవెళ్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కాలె యాదయ్య మార్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ కు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. తన నియోజకవర్గం అభివృద్ధిపై సీఎం రేవంత్ తో ఆయన చర్చించినట్లు తెలుస్తోంది. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి ఆయన సచివాలయానికి వచ్చారు. ఇటీవల భద్రాచలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రేవంత్ రెడ్డిని కుటుంబ సమేతంగా కలిశారు. వీరితోపాటు సీఎం రేవంత్‌ను కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో సునితా లక్ష్మారెడ్డి, మాణిక్ రావు, గూడెం మహిపాల్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్‌లు ఉన్నారు. దీంతో వీరంతా బిఆర్ఎస్ రాజీనామా చేసి త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు ప్రచారం కూడా జరిగిన సంగతి తెలిసిందే.

# బౌద్ధస్థూపాలకు పర్యాటక శోభ

## మంత్రి పొంగులేటి వెల్లడి



ఖమ్మం:ఎంతో చరిత్ర కలిగిన బౌద్ధ స్థూపం ప్రాధాన్యతను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లేందుకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన ముజ్జుగూడెం సమీపంలోని బౌద్ధ స్థూపాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బౌద్ధుల పరిపాలన, వారి చారిత్రక ఘట్టానికి ఆనవాళ్లుగా మిగిలిన ఈ స్థూపం కాలక్రమంలో మరుగునపడిందన్నారు. బౌద్ధులకు నిలయంగా పాలన సాగిన కాలంలో నేల కొండపల్లికి ఎంతో గొప్ప చరిత్ర ఉందని, ఆ చరిత్రను భావితరాలు గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతో 8 ఎకరాల స్థలంలో చుట్టూరా అభివృద్ధి చేసేందుకు తగిన కార్యచరణ రూపొందించాలన్నారు. స్థూపం చుట్టూ, పరిసరాలను శుభ్రం చేయాలని, బస్టాండ్లు, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో స్థూపానికి సంబంధించి వివరాలు తెలుపుతూ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న విడిది కేంద్రాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు బౌద్ధ స్థూపం వద్ద చేపట్టిన పనులు, వాటి వివరాలను కలెక్టర్ గౌతమ్‌ను అడిగి తెలుసుకున్నారు.



# అందాల ఆరబోతలో పోటీపడుతున్న రాశీఖన్నా

టాలీవుడ్ సుందరి రాశీ ఖన్నా అందాల ప్రదర్శనలో ఏమాత్రం తగ్గడం లేదు. రోజురోజు అంతకుమించి అనేలా దూసుకెళుతుందే తప్పితే ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ప్రస్తుతం టాలీవుడ్‌ను సైడ్‌కు పెట్టి పూర్తిగా బాలీవుడ్ పైనే దృష్టి పెట్టిన ఈ ముద్దుగుమ్మ అక్కడ పోటీలో నిలబడేందుకు, అవకాశాలు పట్టేయడానికి గ్లామర్ డోస్ పెంచుతూ పోతూ ఇక్కడ కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెడుతోంది.వారం రోజుల క్రితం అసలు బట్టలు ఉన్నాయా లేవా అనే విధంగా బట్టలు వేసుకుని ఫొటోషూట్లు చేసిన ఈ చిన్నది.. మళ్లీ ఇప్పుడు అదే స్థాయిలో అందాల ప్రదర్శన చేసి అభిమానులకు కనులవిందు చేసింది.తాజాగా రెడ్ అవుట్ ఫిట్‌లో డ్రెస్‌ను జార విడిచి మరి అందాలను చూపిస్తూ మెస్మరైజ్ చేసింది. దీంతో అభిమానులు సినిమాలు లేకున్నా ఫర్లేదు మూడు రోజులకోసారి ఈ మాత్రం దర్శనం ఇస్తే చాలు అనేంత వరకు ఫ్యాన్స్ వెళ్లి పోయారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో సిద్దార్థ్ మల్హోత్రా తో కలిసి యోధ అనే వార్ ఓరియంటెడ్ సినిమాలో నటించగా అది త్వరలో విడుదలకు రెడీ అయింది. ఇక తెలుగులో డీజే టిల్లు స్టార్ జొన్నలగడ్డ సిద్దుతో కలిసి చేస్తున్న తెలుసుకదా అనే చిత్రం తప్పితే మరో చిత్రానికి సంతకం చేయలేదు.ఇక హిందీలో ఫర్జీ అనే వెబ్ సిరీస్ పార్ట్2 లో నటించనుంది.



# అల్లు అర్జున్ నటనంటే ఎంతో ఇష్టం


## నటి సమంత హాట్ కామెంట్స్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై ప్రశంసల వర్షం కురిపించింది అగ్ర కథానాయిక సమంత. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ వీడియోలు వైరల్‌గా మారాయి. ఇటీవల ఓ కాలేజీ ఫెస్ట్‌లో పాల్గొన్న సమంతను కొందరు స్టూడెంట్స్ 'నటనలో మీకు స్ఫూర్తి ఎవరు?' అని అడిగారు. 'యాక్టింగ్‌లో నాకు అల్లు అర్జున్ స్ఫూర్తి అని సమాధానమిచ్చింది. తనతో కలిసి మరోసారి సినిమా చేయాలనుకుంటున్నా. ఎందుకంటే యాక్టింగ్ బీస్ట్‌గా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు బన్నీ' అని ఆమె అన్నారు. ప్రస్తుతం ఈ వీడియోలను బన్నీ ఫాన్స్ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. గతంలోనూ ఓ సందర్భంలో సమంత ఇదే విషయాన్ని చెప్పింది. అల్లు అర్జున్ తన సూపర్ హీరో అని చెప్పింది. వీళ్లిద్దరూ కలిసి 'సన్ ఆఫ్ సత్యమూర్తి'లో నటించారు. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా చక్కని విజయాన్ని అందుకొంది. అలాగే సుకుమార్ డైరెక్షన్‌లో వచ్చిన 'పుష్ప'లో అల్లు అర్జున్, సమంత 'ఊ అంటావా..' పాటకు స్టెప్పులేశారు. ఈ పాట పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని ఓ ఊపు ఊపింది. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'పుష్ప: ది రూల్' రూపొందుతోంది. అయితే ఇందులో ఆ పాటలో సమంత కనిపిస్తారా లేక వేరే హీరోయిన్ ఎవరైన కనిపిస్తార అన్నది తెలియాల్సి ఉంది.


# ప్రభాస్‌తో మళ్లీ సినిమా చేయాలని ఉంది

## భీమా చిత్ర విశేషాలను పంచుకున్న గోపీచంద్

విజయం కోసం పరితపిస్తున్న నటుల్లో గోపీచంద్ ఇప్పుడు 'భీమా' అనే సినిమాతో మార్చి 8న ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఈ సినిమా విడుదలవుతోంది, ఈ సినిమా నేపధ్యం పరశురామ క్షేత్రం అని చెప్పారు. డిసెంబర్‌లో విడుదల చెయ్యాలని అనుకున్నా..అప్పట్లో 'సలార్' లాంటి పెద్ద సినిమా రావటం వల్ల వాయిదా వేసుకున్నారు. జనవరిలో కూడా పండగ సినిమాలు చాలా వున్నాయి, ఇక ఆలా వాయిదా పడుతూ ఇప్పుడు మార్చి 8, మహా శివరాత్రికి విడుదల కానుంది. 'భీమా' సినిమా గురించి గోపీచంద్ మాట్లాడుతూ 'ఈ సినిమా అన్ని భావోద్వేగాలు కలగలిపిన ఒక వాణిజ్యపరమైన సినిమా. తప్పకుండా ఆడుతుంది అనే నమ్మకం మాత్రం వుందని చెప్పారు. దర్శకుడు హర్ష ఈ కథ నాకు చెప్పేటప్పుడు, భీమా పాత్రకి నేను బాగా కనెక్ట్ అయ్యాను. ఇంతకు ముందు పోలీసాఫీసర్ పాత్రలు చేసినా అందులో కథ అంతా ఆ పోలీసు పాత్ర చుట్టూ తిరుగుతాయి, కానీ ఇందులో అలా కాదు, వేరేలా ఉంటుంది, ఒక చిన్న సెమి ఫాంటసీ కూడా ఉంటుంది, ఆ పాయింట్ కొత్తగా ఉండటమే కాకుండా నాకు బాగా నచ్చి ఈ సినిమా చేసాను అని గోపీచంద్ చెప్పారు.'భీమా'లో కూడా రెండు పాత్రలు ఒకటి పోలిసాఫిసర్, రెండోది ఒక శక్తివంతమైన పాత్ర వున్నాయి. 'అఖండ' సినిమాతో ఈ 'భీమా' పోల్చడం నాకైతే మంచిదే అనిపిస్తుంది. ఈ సినిమాలో పోరాట సన్నివేశాలు వున్నాయి, అలాగే వినోదాత్మక సన్నివేశాలు కూడా చాలా వున్నాయి. దీనికితోడు మంచి భావోద్వేగాలు వున్నాయి. పోరాట సన్నివేశాలలో హీరో వెళ్లి పది ఇరవై మందిని కొడితే ప్రేక్షకుడు చాలా బోర్ ఫీల్ అవుతాడు, ఒక సెన్స్ లేకుండా పోతుంది, అదే అందులో ఒక భావోద్వేగం వుండి, ఆ పోరాట సన్నివేశం చేస్తే, చేసేవాళ్ళకి, చూసే వాళ్ళకి కూడా హత్తుకుంటుంది. ఈ సినిమాలో అన్ని అలా కుదిరాయని చెప్పారు. 'లౌక్యం' లాంటి సినిమాలు' అని చెప్పారు. 'లౌక్యం' విజయం సాధించింది. 'భీమా'లో అన్ని ఎలెమెంట్స్ వున్న సినిమా, బాగుంటుంది అనే అనుకుంటున్నా. ప్రతి సినిమా విజయం సాధించాలని ప్రతి నటుడు కష్టపడి చేస్తారు. 'భీమా' సినిమా దర్శకుడు హర్ష ఈ సినిమా లో కథనం, ట్విస్ట్ లు అన్నీ బాగా చూపించగలిగాడు. పాన్ ఇండియా సినిమా కోసం కథ రాసుకుంటే నడవదు, ఎందుకంటే హిందీ ప్రేక్షకులకి, మన ప్రేక్షకులకి చాలా విషయాల్లో వ్యత్యాసం వుంది. ఇప్పుడు ఒక్క ప్రభాస్ కి తప్పితే ఏ నటుడూ కూడా పాన్ ఇండియా సినిమాలు చెయ్యడం లేదు, ఆ నటులకి కథలు రాయటం లేదు. ఎప్పటికైనా ప్రభాస్ తో మళ్ళీ కలిసి సినిమా చెయ్యాలని వుంది అని చెప్పారు గోపీచంద్. అతనొక్కడితోటే కాదు, మిగతా నటులతో కూడా కథ నచ్చితే సినిమా చేస్తాను అని చెప్పారు. తన రాబోయే సినిమాల గురించి మాట్లాడుతూ దర్శకుడు శ్రీను వైట్ల తో సినిమా 30 శాతం పూర్తయిందని, నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ తో ఒక సినిమా ఉందని, అలాగే దర్శకుడు రాధాకృష్ణతో కూడా కథా చర్చలు జరుగుతున్నాయని, ఆ సినిమా యూవీ క్రియేషన్స్ నిర్మిస్తుందని చెప్పారు.




# మహేశ్‌బాబు సినిమా కోసం రాజమౌళి కసరత్తు



మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందబోయే సినిమాకు సంబంధించి రోజుకో ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే నిర్మాణ సంస్థ నుంచి గానీ, దర్శకుడి నుంచి గానీ ఇప్పటిదాకా అధికారికంగా ఎలాంటి అప్‌డేట్ లేదు. కానీ రోజుకో కొత్త విషయం వైరల్ అవుతూనే ఉంది. దీనిపై సినిమా టీమ్ ఎక్కడా స్పందించలేదు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజమౌళి స్పందిస్తూ, 'మహేశ్‌తో సినిమా తీస్తున్నా. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్ట్ టైటిల్ ఇంకా ఖరారు కాలేదు' అని అన్నారు. ఇప్పుడు మహేశ్‌బాబు ఇచ్చిన ఇంటర్వ్యూలో మరొక ఆసక్తికర విషయాన్ని పంచు కున్నారు. 'రాజమౌళి సర్‌తో చేసే సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు చాలా బాగా జరుగుతున్నాయి. త్వరలోనే ఆయనతో ప్రయాణం మొదలుపెట్టడానికి చాలా ఆసక్తిగా ఉన్నా' అని అన్నారు. ఈ అప్‌డేట్‌తో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. మురారి', 'పోకిరి', 'శ్రీమంతుడు' చిత్రాలు నన్ను బాగా ప్రభావితం చేసి, నా కెరీర్‌ను మలుపు తిప్పాయని మహేశ్ బాబు అన్నారు. డిఫరెంట్ స్టోరీ లైన్లతో తెరకెక్కించిన ఈ చిత్రాలు ఆడియన్స్ కు నన్ను మరింత దగ్గర చేశాయి. ప్రేక్షకులకు నచ్చేలా సినిమాలు చేయాలని నైతిక అంశాల ఆధారంగా కథను ఎంపిక చేసుకుంటాను. ఒకే రకమైన పాత్రల్లో నటించడం నాకు నచ్చదు. వ్యక్తిగత విలువలకు దగ్గరగా ఉంటూ, నా స్వభావాన్ని అభిమానులకు తెలియజేసేలా ఉన్న పాత్రలు పోషిస్తా. బాక్సాఫీస్ వద్ద వసూళ్లు ముఖ్యమైనప్పటికీ సినిమా ప్రేక్షకులపై చూపే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకొంటున్నా. అందులో భాగంగానే 'గుంటూరు కారం'లో నటించాను. ఈ చిత్రానికి సవాళ్లు ఎదురైనా ప్రేక్షకుల ఆదరణ పొందింది. నా అభిమానులే ఇందుకు కారణం. ఒక సినిమాకు సైన్ చేశానంటే అది పూర్తయ్యేదాకా దర్శకుడి విజన్ ప్రకారమే నడుచుకుంటా' అని మహేశ్ బాబు అన్నారు. మహేశ్ బాబు చిత్రంతో భారతీయ సినిమా చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని ఇటీవల రచయిత విజయేంద్రప్రసాద్ చెప్పారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కూడా కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని భారతీయ భాషలతోపాటు విదేశీ భాషల్లోనూ అనువదించనున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741